

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — బుధవారం — 17—2—1982 — సంపుటం : 68 — సంచిక : 313 పుటలు : 8 — వెల : 50 పైసలు — ★ HYDERABAD EDITION

కొత్త ముఖ్యమంత్రి ఎవరు ?

ముఖ్యమంత్రి అంజయ్య నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించారు. కొత్త నాయకుని అన్వేషణ ప్రారంభమైంది. కాంగ్రెస్ (ఐ) అధిష్ఠానవర్గం దూతలు పార్టీ శాసన సభ్యుల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఇప్పటివరకూ అందిన సమాచారాన్నిబట్టి పోటీ శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ జనార్దనరెడ్డి మధ్యనే వున్నట్లు తెలుస్తోంది. పరిశీలకులు తమ నివేదికను బుధవారంనాడు శ్రీమతి గాంధికి సమర్పించగలరు. నివేదికపై శ్రీమతి గాంధి తమ నిర్ణయం గురువారమో, శుక్రవారమో ప్రకటించగలరని విశ్వసనీయంగా తెలుస్తోంది. శాసన సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు శ్రీమతి గాంధి నిర్ణయాన్ని బలపరచగలమని హామీ ఇచ్చారు. ఈ హామీ దృష్ట్యా ఎవరికెన్ని వోట్లువచ్చినా కాస్టింగ్ వోటు మాత్రం శ్రీమతి గాంధిదే అవుతుంది.



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఆంధ్రప్రదేశ్ 7వ ముఖ్యమంత్రి. ఆయన 1980 అక్టోబర్ 10వ తేదీన కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకుడుగా ఎన్నికై, 16 మాసాల వారం లోపలా ముఖ్యమంత్రిగా కొనసాగారు. 1978లో రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక శ్రీ అంజయ్య రెండవ ముఖ్యమంత్రి. డాక్టర్ చెన్నారెడ్డి 1978 మార్చి 6వ తేదీన ఆంధ్రప్రదేశ్ 6వ ముఖ్యమంత్రిగా ఎన్నికై దాదాపు 31 మాసాలు ఆ పదవిలో కొనసాగారు.

1971 సెప్టెంబర్‌లో శ్రీ పి. వి. నరసింహారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన తెలంగాణా ప్రాంతంనుండి ముఖ్యమంత్రిగా ఎన్నికైనవారిలో ప్రథములు. అంటే ఆయన కేవలం 14 మాసాలు ముఖ్యమంత్రిగా వున్నారు. 1973 జనవరి 19వ తేదీన రాష్ట్రంలో రాష్ట్రపతిపరిపాలన విధించబడంతో శ్రీ పి. వి. మంత్రి వర్గం రద్దు అయింది. 1973 డిసెంబర్‌లో శ్రీ జలగం వెంగళరావు నాయకత్వంలో రాష్ట్రంలో తిరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పడింది.

నేడో రేపో శ్రీమతి గాంధీ నిర్ణయం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, ఫిబ్రవరి 16

రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) పార్టీ నూతన నాయకుని ఎంపిక, అధిష్ఠాన వర్గం పక్షాన పరిస్థితి వివరింపు చేయడానికి వచ్చిన దూతలు కేంద్ర మంత్రి శ్రీ నారాయణదత్ తివారి, వి. ఐ. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కె. మూపనార్ బుధవారం రాత్రి అధిష్ఠాన వర్గానికి తమ నివేదికను సమర్పిస్తారు.

నూతన నాయకుడు ఎవరనేది అధిష్ఠాన వర్గం ప్రకటిస్తుందని, తాము సభ్యుల అభిప్రాయం తెలుసుకుని అధిష్ఠాన వర్గానికి నివేదిస్తామని శ్రీ మూపనార్ మంగళవారం రాత్రి ఇక్కడ లేక్‌వ్యూ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

లెజిస్లేటర్లకు రాష్ట్ర పరిస్థితి బాగా తెలుస్తుందని, అందువల్ల వారి అభిప్రాయాలకు ఎక్కువ విలువ యివ్వబడుతుందని శ్రీ మూపనార్ అన్నారు. మంగళవారం రాత్రి 7.30 గంటల వరకు సుమారు 125 మంది లెజిస్లేటర్లు ఎం. పి.లు, జిల్లా పరిషత్‌ల అధ్యక్షులు తమ అభిప్రాయాలను తెలియజేశారని, 99.9 శాతం మంది, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిర్ణయానికి తాము బద్ధులమై వుంటామని చెప్పారని శ్రీ మూపనార్ పేర్కొన్నారు. చాలామంది లెజిస్లేటర్లు తమ స్వస్థలాలనుండి రావలసి వున్నందున బుధవారం సాయంత్రం వరకు అభిప్రాయ సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు.

కొత్త నాయకుడు ఎవరు వుండాలని పేర్లు చెబుతున్నారా అని అడుగగా, కొందరు చెబుతున్నారని, అయితే అభ్యర్థుల పేర్లు వెల్లడించడానికి శ్రీ మూపనార్ నిరాకరించారు. పేర్లు ప్రకటిస్తే రేపు అభిప్రాయ సేకరణపై వాటి ప్రభావం వుండ గలదని, అందువల్ల అభ్యర్థుల అవకాశాలు దెబ్బతినకుండా వుండేందుకు వారి పేర్లు బయట పెట్ట బలపరలేని ఆయన వివరించారు.

హైదరాబాద్‌లో అభిప్రాయాలు వెల్లడించడానికి కొందరు ఎం. సి.లు చేసిన వారి అభిప్రాయాలు ఢిల్లీలో తీసుకోవడం జరుగుతుందని శ్రీ మూపనార్ చెప్పారు.

నియోజక వర్గాల్లో అభిప్రాయాన్ని లెజిస్లేటర్లు బాగా ప్రతిబింబించగలరని ఆయన తెల్పారు. తాము ప్రతి లెజిస్లేటర్లను కల్సుకుని అభిప్రాయం తెలుసుకుంటున్నామని ఆయన అన్నారు. నాయకుని ఎంపిక ప్రధాన బాధ్యత లెజిస్లేటర్లపైనే వుంటుందని శ్రీ మూపనార్ పేర్కొన్నారు.

అభిప్రాయ సేకరణ ఇంకా కొనసాగుతున్నందున, అభ్యర్థుల పేర్లు చాలా వస్తున్నాయని, అంటువల్ల వాటిని వెల్లడించే వీలులేదని ఆయన చెప్పారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య అభిప్రాయం కూడా తీసుకుంటామని ఆయన అన్నారు.

సాయంత్రం లేక్‌వ్యూ అతిథిగృహం లెజిస్లేటర్లు, ఎం. పి.లు జిల్లా పరిషత్ అధ్యక్షులతో కిటకిటలాడి పోయింది. అభిప్రాయాలు యివ్వ దలిచిన వారు శ్రీ తివారి, శ్రీ మూపనార్ గదిలో ప్రవేశించడానికి దుర్భరమయ్యే పరిస్థితి ఏర్పడింది.

ముందుగా పేర్లు యిచ్చిన వారిని పిలుచుకుంటు, వెనుక వచ్చిన వారిని వెనుకలో లోపలకు పంపుతున్నందుకు సీనియర్ సభ్యుడు శ్రీ జి. రామచంద్ర రాజు, శ్రీ బద్దల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తపరచారు. వి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ కోన ప్రభాకరరావు వచ్చి పరిస్థితిని సర్దుబాటు చేశారు.

శ్రీ తివారి, శ్రీ మూపనార్ ఉదయం న్యూఢిల్లీనుండి ఇక్కడికు లాగానే వివిధ నాయకులతో వారికి ఘన స్వాగతం లభించింది. వారు వచ్చిన కొద్ది క్షణాల్లోనే ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య తాము పదవినుండి వైదొలగడానికి నిర్ణయించినట్లు, విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

శ్రీ అంజయ్య సోమవారం రాత్రితమ నిర్ణయాన్ని అధిష్ఠానవర్గానికి తెలియజేసి, నూతన నాయకుని ఎంపిక జరిపే నిమిత్తం ప్రత్యేక దూతలను పంపవలసిందిగా కూడా కోరారు. రాష్ట్ర ఉభయ శాసనసభల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానం యివ్వక, సోమవారం ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

మంగళవారం ఉదయం శ్రీ తివారి, శ్రీ మూపనార్ నివాసాశ్రయంనుండి 'లేక్‌వ్యూ' ప్రభుత్వ అతిథి గృహానికి వచ్చారు. అక్కడనుండి ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ అంజయ్యతో టెలిఫోన్‌లో సంప్రదించి, ఆయన్ను కలుసుకోవడానికి జూబ్లీ ప్రజాభవన్‌కు శ్రీ తివారి, శ్రీ మూపనార్ వస్తున్నట్లు చెప్పారు. శ్రీ ప్రభాకరరావు కొందరు మంత్రులు వెంటరాగా, శ్రీ తివారి, శ్రీ మూపనార్, శ్రీ అంజయ్య అధికార నివాసానికి వెళ్లారు.

తొడసైనుండి తిరిగివచ్చి శ్రీ అంజయ్య విలేకరులతో తాము, పదవినుండి తప్పుకోవలసినట్లు ప్రకటించారు. తమ వారసుని ఎంపికకు, ఢిల్లీనుండి అధిష్ఠాన వర్గం పక్షాన వచ్చిన దూతలను కల్సుకొని, లెజిస్లేటర్లు తమ అభిప్రాయాలను నివేదించాలని శ్రీ అంజయ్య విజ్ఞప్తిచేశారు.

తమకు సంబంధించినంతవరకు ప్రధాని, అధిష్ఠానవర్గం తీసుకునే నిర్ణయాలకు బద్ధుడనై వుంటానని శ్రీ అంజయ్య అన్నారు. తాము పదవినుండి వైదొలగడానికి గల కారణాలను శ్రీ అంజయ్య వివరించలేదు.

అనంతరం 'లేక్‌వ్యూ' అతిథి గృహంలో కేంద్రమంత్రి శ్రీ తివారి, ఎ.ఐ.సి.సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ మూపనార్ విలేకరులతో మాట్లాడుతూ, తాము శాసన సభ్యులను విడి విడిగా కల్సుకొని, నూతన నాయకునిపై వారి అభిప్రాయాలు తెల్సుకొని, అధిష్ఠానవర్గానికి నివేదించగలమని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యను రాజీనామా చేయవలసిందని అడగడం మీ సర్వనామా చేయవలసిందిగా అయిన్న తాము అడగలేదని, అధిష్ఠానవర్గం దూతలు స్పష్టం చేశారు.

పదవినుండి వైదొలగాలని నిర్ణయాన్ని శ్రీ అంజయ్య నిన్ననే అధిష్ఠాన వర్గానికి తెలియజేసి, నూతన నాయకుని ఎంపికపై అభిప్రాయాలు సేకరణకు దూతలను పంపవలసిందిగా కోరారని శ్రీ తివారి, శ్రీ మూపనార్ చెప్పారు.

తమ రాజీనామాకు కారణాలు కూడా శ్రీ అంజయ్య తెలియజేశారా అని ప్రశ్నించగా, అది ముఖ్యమంత్రిని అడగండని వారు అన్నారు.

నూతన నాయకుని ఎంపికకు ఏ పద్ధతులు అనుసరిస్తారని ప్రశ్నించగా, లెజిస్లేటర్లను అందరినీ వ్యక్తిగతంగా కల్సుకుని, అభిప్రాయాలు తెల్సుకుంటామని

(6 వ పేజీ చూడుడు)

★ ఉద్యోగ గండంలో పుత్రోత్సాహం

ఈ రాష్ట్రానికి కాకపోతే వచ్చే సారైనా మొగపిల్లవాడు పుట్టకుండా ఉంటాడా అని చైనాలో ఒక తండ్రులు ఎదురు చూస్తారట! ఏడు రాష్ట్రాల వారు చూస్తారు. ఏడో రాష్ట్రానికి వారికి పరస్పరమంలో ఒక మగపిల్లవాడు పుట్టాడు. తల్లిదండ్రులు ఆనందడోలికల్లో మునిపోయారు.

అందరి సెకండరీ స్కూళ్ళు డిప్యూటీ డైరక్టరుగా పని చేస్తున్నారు. చైనాలో అమలులో ఉన్న కుటుంబ నియంత్రణ చట్టం నర్సింలా అతన్ని వెంటనే ఉద్యోగం పెట్టింది. ఆ భయంతో పిల్లవాడి పుట్టుక రిజిస్టరు చెయ్యకుండా మానేశాడు.

పిల్లవాడు పుట్టగానే కొన్నాళ్ళు అంతా తెలిసినట్లుగా ప్రభుత్వ అధికారుల చెవిలో పడింది. తండ్రి ఉద్యోగాన్ని వూడగొట్టి, ఖచ్చితంగా అని ఆ అధికారులు హెచ్చరించారు. ముగ్గురు పిల్లలకంటే ఎక్కువ పిల్లలను పుట్టించినందుకు ఆ అపరాధ సుంకం కూడా తగ్గించి చెల్లించుకోవలసి వచ్చింది ఆ నిరుద్యోగికి.

★ సత్వరం ఉత్తరాల బట్వాడా

అమెరికన్ తపాలా శాఖ కంప్యూటర్ల ద్వారా ఉత్తరాలను బట్వాడా చేసే పద్ధతి ప్రవేశపెట్టింది.

ఈ కొత్త విధానాన్ని "ఎలక్ట్రానిక్ కంప్యూటర్ ఒరిజినేటెడ్ డెలివరీ (ఇ. కవ్) అంటారు. ఈ సౌకర్యంవల్ల తపాలా ఉద్యోగులు జాబులను సార్టు చేయవలసిన పని ఉండదు. ఉత్తరాలు పోస్టుచేసేటప్పుడు గాని, వాటిని బట్వాడా చేసే టప్పుడు గాని, అవసరమైన సార్టింగు యంత్రాల అవసరం కూడా ఉండదు.

కంప్యూటరు ద్వారా సందేశం పంపిన వెంటనే వాటిని బట్వాడా చేసే పోస్టాఫీసులో ఈ సందేశం ఒక కాగితంపై ప్రింటు అవుతుంది. ఇలా కంప్యూటరు ద్వారా ప్రింటు అయిన సందేశాన్ని కవరులో పెట్టి కాతాదారుకి బట్వాడా చేస్తారు. ఈ కంప్యూటరు ఉత్తరాలు అరగంటలో ఎక్కడికైనా రెండు రోజులలోపు చేరిపోతాయి.

దండం పెడతాను వివాదంలోకి లాగద్దు

కాంగ్రెస్ (ఐ) అధిష్ఠానవర్గం పరిశీలకులు తన పదవికి నిష్క్రమించాలని ఆదేశించిన ముఖ్యమంత్రి టి. అంజయ్య విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ముఖ్యమంత్రి అధికార నివాసం జుబ్లీ ప్రజాభవన్‌లో విలేకరులు శ్రీ అంజయ్యను మంగళవారం ప్రశ్నలు కురిపించారు. ఈ హఠాత్తు నిష్క్రమణపట్ల అనేక ప్రశ్నలు అడిగారు. ముఖ్యమంత్రి ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. ఉదయం చెప్పేదానికి మించి ఏదీ చెప్పేది లేదు. మీకు దండం పెడతాను. నన్ను వివాదంలోకి దింపకండి' అని శ్రీ అంజయ్య విలేకరులకు విజ్ఞప్తి చేశారు.

ఎప్పుడూ నిండుగా కన్పించే జుబ్లీ ప్రజాభవన్ ఈరోజు వెలవెలబోతూ బోసిగా కన్పించింది. అడపాదడపా శాసన సభ్యులు ఒకరిద్దరు వచ్చి ముఖ్యమంత్రిని కలిసి వెళుతున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది చాలా ఉదాసీనంగా కన్పించారు. పోలీస్ కమిషనర్ జనరల్, నగర పోలీస్ కమిషనర్, సచివాలయ శాఖ డైరెక్టర్ వచ్చి ముఖ్యమంత్రిని కలిసి వెళ్లారు.

ఒకరిద్దరు మంత్రులు జుబ్లీ ప్రజాభవన్ లేక్‌వ్యూ మధ్య తిరుగుతూ కన్పించారు.

కలైడోస్కోప్



[ప్రజలంటే ఆయనకు వినయ విధేయతలు ఎక్కువట!]

లచ్చన్న వ్యాఖ్య

పదవికి రాజీనామా చేస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య చెప్పిందాంట్లో కొత్త ఏమీలేదు. శ్రీమతి గాంధీ ఎంత కాలం పదవిలో వుండమంటే అంతకాలం వుంటాను. ఆమె ఎడ్డన్నపుడు వైదొలగుతానని శ్రీ అంజయ్య చెబుతూ వచ్చారు.

ఇప్పుడు ఆయన్ను రాజీనామా చేయమనడం శ్రీమతి ఇందిరా గాంధీ చిత్తశుద్ధి సోల్లో ఒకటి అని రాష్ట్ర శాసనసభలో లోక్‌దళ్ నాయకుడు శ్రీ గొట్టు లచ్చన్న వ్యాఖ్యానించారు.

కొత్తగా వచ్చే ముఖ్యమంత్రి కూడా ఎన్నాళ్ళు వుంటాం? ఎవరికీ తెలియదు. వారికి కూడా డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ అంజయ్యలకు పట్టిన గతే పడుతుంది. అని శ్రీ లచ్చన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రివర్గం చివరి సమావేశం: ఇచ్చిన హామీల అమలుకు చర్యలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, ఫిబ్రవరి 16:

గవర్నర్‌కు రాజీనామా పత్రం సమర్పించడానికి ముందు రాష్ట్ర మంత్రి వర్గం చివరిసారి సమావేశం మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షతన గంటసేపు జరిగింది.

ముఖ్యమంత్రి గత ఏడాదిన్నర కాలం నుంచి వివిధ వర్గాలకు చేసిన హామీలకు ఒక రూపం ఇవ్వడానికి చేపట్టవలసిన చర్యలను ఈ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు.

రజకులకు దోభీఘాట్‌లు, చెరువులు, సోడా, సబ్బులు, తదితర సరంజామా కోసం ఆర్థిక సహాయం చేయడానికి రాష్ట్రస్థాయిలో రజక సహకార సంఘాల సమస్యా పరిష్కారం చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. ఈ సమస్యలను క్రమబద్ధంగా జిల్లా, తాలూకా స్థాయిలో కూడా పరిష్కారం చేస్తారని సమావేశం తర్వాత శ్రీ అంజయ్య విలేకరులకు చెప్పారు.

సాయుధ రిజర్వ్ పోలీసులకు, రాష్ట్ర పోలీసు బెటాలియన్లకు ఖాకీ దుస్తులు బదులు పెరికాట్ యూనిఫాం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ప్రస్తుతపు రు. 39 లక్షలు కాకుండా, ప్రభుత్వానికి ప్రతి ఏటా అదనంగా రు. 17 లక్షలు ఖర్చు చేయవలసి వస్తుంది.

రాష్ట్రంలోని కొత్త తాలూకాల కోసం 51 కొత్త సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు తెరవాలని, హైదరాబాదులోని సెంట్రల్ సర్వే కార్యాలయం భవనాన్ని రు. 22 లక్షల ఖర్చుతో కట్టాలని కూడా నిర్ణయించారు. స్వాతంత్ర్య పోరాటంలో రాష్ట్రం బయట అరెస్టయిన తెలుగువారికి, వారు రాష్ట్ర నివాసులైతే పింఛను వర్తింప చేయాలని నిర్ణయం గైకొన్నారు.

ఢిల్లీ రాజేంద్రనగర్‌లోని తెలుగు స్కూల్ సొసైటికి రాష్ట్ర ప్రభుత్వం రు. 5 లక్షల గ్రాంటు ప్రకటించింది. సెక్రటేరియట్‌లోని సెక్షన్ ఆఫీసర్లకు వాటర్ వర్క్స్ శాఖ హైదరాబాద్ లకు అటెండర్ల బదులు కాంటిన్జెంటరీ అలవెన్సు మంత్రి వర్గం మంజూరు చేసింది.

రాష్ట్రంలోని బలహీన వర్గాలు, పేదలకు, కార్మికులకు ఉచిత న్యాయ సహాయం ఇవ్వడానికి ఒక శాసనం ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. పట్టేదార్ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి కూడా నిర్ణయం తీసుకున్నది.

ఎయిడెడ్ పాఠశాలల టీచర్లకు పదవీ రిటైర్మెంట్ సౌకర్యం కల్పించడానికి నిర్ణయించారు. రిటైరయిన్యాయవాదులకు ఆర్థిక సహాయం చేయడానికి కేరళ, కర్ణాటకల మాదిరి సంక్షేమ నిధి ఏర్పాటుకు శాసనం ప్రవేశపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది.

రాష్ట్ర న్యాయవాదులను సమీపించి దేశీయులతో తాము, పదవినుండి తప్పుకోబోతున్నట్లు ప్రకటించారు. తమ వారసుని ఎంపికకు, ఢిల్లీనుండి అధిష్ఠాన వర్గం పక్షాన వచ్చిన దూతలను కల్సుకొని, లెజిస్లేటర్లు తమ అభిప్రాయాలను నివేదించాలని శ్రీ అంజయ్య విజ్ఞప్తిచేశారు.

తమకు సంబంధించినంతవరకు ప్రధాని, అధిష్ఠానవర్గం తీసుకునే నిర్ణయాలకు బద్ధుడనై వుంటానని శ్రీ అంజయ్య అన్నారు. తాము పదవినుండి వైదొలగడానికి గల కారణాలను శ్రీ అంజయ్య వివరించలేదు.

శ్రీ అంజయ్య సోమవారం రాత్రితమ నిర్ణయాన్ని అధిష్ఠానవర్గానికి తెలియజేసి, నూతన నాయకుని ఎంపిక జరిపే నిమిత్తం ప్రత్యేక దూతలను పంపవలసిందిగా కూడా కోరారు. రాష్ట్ర ఉభయ శాసనసభల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి

'అభిప్రాయ సేకరణ కంటితుడుపే'

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, ఫిబ్రవరి 16 :

శాసనసభ ఇందిరా కాంగ్రెస్ నాయకుని ఎంపిక విషయమై ఇక్కడకు వచ్చిన కేంద్ర పరిశీలకులకు మంత్రులు, శాసన సభ్యుల నుండి అభిప్రాయాలు సేకరిస్తున్నప్పటికీ, నాయకుని ఎంపిక అధిష్ఠాన వర్గం ఇదివరకే ఒకనిర్ణయం తీసుకుని, ఈ తతంగాన్ని నిర్వహిస్తుందని పలువురు శాసన సభ్యులు అభిప్రాయ పడుతున్నారు.

కేంద్ర పరిశీలకుల మంత్రి శ్రీ ఎస్. బి. లాల్, అఖిల భారత కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కె. మూపనార్ మంగళవారం ఇక్కడ అధికారులతో శాసన సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోవడం ప్రారంభించారు. మధ్యాహ్నం వరకు సుమారు 70 మంది అభిప్రాయాలను పై నాయకులు తెలుసుకున్నారు.

మంత్రులు, మాజీ మంత్రులు శాసనసభ్యులు నైతనాయకులు మేడ్చల్ గదిలోకి వెళ్లి ఇరువురు ఇరువురు వచ్చాక వెళ్లి అభిప్రాయాలు తెలిపారు. గదిలోనుండి రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శ్రీయులు డి. వెంకటేశం, డి. నాగేశ్వరరావు, గదిలోకి వెళ్లి సభ్యుల అభిప్రాయాలను ఒక పుస్తకంలో వ్రాసుకున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కోన ప్రభాకరరావు అమితోత్సాహంతో అటూ ఇటూ తిరిగడం, అప్పుడప్పుడు కేంద్ర పరిశీలకులతో వేడెక్కిన గదిలోకి వెళ్ళడం కనిపించింది.

కొందరు మంత్రులు తమ తమ జిల్లా శాసన సభ్యులను ఒక ప్రక్కకు పిలిచి మంతనాలు కొనసాగిస్తున్నారు. కొందరు ప్రాంతాలు, కులాల వారీగా కూడా చర్చలు జరుపుతున్నారు.

ఈరోజు ఉదయం కేంద్ర పరిశీలకులు

(6 వ పేజీ చూడుడు)

కృతజ్ఞతలు

పెదపాడు పంచాయతి సమితి అధ్యక్షుడిగా ఎన్నుకొనడం ద్వారా జిల్లా పరిషత్ ఛైర్మెన్ శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నాయకత్వం పట్ల ధృఢ విశ్వాసాన్ని పునరుద్ఘాటించిన ఓటరు మహాశయులకు నా కృతజ్ఞతాభివందనములు.

నా ఎంపికకు కారకులైన శ్రీ మాగంటి రవీంద్రనాథ చౌదరికి, ప్రచార కార్యక్రమం నిర్వహించిన మిత్రులు, కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

పెదపాడు సమితి సర్వతోముఖాభివృద్ధికి సర్వంగా కృషి సలపగలనని హామీ ఇస్తూ...

మీ

మాగంటి సుభాస్‌చంద్రబోసు

Vani Ad/Elle

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ కార్యాలయము

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్

పబ్లిక్ హెల్త్ లేబొరేటరీస్ అండ్ [హెల్త్] అథారిటీ

నారాయణగూడ, హైదరాబాదు — 29.

No. 13/A4/A/81—82. తేది : 3—2—1982.

నోటిఫికేషన్

1982—83 సం. నందు డైరెక్టరేట్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లాబొరేటరీస్, అండ్ ఫుడ్ (హెల్త్) అథారిటీ, నారాయణగూడ, హైదరాబాద్ వారికి ఈ క్రింది అంశములు (జంతువులు) సరఫరా చేయుటకై టెండరు నోటీసు.

(1) గొర్రెలు (2) లేబోరేటరి జంతువులు (3) ఎలుకలు—పిల్లలు (Young) (బి) ఎలుకలు Adult (4) గినియాపందులు (5) కుందేళ్లు.

II. నిర్ణీత టెండరు ఫారములు మరియు నియమ నిబంధనలకుగాను వాటి ఖరీదు క్రింద రు. 15 [పదిహేను రూపాయలు మాత్రమే] మరియు 0.70పైసలు అమ్మకపు పన్ను నగదుగా లేదా డైరెక్టర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీస్ అండ్ ఫుడ్ [హెల్త్] అథారిటీ, నారాయణగూడ, హైదరాబాద్ పేర్న డ్రాఫ్టు లేదా చలానా /మనియార్డర్ద్వారా చెల్లించి తి. 26.2.82 నాడు సా. 4 గం.లకు లేక అంతకుముందుగా ఏ పని దినమున నైనా డైరెక్టరేట్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లాబ్స్ అండ్ ఫుడ్ [హెల్త్] అథారిటి, నారాయణగూడ, హైదరాబాద్ వారి కార్యాలయంనుండి ఆఫీసు వేళలో పొందవచ్చును.

III. టెండరు ఫారం ఖరీదు మరియు అమ్మకపన్నులను విడివిడిగా చలానా విధంలో ఈ క్రింది విధంగా చెల్లించవలెను. ప్రభుత్వ లావాదేవీలు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా ఏదేని లేదా వాటి బ్రాంచిలోగాని లేదా ఆంధ్రప్రదేశ్ పట్టణ నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా రిజర్వు బ్యాంకునందుగాని, లేదా ఏదేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రెజరీ లేదా సబ్ ట్రెజరీలో ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటు క్రింద జమకట్టవలెను.

"082 Public Health Sanitation and Water Supply other receipts — and Sales Tax Rs. 0—70 np.
"040 Sales Tax B. other receipts cost of Sales Tax on Tender forms.

IV. రాష్ట్రంకు వెలుపల వున్న టెండరుదారులు టెండరు ఖరీదు మరియు అమ్మకపు పన్నును ప్రభుత్వ లావాదేవీలు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు జమకట్టవలెను. లేదా

డైరెక్టర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లేబొరేటరీస్ మరియు ఫుడ్ [హెల్త్] అథారిటి, నారాయణగూడ, హైదరాబాద్ పేర్న బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని లేదా మనియార్డరు ద్వారగాని చెల్లించవలెను.

గమనిక:— పై విధంగా చెల్లించిన సొమ్ము ఎట్టిపరిస్థితులలోను వాపసు చేయబడదు.

V. టెండర్లు డైరెక్టర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లేబరేటరీస్, ఫుడ్ [హెల్త్] అథారిటి, నారాయణగూడ, హైదరాబాదులో తేది: 15—3—82 సా. గం. వరకు అందుకొనబడి తి. 16—3—1982 నాడు సా. 2.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరవబడును.

VI. ధరావత్తు సొమ్ము క్రింద రు. 2,000 [రెండువేల రూపాయలుమాత్రం] ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పై డైరెక్టర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ పబ్లిక్ హెల్త్ లాబ్ అండ్ ఫుడ్ [హెల్త్] అథారిటి, నారాయణగూడ, హైదరాబాద్ పేర్న డిమాండు డ్రాఫ్టును పొంది, టెండరువకు తప్పనిసరిగా జతపర్చి సంతకము చెల్లిస్తూ, ఇందుకు సంబంధించిన బ్యాంకు డ్రాఫ్టును టెండరుతో జతపర్చి పంపవలెను.

(సం) డైరెక్టర్

DIPR No. 263/C2/Advt/82

అమ్మకము

1981 సెప్టెంబరు 1210SE ట్రక్ 50000 కి. మీ. తిరిగినది అమ్మకంనకు గలదు. సంప్రదించండి. ఆర్. సోమనాథన్ అండ్ కో, 120, జనరల్ పాటర్స్ రోడ్ మద్రాసు— 600 002, ఫోన్: 83988

వ్యాపారము

మీ స్వంత ప్రదేశాలలో పని చేయుటకై నెలకు రు. 420 ప్లస్ కమిషన్, మరియు టి.వి.లమీద ఏజంట్లుగా స్త్రీలు మరియు పురుషులు [మిడిల్ పాస్] కావలెను. వి.టి.పి. న్యూటింగ్స్ [వి.పి.] పోస్టుబాక్స్ నెం— 2847, న్యూఢిల్లీ— 110060 వారికి ఇంగ్లీషులోలేదా హిందీలో దరఖాస్తు చేయవలెను.

రుణములు

తనఖ/తాకట్టు/పూచీకత్తు/ఆస్తులు లేకపోయినా రుణములు లభించును. వివరాలకు ఇంగ్లీషులో స్వాస్తూస్వంతలఫ్ అడ్ వానిస, స్టాంపులు గల కవరు పంపండి.

Satna Syndicate Banker
Satna - 485 001 (M.P.)

నోటీసు

నా క్లయింటు శ్రీమతి అన్నమ్మ W/o లేటు నారాయణ ఆర్/ఎ గన్ పాండ్రి, చర్చ్ బజార్ వద్ద 35 చ. గజములు విస్తీర్ణంతో పై అంతస్తు మరియు క్రింది అంతస్తు— [2 వ అంతస్తులో 4 గదులు క్రింది అంతస్తులో 2 గదులు గలది —] గల్గి మునిసిపల్ నం. 3—3—429 గల ఇంటిని కొనుగోలు చేయుటకై దాని రుజుమార్గాలైన వి. ఆర్. రమణదేవి & కె. లక్ష్మణసింగ్ S/o నందన్ లాల్‌తో 30.1.1982 నాడు ఒప్పందం కుదుర్చుకొన్నారు. పైన చెప్పిన ఆస్తి విషయంలో ఏ వ్యక్తికైనా అభ్యంతరం లేదా క్లెయిమ్ లేదా అసక్తి వున్నవక్షంలో లేదా నోటీసు అందిన మూడు రోజుల లోగా ఏవిధమైన డాక్యుమెంట్లతో మాందుకు రావలసిందిగా కోరడమైనది. లేనిపక్షంలో అటుపైన వచ్చు క్లెయిములు అసక్తి లేదా అభ్యంతరములు పరిగణింపబడవు.

బి. ఆచార్య,
బి.ఏ. ఎల్.ఎల్.బి.,
హైదరాబాద్. అడ్వకేట్.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి



హిందూపురంలో ఇటీవల విద్యార్థి పరిషత్ ఆధ్వర్యాన జరిగిన ఊరేగింపు

అన్ని పార్టీలూ వల్లించేది ఒకటే పాఠం

వరంగల్, ఫిబ్రవరి 16 : ప్రతి రాజకీయ పార్టీ ఈనాడు ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజం అనే మూడు సిద్ధాంతాలను వల్లిస్తున్నదనీ, ఇవి పింజారువుల్లిక సంఖ్యలో వుంటేనే సాధ్యమనీ, వారు కూడా సంఘటితంగావుండాలనీ,అందుకుకార్మికులు స్వయం సేవక్ సంగ్ ఎంతో కృషి చేస్తున్నదని ఆంధ్ర ప్రాంత కార్యవాహ శ్రీ చిలుకూరు సుబ్రహ్మణ్యం శాస్త్రి ఉద్ఘాటించారు.

ఈనాడు చాలామంది స్వార్థప్రయోజనాలకై సంఘాన్ని విమర్శిస్తున్నారని, ఇది రాజకీయాలలో ప్రవేశిస్తే వారి కక్కడ స్థానం ఉండదని భయమని అంటూ, సమాజంలో పరస్పర విశ్వాసం లేనిచిందనీ, ఎవర్నీ ఎవరూ నమ్మే స్థితిలో లేదనీ, రాజకీయ నాయకుల మాటలను నమలే పన్ను లేదనీ, ఈ స్థితిలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ ప్రారంభిచైనదనీ, ఈనెల 7వ తేదీన వరంగల్ వాసవీ కాలనీలోజరిగిన జిల్లా పాడుసమ్మేళన లో శ్రీశాస్త్రి తెలిపారు

అదినుండి రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ ప్రచారానికి తక్కువ ప్రాధాన్యత నిచ్చినదనీ, ఒట్టి ప్రచారాల వలన కాక మనం చేసే పనినిబట్టే ప్రజల విశ్వాసాన్ని పొంద వచ్చునని అది సంఘం ముఖ్యోద్దేశ్యమని, 57 సంవత్సరములు అవిరళ కృషి ఫలితం వలననే సంఘం పూనుకొంటే ఏ పనైనా జరుగుతుందనే విశ్వాసాన్ని మా రగిగొడుతుందని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి సుమారు 300 మంది సంఘ కార్యకర్తలు హాజరైనారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

లేకపురం	సంధ్య 70, శోభన, అజంతా, రాజ్,
వంశగౌరవం	— వెంకటేశ 70, కోనార్క్ 70
	రాధిక [ఇసి. ఐ. ఎల్.]
	మీరా,
	సత్యం 70, పారడైజ్, శ్రీదేవి.
ఏదిధర్మం ఏదిన్యాయం	— సుదర్శన్ 70.
	సుధా 35
జ్వాల	— బ లాజీ, చిత్రాలా
సుబ్బారావుకి కోపం వచ్చింది	— పద్మావతి, అలంకార్
అందగాడు	— సుభాష్
రాగదీపం	— సుదర్శన్ 35
ఏమండోయ్ శ్రీమతి గారు	— దేవి 70, రాజేశ్వర్
రాధాకళ్యాణం	— శేషమహాల్
ఫాధురస్వప్నం	— సంగం
అనురాగదేవత	— తారకరామా, అంజలి
నాయుడుగారబ్బాయి	— విజయలక్ష్మి
బంగారుభూమి	— బసంత్
కిరాయిరౌడీలు	— శాంతి
మహాపురుషుడు	— శారద
చట్టానికి కళ్ళు లేవు	— నోబుల్
మాయాదారి అల్లుడు	— సాగర్
శ్రీకృష్ణ తులాభారం	— శ్రీలక్ష్మీటాకీస్
న్యాయం కావాలి	— కల్పన
ప్రేమాభిషేకం	— అపూర్
కొండవీటి సింహం	— అపూర
చిలిపి మొగుడు	— సర్కి
జాదగాడు	— అంజలి

హిందీ :

శ్రద్ధాంజలి	— రామకృష్ణ, 35, ఆశా, సంధ్య 35, ఆనంద.
యోజన దీకియా	— దిలషాద
హాత్ కడి	— విక్రాంతి, స్కైలైన్, ప్రభాత్ 70, శామ్, మూరజ, శ్రీనివాస 70
	నటరాజ, విమల రజాడీలక్స్.
ఏక్‌దుజేకేలియు	— గొకుల మనోహర్.
సాబాత్	— మినర్వా
జైలయాత్ర	— రామకృష్ణ 70
కమీటీకి వారికి	— రాయల్
కాలీపరవ్	— వర్రంగ్
నకిలీ పేపత్రా	— జ్యోతి, ప్రకాశ్
సత్యం శివం సుందరం	— లోక్
మై అపర్ మోరాబోది	— వెంకటరమణ —70, మంజు
యూరానా	— మహేశ్వరి 70
మొఘల్—ఎ—అజమ్	— లత
కాలియా	— జియా
మదర్ ఇండియా	— ఫర్హాన్ 70
లావారిస	— అంబ 70, కమల్
వార్‌దత్	— ప్రకాష్
రామ్‌బలరామ్	— అల్కా
ఆప్ కే దీవానే	— సత్య
సిల్‌సిలా	— శారు టాకీస్
శంకర్ శంభు	— జగత్

ఇంగ్లీషు :

థండర్‌బాల్	— అమరావతి — 70.
సెవెన్ స్లామ్సెవెన్	ప్రభాత్ 35
మిస్టర్ బులియన్	— టవోలి
టార్జాన్‌దివిమాన్	— శోర్
సీక్రెట్ ఆఫ్ సెక్స్ అండ్ బర్త్	— న్యూ 35
ది జంగిల్‌బుక్	— సంగీత్ 70
బవులవార్డ్‌నైట్స్	— మహిన్
ది 5 మార్చ్ ఆర్మీ	— సుధా డీలక్స్
ది బ్లాక్‌పాంథరిజాన్	— స్టెర్లింగ్
ది బ్లూలాగూన్	— పరమేశ్వరి
ది 36 త్ చాంబర్ ఆఫ్ షాలిన్	— మంతోష్ 70

రైవల్రీ	— శ్రీనివాస 35
ఏటిల్ ఆఫ్ ఆఫ్రికా	— లిబర్టీ
ది గ్రేటెస్ట్‌స్టార్	— మినిపాలస్
వాన్ అవుట్ పుయూర్	
క్రేజీ	— లైటహౌస్
వేస్ హై	— ప్లాజా

ఉదయం సినిమాలు

తెలుగు :

గుండమ్మకథ	— కోనార్క్ 70
బలేకాపురం	— విక్రాంతి, అమరావతి 70
భక్తవిజయం	— సంగం, రాజేశ్వర్
ఏది ధర్మం ఏది న్యాయం?	— పారడైజ్
రాజుపాల్	— సంధ్య 70
సుబ్బారావుకి కోపం వచ్చింది	— సుదర్శన్ 35
పాడింటలు	— శ్రీలక్ష్మీటాకీస్
పాండవవనవాసం	— వెంకటేశ 70
పిరికంకణం	— సంధ్య 35
జ్వాల	— బసంత్, సర్కి
అందగాడు	— మంజు
ఆలుమగలు	— దేవి 70
రాధాకళ్యాణం	— శాంతి, అంజలి
సిరిసిరిమువ్వ	— కిశోర్
అగ్నిపిడుగు	— మీరా
ఏజెంట్ గోపి	— సుభాష్
కొత్తపేటరౌడీ	— కమల్
తిరుపతమ్మ కథ	— అంబ 70
గనేష్‌మహిమ	— కల్పన
పదహారేళ్ళవయసు	— మనోహర్
వంశగౌరవం	— లత
ఆమెఎవరు?	శారద
చిల్లరకొట్టు చిట్టెమ్మ	— చిత్రాలా
భక్త ఆంజనేయులు	— శ్రీనివాస 35
గూఢచారి 116	— సుదర్శన్ 70
దేవాంతకుడు	— పద్మావతి
అందరికీ మొనగాడు	— గోకుల్
ఏకస్త్రీకోసం	— వెంకటరమణ 70
బంగారు బాబులు	— బాలాజీ
వెలుగునీడలు	— సత్యం 70
వారాలబ్బాయి	— రాజాడిలక్స్
సావిత్రి	— శ్రీదేవి
భూకైలాస్	— జగత్
రతీమన్మథ	— ప్రభాత్ 70

హిందీ :

కాల్‌గరల్	— నటరాజ
టక్కర్	— ప్రశాంత్
ఎస్ సువెనింగ్ ఇన్ పారిస్	— మహిన్
ఆర్మాన్	— న్యూ 35
పాయల్‌కీజంకార్	— దిల్‌షాద్
అహిస్తా అహిస్తా	— ఫర్హాన్ 70
సురక్షా	— మహేశ్వరి 70
జియాతోఐసాజియా	రాయల్
యోనజదీకియా	— సంగీత్ 70
మేరాగావ్ మేరాదేశ్	— జమ్మూనీ
దోగజ జమీన్‌కే నీచే	— అశోక్
హైవాన్	— ప్రభాత్ 35

ఇంగీషు :

పాపిలాన్	— ఆనంద్
జగ్గర్‌నాట్	— పరమేశ్వరి
ఆన్ట్స్ నెస్ట్	— సంగీత్ 1.45

లెన్‌మన్ మృతి

కరెంట్ షాక్‌వల్ల

నల్గొండ, ఫిబ్రవరి 16

నల్లగొండపట్టణంలో విద్యుత్‌శాఖలో పనిచేస్తూ అసిస్టెంట్ లైన్‌మెన్ శ్రీ చేకు నర్సింహ (35) లైన్ బాగు చేస్తూ కరంట్ షాకువల్ల నిన్న మరణించినట్లు పోలీసు అధికారులు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి) వారి కార్యాలయము, వరంగల్ సర్కిల్, హన్మకొండ.

No 19/81-82 తేది 25—1—82

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులు చేయుటకు ఫర్మలకు ఎటురుగా మూసిన తేదీలయందు సా. 3.00 గంటల వరకు సీలుచేసిన టెండరు అర్హులైన రిజిస్టరైన తరగతి కాంట్రాక్టర్లనుండి మరియు పేరుగల సంస్థల నుండి సూపరింటెండింగ్ ఇంజనీర్ [ఆర్ అండ్ బి] వరంగల్ సర్కిల్, హనుమకొండవారిచే అందుకొనబడి, అదేరోజు సా. 4.00 [ఐ ఎస్. టి.] గంటలకు తెరువబడును. టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు స్వభావం	ధరావత్తు సొమ్ము చలాన లేదా డి. డి. ద్వారా 1½% క్యాష్ డిపాజిట్	ధరావత్తు సొమ్ము సహాయ మేనేజరు డి. డి. ద్వారా 1% క్యాష్ డిపాజిట్	టెండరు షెడ్యూలు జారీచేయు అండ్ ఇ.ఎం.డి. డిపాజిట్ చేయవల్సిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు	పని పూర్తి గడువు	టెండరు డాక్యుమెంట్ ఖరీదు సెట్ ఒక్కంటికి అమ్మకం పన్నుతో సహా	టెండరు షెడ్యూల్ జారీకి దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేది (టెండరుషెడ్యూల్ ఖరీదు క్రింద డి.డి. లేక చలానాతో)	టెండరు డాక్యుమెంట్లు అమ్మబడు తేది	టెండర్లు అందుకోబడు తేది & తెరువబడు తేది	టెండరు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1.	వరంగల్ జిల్లాలో హన్మకొండ — నెక్కొండరోడ్డు నకు కి.మీ. 10/0 నుండి 16/0 వరకు అభివృద్ధి పరచుట. 4వ పిలుపు	ఎల్.ఎస్	రూ. 10500	రూ. 7000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, [ఆర్‌అండ్‌బి] స్పెషల్ ఎగ్జిక్యూటివ్ డివిజన్, వరంగల్.	ఒక సం.మా	రూ. 52.50	9.3.82	15.3.82	19.3.82	II వ తరగతి అండ్ ఆపైన.
2.	ఖమ్మంజిల్లానందుగల రాజమండ్రి—భద్రాచలంరోడ్ కి.మీ. 172/0 నుండి 182/0 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఎల్.ఎస్	14505	9670	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, [ఆర్‌అండ్‌బి] డివిజన్, భద్రాచలం.	డిటో	52.50	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—

గమనిక— 1. టెండరు షెడ్యూళ్ళ జారీనిమిత్తమై పంపు దరఖాస్తులతోపాటుగా పనికి టెండరుపెట్టుటకు అర్హతయొక్క నిదర్శనమును జతపర్చ వలయును.

2. టెండరు డాక్యుమెంట్లు ఖరీదును ఏదేని ప్రభుత్వఖజానాయందుగాని లేదా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీయందు ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌నకు చెల్లించి చలానా టెండరు షెడ్యూళ్ళు పంపు దరఖాస్తులతోపాటుగా పంపవలెను. టెండరు డాక్యుమెంట్లఖరీదు ఎట్టిపరిస్థితులయందును తిరిగి ఇవ్వబడదు. చలానా కాలము నెం. 6 నందు చూపినవిధముగా ఎగ్జిక్యూటివ్ఇంజనీరు,ఆర్. అండ్. బి. డివిజన్ పేర్న పోందవలెను.

హెడ్ ఆఫ్ అకౌంట్:— 882 Cash remittances and adjustments between officers rendering Accounts & the same Accountant General—P.W. Remittance III Other Remittances (b) items adjustable by PW amount towards cost of tender documents.

3. టెండరు డాక్యుమెంట్లును ప్లానులు అండ్ స్పెసిఫికేషన్లతోపాటు ఈ క్రింది సంతకందారుని కార్యాలయమునుండి పైనతెల్పిన తేదీలో ఏ పనిదినమునైనా పొంద వచ్చును. ఆసక్తిగల టెండరుదారులకు టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపబడవు.

4. ధరావత్తు సొమ్మును యీ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌నకు కాలము నం. 6 నందు చూపినవిధముగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ [ఆర్ అండ్ బి] పేర్న చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

హెడ్ ఆఫ్ అకౌంట్:— 'K' Deposits and advances (b) deposits not bearing interest 843 Civil Deposits Security Deposit amount towards EMD.

5. టెండర్లను అంగీకరించు అధికారికి ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లనూ ఏ కారణమును తెలియజేయకుండా తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి)
వరంగల్ సర్కిల్, హన్మకొండ.

DIPR No. 254/Advt/C2/82

ఏజెంట్ల నియామకము

ఈ క్రింది వూరిలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు ఈ క్రింది వారిని మా ఏజెంట్లుగా నియమించడమైనది.

పేరు	తేది	వూరు	జిల్లా
1. డి. వి. రమణ	15.2.82	లాజంపేట	కడపజిలా
2 జి.అరి సున్దలక్ష్మి	16-2-82	గోరంట్ల	అనంతపురం

బిజినెస్ మేనేజరు.
ఆంధ్రపత్రిక

భారత తంతి & తపాలా శాఖ

టెండర్ల పిలుపు ప్రకటన

ఈ దిగువ తెల్పిన పనిని చేయుటకై పి అండ్ టి సివిల్ విభాగమునకు చెందిన ఆమోదిత మరియు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి పి.పి. డబ్ల్యు.డి., రాష్ట్ర పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్. మరియు రైల్వేలకు చెందిన తగిన జాబితాలోగల కాంట్రాక్టర్ల నుండి భారత రాష్ట్రపతి తరపున సీలు వేసిన టెండరులు టెండర్ల విజిలెన్స్ ఆఫీసర్, పి అండ్ టి సివిల్ డివిజన్ నెం. 1, 3—4—847, బర్కత్‌పురా, హైదరాబాద— 500027 [ఆం. ప్ర.]చి తి. 27—2—82 సా. 3 గం. వరకు చేరునట్లు కోరబడుతున్నవి.

పని పేరు	టెండరు లంచనా మొత్తం	ధరావత్తు సొమ్ము	టెండరు ఖరీదు [తిరిగి ఇవ్వబడదు]	గడువు
ఉప్పల్ — హైదరాబాద్‌వర్డ్, ప్రహరీగోడ గేటు మరియు స్తంభములతోసహా నిర్మించుట.	రూ. 10,499	రూ. 2,262	రూ. 20.80	3 నెలలు

టెండర్లు అదేరోజు సా. 3.30 గం. కు తెరువబడును. ధరావత్తు సొమ్మును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ ఇవ్వబడిన ఏదేని షెడ్యూల్డ్ బ్యాంకులో జమకట్టవలెను. మరియు డిమాండు డ్రాఫ్టు లేదా డిపాజిట్ షూట్ కాల్ రసీదు టెండరుతో పాటు పంపవలెను. ధరావత్తుసొమ్మును సీలువేసిన కవరులో విడిగా టెండరు పెట్టక ముందే దాఖలుపర్చవలెను. మరియు దానిని టెండరుగల కవరులో పెట్టి పంపగూడదు. ధరావత్తులు మరియు టెండరు ఫారములకు ఒక్కొక్క సెట్టుకి రు. 20.80 చెల్లించి, మరియు ట్రస్టుతపు ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటు ఒరిజినల్‌ను, జాబితాలో పొన్నట్లుగా తెలుపు నిదర్శన పత్రమును దాఖలుపర్చి 26—2—1982 నాటి పరకు అన్ని పనివేళలలో సా. 3 గం. వరకు ఈ కార్యాలయమునుండి పొందవచ్చును. పై తెల్పినతేదీలో ధరావత్తుసొమ్ము దాఖలుపర్చనివారి టెండర్లు తిరస్కరించబడును.

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.
పి అండ్ టి సివిల్ డివిజన్ నెం. 1,
హైదరాబాద్—500027.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జనరల్ మేనేజరు కార్యాలయం,

జిల్లా పరిశుభ్రత కేంద్రము, రంగారెడ్డి జిల్లా, పంజాగుట్ట

6—3—354/1, పంజగుట్ట, హైదరాబాదు— 500034.

No. 706/C/82

టెండరు నోటీసు

వెలుగొస్తున పనులుట్ల / సామగ్రిని సరఫరాచేయుటకు అనుమతించబడినట్లు రూరాలు లేదా ఔత్సాహికులు సీలువేసిన టెండర్లు ఆహ్వానించుట జనరల్ మేనేజరు, డిస్ట్రిక్టు ఇండస్ట్రీస్ సెంటర్, రంగారెడ్డిజిల్లాకి తేది: 4—2—82 నాడు చేరునట్లు పంపవలయును. సదరు టెండర్లతోపాటు ఇచ్చిన టెండరులో పనిపనుట్ల/సామగ్రి యొక్క మొత్తము విలువలో ధరావత్తు క్రింద 2.5% నకు డిమాండు డ్రాఫ్టు రూపములో జనరల్ మేనేజరు, డిస్ట్రిక్టు ఇండస్ట్రీస్ సెంటర్, రంగారెడ్డిజిల్లా వారి పేర్న పొంది సదరు డి.డి. ని జతపర్చి పంపవలయును. టెండరు ఫారమును పాటు ప్రతి రేటు వద్దు కావలసిన పనిపుట్లు యొక్క వివరములు పొందుపర్చుట.

రేటులు	అంచనా ఖరీదు
శెడర్ గూడ్స్:	రు. 11,000.

టెండరు ఫారము మరియు నియమము, నిబంధనలు రు.5 లకు డిమాండు డ్రాఫ్టు రూపములో జనరల్ మేనేజర్, డిస్ట్రిక్టు ఇండస్ట్రీస్ సెంటర్, ఎల్.బి.జిల్లా వారి పేర్న పొంది, సదరు డ్రాఫ్టును పై కార్యాలయమునందు చెల్లించి, (తిరిగి జమ రాదు) పొందవచ్చును. టెండర్లు నిర్ణీతపద్ధతిలో తేది: 5—3—1982 నాడు సా. 3 గం. వరకు అందుకొనబడి, సదరు టెండర్లు అదేరోజు సాయంకాలము 4 గం. లకు జనరల్ మేనేజర్ లేదా వారిచే అనుమతించబడిన జిల్లా పరిశుభ్రత కేంద్రం, రంగారెడ్డి జిల్లాలందుగల వారుగాని, కార్యాలయము యొక్క అవగాహనలో టెండరుదారుల లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

జనరల్ మేనేజర్, జిల్లా పరిశుభ్రత కేంద్రం, రంగారెడ్డి జిల్లావారు ఏ టెండరు నైనా ఏ కారణములు తెలియజేయకుండ తిరస్కరించుటకు లేదా రద్దుపర్చుటకు అధికారము కల్గియున్నారు. అందువేత తక్కువ టెండరునులంగీకరించవలయు నను నియమమునకు బద్ధులుగా వుండవలసిన అవసరం లేదు.

DIPR No. 270/C2/Advt/82 జనరల్ మేనేజరు

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. 22 81—82/Con t.

సికింద్రాబాద్ వర్క్ షాప్ విభాగం 'సి' బ్లాకు పైన క్రొత్తగా నిర్మించిన రెండు అంతస్తుల భవనానికి ఎలక్ట్రికల్ బిగింపులు ఏర్పాటుచేయుటకై మేము కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఆహ్వానించుచున్నాము. ఈ క్రింది సంబంధిత వివరములు పొందుపర్చబడుచున్నవి.

1. సమకూర్చు ఖరీదు:	రు. 18,000.
2. ధరావత్తు సొమ్ము:	రు. 450.
3. టెండరు డాక్యుమెంటు ఖరీదు:	రు. 10 + రు. 10 డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసినవి తపాలా ఖర్చుల క్రింద.
4. టెండరు అందుకొనుటకు ఆఖరు తేది మరియు సమయం :	25—3—1982 నాడు సా. 3 గం. ల వరకు.
5. టెండరు తెరువబడు తేది సమయము సమయం.	25—3—1982 సా. 3.15 గం. లు.
6. పనిపూర్తికి గడువు:	అంగీకారం తుదిరం అందిన తేదీ నుండి రెండు నెలలు.

టెండరు డాక్యుమెంట్లను వాటి నిర్ణీత ఖరీదును డివిజనల్ క్యాషియర్ (పే)/ద. మ. రైల్వే, సికింద్రాబాద్‌వారికి లేదా యిందుకు సంబంధించిన స్టేషన్ మాస్టర్లకు గాని చెల్లించి సొమ్ము రసీదును దాఖలుపర్చి 24—3—1982 నాటివరకు ఏ పని దినమునైనా 10 గం. మరియు సా. 1 గం. వరకు డివిజన్లో ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)/సికింద్రాబాద్ వారినుండి పొందవచ్చును.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు
(కన్‌స్ట్రక్షన్)/1/ దక్షిణ మధ్య రైల్వే,
సికింద్రాబాద్ — 500371 (ఎ.పి.)

PUB 481/81-82

యువకులు నిర్భయంగా ప్రవర్తించాలి: గొట్టిపాటి

బందరు, ఫిబ్రవరి 16: నాకు పద్మభూషణ అవార్డు వచ్చిందంటే గ్రామీణ ప్రజలకు గౌరవించడమేనని తలుస్తున్నాను అని స్వాతంత్ర్య యోధుడు, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పనిచేసిన మాజీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు. చిరితాలూకా పురిటిగడ్డ గ్రామంలో పడకుదురు బ్లాక్ కాంగ్రెసు కార్యకర్తలు ఏర్పాటుచేసిన సన్మానసభలో శ్రీ బ్రహ్మయ్య ప్రసంగిస్తూ స్వర్గీయ ముక్కొల్లు కృష్ణారావు కిషోరికంలో మీరిగానుని, గాంధిజీ, వల్లభాయ్ పటేలు తంగిటూరి ప్రకాశం వంటి రాయకుల పిలుపుతో ఉత్తేజంపొంది స్వాతంత్ర్యోద్యమంలో పని చేశానని అన్నారు. జిల్లా కాంగ్రెసుకు, ఖాదీ బోర్డుకి అధ్యక్షులుగా తాము ఉండగా స్వర్గీయ పట్టాభి సీతారామయ్య కార్యదర్శిగా ఉండేవారని అన్నారు. ఆ కాలంలో పదవులను చూసి గౌరవించే వారు కాదనీ, కార్యక్రమాలను చూసి గౌరవించే వారని అన్నారు. నేటి యువకులు మంచి చెడులను అర్థం చేసుకుని నిర్భయంగా ప్రవర్తించాలని శ్రీ బ్రహ్మయ్య కోరారు. తప్పు చేసేవారు ఎంత పెద్ద పదవులలో నున్నవారుకున్నా సరే తప్పు అని చూపించగల సాహసాన్ని యువకులు వెన్నుకోవాలని శ్రీ బ్రహ్మయ్య తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు చెప్పారు అన్నారు.

ఈ సభకు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్య అధ్యక్షత వహించారు. తొలుత శ్రీ దేవభక్తుని బుల్లెయ్య చౌదరి పెద్దలకు స్వాగతం పలికారు. శ్రీ కొర్రపాటి రామచంద్రరావు సన్మాన పత్రాన్ని సమర్పించారు. చదివారు అనేక మంది యువకులు, పెద్దలు శ్రీ బ్రహ్మయ్యకు, ఇతర పెద్దలకు పూలమాలలు వేశారు. పద్మభూషణ పొందిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యను అభినందిస్తూ రాష్ట్ర పశుసంపద శాఖ మంత్రి శ్రీదేవినేని వెంకటరావు, కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పప్పుమనేని కోటేశ్వరరావు, ఎం. ఎల్. సి. శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు, ఎం. ఎల్. సి శ్రీ చలమలశెట్టి పాండురంగారావు, మువ్వ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పరుచూరి రామానందరావు, శ్రీ ఎం. ముకుందరావు ప్రసంగించారు. శ్రీ నుండవకొటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

జాతివివక్షతా చట్టం మూలంగా చిక్కున పడ్డ నవిస్‌దాయా

జోహెన్‌స్‌బర్గ్, ఫిబ్రవరి 16: భర్త కట్టించి ఇచ్చిపోయిన ఇల్లు భార్య తండ్రాలంటే ఆవిడకు పర్మిట్ కావాలట. ఇంతకూ భారతీయురాలు నివాస ప్రాంతంలో అవిడ 10 ఏండ్లుగా ఆ ఇంట్లో ఉంటూనే వున్నది. నిబంధనలు అనేవి నేరు నవీన దాయా. సోర్ట్ ఎవిడెన్స్‌లో వుంటున్నది.

క్షిణాఫ్రికా జాతి వివక్షత చట్టాల పోరకు అనువర్మిట్ పొందాలి. లేదా భారతీయులు పోనివర్గీకరణ జరిపించుకోవాలి.

శ్రీమతి దాయా ఒక ఆదివారం పత్రికలో జరిపిన గోష్ఠిలో రంగు జాతీయులు భారతీయులుగాతమను తిరిగి వర్గీకరించారని చెప్పారు ఆమె కంట్రీ అనేకవ్యక్తిని వివాహం చేసుకున్నది. అయినగత ఏప్రిల్లో మరణించారు. పర్మిట్ పొందనిదో ఆమె ఆ ఇల్లు అమ్ముకుని రంగు జాతి వారి నివాస ప్రాంతానికి తరలిపోవాల్సి వచ్చేది. కాని కుమార్తె, మనవరులు, స్నేహితులు అందరినీ వదలిపోవాలి. కుమార్తె భారతీయులుగానే పెరిగింది. మనవరులు కూడా అలాగే వర్గీకరించబడ్డారు. కాని ఆవిడను మాత్రం రంగు జాతిగా ముద్ర వేశారు.

దక్షిణాఫ్రికా భారతీయ సలహా మండలి సమావేశంలో ఈ విషయం నివేదిస్తామని శ్రీ రాజన్ భానా చెప్పారు.



రాయచోటిలో ఇటీవల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్యవారు ధర్నా జరిపినప్పటి చిత్రం. సమాఖ్య కన్వీనర్ శ్రీ పి. శ్రీరాములు, జాయింట్ సెక్రటరి శ్రీ కృష్ణసింగ్, డి. కేశవనుచిత్రంలో చూడవచ్చు.

అమెరికా ఒత్తిడివల్ల జపాన్ విదానంలో మార్పు

టోక్యో, ఫిబ్రవరి 16: సైనిక రంగంలో లక్ష్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాలకు అందించేందుకు అనుగుణంగా జపాన్ ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోబోతున్నది. అమెరికా నుంచి ఎదురవుతున్న ఒత్తిడే ఇందుకు కారణం.

జపాన్ రాజ్యాంగం ప్రకారం సైన్యాన్ని కూడా ఏర్పరచడం నిషిద్ధం. రెండవ ప్రపంచ యుద్ధం, ఆటం బాంబుప్రయోగం, భయంకర బుష్పలితాలు చవిచూసిన జపాన్ ప్రజలు తీవ్రశాంతివాదులుగా మారడం వల్ల ఇన్నాళ్లూ జపాన్ ప్రభుత్వం సైనిక పరంగా పురోగతి సాధించడం జరుగలేదు. దేశరక్షణ విషయంలో జపాన్ దాదాపు పూర్తిగా అమెరికాపైనే ఆధారపడుతూ వచ్చింది.

జపాన్—అమెరికా పరస్పర గల భద్రతా ఒప్పందంలో భాగంగా సైనికపరమైన సాంకేతిక పరిజ్ఞానం ఇవి పుచ్చుకోవడం కూడా ముఖ్యమని జపాన్ ప్రధాని శ్రీ జెంకో సూజుకో పార్లమెంటులో స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు దీనిపై లభిస్తే చేసినా, వారు ప్రభుత్వ వైఖరిని మార్చే అవకాశాలు వచ్చేస్థితిలో వున్నాయి.

వచ్చే ఏడాది జరిగే పార్లమెంటు ఎన్నికల్లో జపాన్ తన అయుధ పరిశ్రమను విస్తరించే విషయం చర్చనీయాంశం కాగలదని భావిస్తున్నారు.

1966 సంవత్సరంలో అప్పటి జపాన్ ప్రధాని ఒక ప్రకటన చేస్తూ, కమ్యూనిస్టు దేశాలకు గాని, సంఘర్షణలున్న దేశాలకు గాని, అయుధాలు ఎగుమతి చేయబోమని ప్రకటించారు. తర్వాత సచ్చిన ప్రభుత్వం పరిమితకలిగిన వైఖరి అవలంబించడం వల్ల 1976 సం. నుంచి అసలు విదేశాలకి అయుధాల ఎగుమతి జరుగలేదు.

రాజ్యాంగం ప్రకారం సైన్యంఏర్పాటే నిషిద్ధమైన జపాన్ క్రమేపీ పెద్ద అయుధ ఉత్పత్తి దారుగా అయారైంది. జపాన్, ఇజ్రాయెల్‌కు సైనిక సహాయం ఎగుమతి చేసినట్లు శనివారం వెల్లడి కావడం ఒక పెద్ద సంచలనం కలిగించింది. ప్రపంచంలోనే అత్యంత పెద్ద పారిశ్రామికశక్తులలో ఒకటిగా లభివృద్ధి చెందిన జపాన్‌కు పక్కనేవున్న అరబ్ దేశాలు సైనికపరంగా ఎదురవుతున్నాయి. అరబ్ దేశాలు తమ ప్రధాన ఆదాయం కోసం పెట్రోలియం పంపిణీపై ఆధారపడి వున్నాయి. ఇజ్రాయెల్‌తో సంబంధాలు వెల్లడి కావడం జపాన్‌కు పెద్ద చిక్కు తెచ్చిపెట్టనున్నది.

నాటో బలహీనత

ఇది ఇలా వుండగా, పశ్చిమయూరప్ దేశాల సైనిక కూటమి నాటో దగ్గర వున్నటాంకులవిధ్వంసకాలయుధాలు ఎదురుకొనలేకపోతున్నదని, అందువల్ల యుద్ధం సంభవించి సోవియట్ దాడిని ఎదుర్కోవలసి వస్తే, నాటో కూటమి పరాజయం తప్పదని టాంకులకు వ్యతిరేకంగా ఉపయోగించే అస్త్రాలు కొంటలు అమెరికన్ అధికారులు రాయిటర్ వార్తా సంస్థకు తెలిపారు.

ఆగ్నేయాసియాలో జోక్యం: భారత్-వియత్నాం నిరసన

హనోయి, ఫిబ్రవరి 16: ఆగ్నేయాసియాలో పరాయి జోక్యం పెరిగిపోవడం భారత్-వియత్నాంలు నిరసించాయి. శాంతి స్థిరత్వాలను దెబ్బతీసే అన్ని సమస్యలకు రాజకీయపరిష్కారం సాధించాలని సూచించాయి.

భారత విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వియత్నాంలో వారుగురోజులు గడిపిన పిదప విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో రెండు దేశాలు తమ ప్రాంతంలో అధికస్థాయిలో సంప్రదింపులు జరుపుతాయని కొనసాగించబడాలని సూచించాయి. విదేశీ జోక్యం నివారణ జరగాలని కోరాయి. కంపూచియా సమస్యకు సంబంధించి ప్రస్తావన ఇందులో లేదు. శ్రీ పి. వి. బాంగ్‌కాక్‌కు వచ్చినప్పుడు దీనికి సమాధానం చెప్పనున్నారు.

కొద్దిసేపు ముందుగా ఈ ప్రకటన విడుదలయింది. భారత్-పాకిస్థాన్‌లు గురించి ప్రత్యక్షంగా ప్రస్తావించక పోయినా దక్షిణాసియా దేశాలమధ్య సంబంధాలు పటిష్టంగావడానికి జరుగుతున్న ఇటీవలి ప్రయత్నాలనట్లు ఉభయదేశాలు సంతృప్తి వ్యక్తం చేశాయి.

విలువలేని, శాంతియుత సహజీవన సూత్రాలకు బద్ధులై వుంటున్నట్లు రెండు దేశాలు పునరుద్ఘాటించాయి. ఇక్కడ శ్రీ పి. వి. న్యూఢిల్లీ స్నేహపూర్వక వాతావరణంలో సాగినట్లు ఈ ప్రకటన సూచించింది.

భారత్ సంబంధాలకు ఇవి అతి సాధ్యాలు వియత్నాం విదేశాంగ మంత్రి అంగీకరించారు.

కష్టపడి పనిచేయాలి: ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: క్రమశిక్షణ కష్టపడి పని చేయవలసిన అవసరత గురించి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నొక్కి చెప్పారు.

ప్రస్తుత సంవత్సరం ఉత్పత్తి సంవత్సరం వైపు సంధాన ఉత్పత్తిని పెంచడానికై క్రమశిక్షణ, కష్టపడి పని చేయడం ఎంతో అవసరమని ఇక్కడ ఇంటెక్ ప్రతినిధి వర్గానికి ఉద్బోధించి అన్నారు.

ప్రభుత్వం పిజ్జార్ సంఘాలకు పరిష్కారం విస్తరించని, కార్మికుల సమస్యలు వాస్తవంగా దేశ సమస్యలనీ, వాటి పరిష్కార మార్గాలకై ప్రభుత్వం అన్వేషిస్తున్నదనీ, దీనికై కార్మికులు తమ సహకారం అందించాలనీ అమె కోరారు.

ప్రతినిధి వర్గానికి పార్లమెంట్ సభ్యుడు ఇంటెక్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. భట్ నాయకత్వం వహించారు. [పి. స.]

—:o:—

వివాహం

శ్రీ సుంకు సుబ్రహ్మణ్యం శ్రేష్ఠి నాలుగవ కుమారుడు డి. రాధాకృష్ణకు శ్రీ కల్లూరి సత్యనారాయణ శ్రేష్ఠి పెద్ద కుమార్తె చి. సా. నిర్మల నిచ్చి అనంతపురం పాత పూరిలోని శ్రీకన్యకా పరమేశ్వరీ కళ్యాణ మండపంలో సోమవారం ఉదయం వైభవంగా వివాహం జరిగింది. పలువురు ప్రముఖులు దంపతులకి పోణర్లి, వధూవరులను ఆశీర్వదించారు.

హైదరాబాద్ బజార్

గుంటూరు జిల్లాలో విద్యుత్ రంగంలో అభివృద్ధి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, ఫిబ్రవరి 16: గుంటూరు జిల్లాలో విద్యుత్ రంగంలో సాధించబడిన ప్రగతి గురించి డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎ. వి. రామనరెడ్డి ఏడవ తేదీన క్రింది వివరాలు తెలియజేశారు. ఏడవ తేదీన విద్యుత్, నీటి పారుదల శాఖల దినోత్సవంగా జరుపబడిన సందర్భంలో ఈ వివరాలను శ్రీ రెడ్డి వెలుగులోకి తెచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రు. 121.5 లక్షల వ్యయము చేయ్యనుంకల్పించినట్లు ఆయన తెలిపారు.

1.11.1956నాటికి గుంటూరుజిల్లాలో గల 703గ్రామములలో 43 గ్రామములకు మాత్రము విద్యుత్ సౌకర్యము లభించినది. నేటికి 628 గ్రామములకు విద్యుత్ లభించినది. 1063 శివార గ్రామములలో 25 సంవత్సరములనాడు 9 శివార్లకే విద్యుత్ సౌకర్యము ఉండెను. ప్రస్తుతము 568 శివార్లకు విద్యుత్ సౌకర్యము గలదు. అదే విధముగా 1956 నవంబరు నాటికి 17 హరిజనవాడలకుమాత్రము విద్యుత్ సౌకర్యము ఉండగా ప్రస్తుతము 1000 టికి పైగా హరిజన వాడలకు విద్యుత్ సౌకర్యము ముగిలదు ఆనాటికి కేవలము 575 ఎ.పంపుసెట్లు మాత్రమే విద్యుత్ సౌకర్యముఉండగా, ప్రస్తుతం దాదాపు 8700 ఎంపుసెట్లకు ఆ సౌకర్యము కలదు. మిగతా విద్యుత్ కనెక్షన్లు ఆనాటికి 9750 ఉండగా ప్రస్తుతము అవి 1,40,000 పైచిలుకు చేరినవి. అందులో 141 హెచ్.టి. సర్వీసులు ఉన్నవి. ఇవేగాక అనేకములకు ఎల్ స్టేషనులు, లైను గూడ పెరిగినవి.

పైగ్రామ విద్యుద్దీకరణలో గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ (న్యూడిర్ల్) పాత్ర చాలా కలదు. ఇప్పటి వరకు పైన సంస్థ 12 పథకాలకు 282 లక్షల రూపాయలు సహాయము అందజేసినది. పైన పథకములలో 197 గ్రామములకు 140 శివార్లకు విద్యుద్దీకరణ ప్రతిపాదించబడగా, ఇప్పటి వరకు 179 గ్రామములు, 119 శివార్లు విద్యుద్దీకరణ కావించబడినవి. ఇవి గాక, 130 హరిజన వాడలవిద్యుద్దీకరణకు 15 లక్షల రూపాయల ధన సహాయము పైన సంస్థ వారు గావించినారు. అందులో ఇప్పటివరకు 75 హరిజన వాడల విద్యుద్దీకరణ పూర్తి యైనది. మిగిలిన హరిజన వాడలు గూడ మార్చి 1982లోపుగా విద్యుద్దీకరణ గావించుటకు సన్నాహములు చేయబడినవి. గ్రామములు, హరిజన వాడల విద్యుద్దీకరణేగాక, గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థవారు దువ్వ బిల్లాలో పరూడు సబ్ స్టేషనులు నిర్మించుటకు కూడ సహాయము చేయుచున్నారు. అవి చేమూరు, దుగ్గిరాల, డోకిపర్రు. అందులో చేమూరు సబ్ స్టేషన్ నిర్మాణము పూర్తియైనది. మిగతా రెండు సబ్ స్టేషనులుకూడా ఈ ఆర్థిక సంవత్సరాంతమునకు మార్చి 1982] పూర్తి గావించబడును.

గ్రామములో రక్షిత మంచినీటి పథకములకుకూడపై సంస్థ సహాయము చేయుచున్నది. 13 లక్షల పైచిలుకు వ్యయంతో 21మంచినీటి పథకములకు విద్యుత్ అందజేయుటకు గ్రామీణ విద్యుద్దీకరణ సహాయము కొరకు పథకము తయారుచేసి పంపబడినది. అదేవిధముగా గుంటూరు తాలూకాలో మిగిలిన 4 గ్రామములు, 9శివార్లు గ్రామములవిద్యుద్దీకరణకు 11లక్షల అంచనాతో ఒక పథకముపై సంస్థ సహాయము కొరకుపంపబడినది. ఇదేగాక మంగళగిరి సమితిలో 100 వ వ్యవసాయ పంపుసెట్లు విద్యుద్దీకరణకు 6లక్షలవ్యయముతో ఒక పథకము తయారు చేసి గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థకు పంపబడినది. గ్రామీణ విద్యుద్దీకరణ సహాయంలో ప్రస్తుతము అమలులోనున్నపథకములలో రెండుఎస్.పి. పథకములక్రింద 27 లిఫ్టు ఇరిగేషన్ పథకములలో 5 పథకములకు ఇప్పటికే విద్యుత్తు సరఫరాగావింపబడినవి. మిగతా పథకములను గూడ ఎపి.ఎస్.డి.పి వారి అవసరమును బట్టి మిగతా 22 పథకములకు గూడ వచ్చే రెండు సంవత్సరములలో విద్యుత్ సరఫరా చేయబడును.

ఇప్పటికి 13 రక్షిత మంచినీటి పథకములకు విద్యుత్తు సరఫరా చేయబడినది. 5 పథకములకు విద్యుత్ సరఫరా చేయుటకు సిద్ధముగానున్నది.

ఇప్పటికి విద్యుద్దీకరణ గావింపబడిన గ్రామములు, శివార్లలోగల హరిజనవాడలన్నియు, విద్యుద్దీకరణగావింపబడినవి. ప్రభుత్వమువారు తలపెట్టిన బలహీనవర్గముల ఇళ్ల కాలనీలలో పంచాయితీ తీర్మానములు వచ్చినవేరకు హరిజనకాలనీలన్నింటికీ విద్యుత్ సరఫరా చేయుటకు సన్నాహములు గావింపబడినవి.

ఇంటింట దీపము కార్యక్రమము క్రింద విద్యుద్దీకరణకు గుంటూరు కలెక్టరు గారు సూచించిన 17కాలనీలలోని 1573 దీపములకుగాను 12 కాలనీలలోని 1139 దీపములకు సెప్టెంబరు అంతమునకు విద్యుత్ సరఫరా చేయబడినది. మిగిలిన కాలనీకి ఈ దినము విద్యుద్దీకరణ జరుగుచున్నది. మిగతా కాలనీలకు పనులు చేపట్టబడి మార్చి 1982 అంతములోపల పూర్తి గావింపబడుటకు సన్నాహములు చేయుచున్నాము.

పోగా ఈ ఆర్థిక సంవత్సరములో గుంటూరుజిల్లాలో విద్యుత్ పథకములకుగాను 121.5 లక్షల రూపాయలు వ్యయము చేయుటకు సన్నాహములు జరిగినవి. పైన వ్యయములో 27 గ్రామాలు, 37 శివార్లకు, 300 ఎస్.సి.లు పంపు సెట్లకు

నల్గొండలో స్వయం ఉపాధి పథకం కింద బాలికలకై నెలకొల్పబడిన టైపు ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపనోత్సవంచేస్తున్న జిల్లాకలెక్టర్ శ్రీ హన్మంతరావు. స్టేట్ బాంకు ఆఫ్ హైదరాబాదు నల్గొండ మేనేజరు శ్రీ దుర్గాప్రసాదరావు, మహిళా సంక్షేమశాఖ అధికారిణి, తదితరులు చిత్రంలో వున్నారు.

పేదవాడికి పనికిరాని విద్య

వరంగల్, ఫిబ్రవరి 16: విద్యార్థుల పట్టణ ప్రాంతాలలో గ్రామీణ పర్యవసానంతోను, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారులు, రైతులతో కల్సిపోవాలి, దోపిడికి సాంఘిక లక్ష్యకరమైన మార్పులకు అనుగుణంగా సోషలిజపు తత్వానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రజా స్వామ్య విద్యార్థి సమాఖ్య నాల్గవ రాష్ట్ర మహాసభలను ప్రారంభిస్తూ ఢిల్లీ విశ్వ విద్యాలయం లక్ష్మీ శాస్త్ర విభాగం ప్రొఫెసర్ లజపత్ రాయ్ అన్నారు. ఈ లక్ష్యసాధనకు ప్రజల సామాజిక అవసరాలకు అనుగుణంగా దేశంలో విద్య వ్యవస్థలో మార్పు రావాలనే అయన కోరారు. ప్రజలను సంస్కరించేందుకు విద్యారంగం కృషి చేసినప్పుడే ఒక పార్టీకల ఉంటుందన్నారు. డబ్బున్న హోటళ్లలో వారిపిల్లలు పబ్లిక్ స్కూళ్లలోనూ, నిరుపేద పిల్లలు చెట్లకింద చదువుకోవలసిన స్థితి ఏర్పడిందని అయన అన్నారు. మొత్తం జిల్లాలో 50 శాతాన్ని రక్షణ ఏర్పాట్లకు కేటాయించి మిగతా శాతం మాత్రమే విద్యారంగానికికేటాయిస్తున్నారని, అందులో నాలుగవ వంతు మాత్రమే ప్రాథమిక విద్యకు, మిగతాది - ఉన్నత విద్యకు కేటాయిస్తున్నారనీ, ఈ పరిస్థితుల్లో విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు సాధించడం అసాధ్యమని శ్రీ లజపత్‌రాయ్ అన్నారు.

విద్యారంగంలో చైనాలో జరుగుతున్న సంస్కరణలను అయన ప్రస్తావించారు. సభలో రాష్ట్ర డి. యస్. ఒ. కార్యదర్శి శ్రీ సి. వి. సుందర్, శ్రీ నికేశ్వర్ ప్రసంగించారు. ఈ సభకు అన్ని జిల్లాలనుండి రెండు వేలదాకా ప్రతినిధులు హాజరయ్యారు.

రు. 40 లక్షల విలువైన సర్పచర్మాల పట్టివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: పాము చర్మాలను రంగు చవాణాచేసే సంకాకపు టాన్ కేంద్రప్రభుత్వ సంస్థకు తెలియజేశారు. ఈ పాము చర్మాల మొత్తం విలువ 40 లక్షల రూపాయలు. పాముచర్మాల ఎగుమతిపై నిషేధం ఉన్నప్పటికీ రంగు రవాణా చేసేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను అరెస్టుచేయగా అరెస్టు చేశారు.

వీరు అవుతోకల వెంట్రుకలు, మధ్య దాచి పాము చర్మాలను దొంగరవాణా చేసేందుకు ప్రయత్నించారు. ఆకస్మిత్తుగా ఢిల్లీలోని 6 గృహాలపై దాడి చేసి కొంతమందిని అరెస్టు చేశారు. ఈ మూటా గత రెండు సంవత్సరాలుగా ఈ దొంగ రవాణా వ్యాపారం సాగిస్తున్నట్లు తెలిసింది. (పా. స.)

—:o:—

హిందువుగా మారిన ఆంగ్లేయుడు

రుషికేశ్, ఫిబ్రవరి 16: స్థానిక అల్య సమాజ మందిరం (వైదిక ఆశ్రమంలో బ్రిటిష్ యువకుడు, యువతి, ఇష్టపూర్వకంగా వైదిక పద్ధతి స్వీకరించారు.

వీరిరువురు ఆండ్రూ వాయిస్. వైదిక మత మహాత్మ్యాన్ని అనగాహన చేసుకుని ఈ మతం స్వీకరించినట్లు వారిరువురు లిఖిత పూర్వక ప్రకటనలో తెలిపారు. ముగుట వీరిలువురికి ప్రయత్నపూర్వకంగా శివస్వరూప్, శాంతిదేవిగా పేర్లుమార్చి వైదిక విధానంలో వివాహం చేశారు.

ది. 10.2.82న గుంటూరు మాత మహోత్సవంలో గాస్పెల్ మిషనెరీస్ విజయవాడవారు "లైబిరి" నృత్యరూపకము ప్రదర్శనలో క్రీస్తుగా ఎం. కె. అలెగ్జాండర్ తదితరులు.

టికెట్టు లేని ప్రయాణికుల పట్టివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: టికెట్టు లేకుండా ప్రయాణంచేసే వారిని గురించి రైల్వేలు ప్రచారం చేస్తున్నాయి. జనవరి రెండవ పక్షంలో 4,656 ప్రత్యేక దాడుల ద్వారా టికెట్టు లేకుండా, సరియైన టికెట్టు లేకుండానో, ప్రయాణం చేసి 71,834 మందిని పట్టుకున్నారు. వారినుండి 13.21 లక్షల రూపాయలు వసూలు చేశారు. అటేకాక బుక్ చేయకుండా అక్రమంగా చేరవేసే సరుకులకు సంబంధించి 46,515 కేసుల ద్వారా 4.98 లక్షల రూపాయలు వసూలు చేశారు. 8,333 మందిపై విచారణ జరిపి 3,076 మందిని జైలుకు పంపారు.

సిమెంట్‌లో కల్తీ

జగిత్యాల, ఫిబ్రవరి 16: ప్రభుత్వ గుర్తింపు పొందిన ఒక సిమెంట్ డీలరుద్వారా పంపిణీ చేసిన సిమెంట్ కల్తీదని బయటపడింది.

కరీంనగర్ జిల్లా జగిత్యాలలో సిమెంట్‌కై నిజరసరఫరాల శాఖకు తాము దరఖాస్తులు పెట్టుకోగా, పౌర సరఫరాల శాఖ 20 బస్తాల సిమెంట్‌ను సప్లయ్ చేసినదనీ, ఆ సిమెంట్‌ను గుర్తింపుపొందిన డీలర్ పంపిణీ చేశారనీ, దానిలోగడల పైకప్పు లాంటివి నిర్మించకుండా పనులు జరుగుతున్నవనీ, సంబంధించిన సెప్టిక్‌టాంక్ నిర్మించాలనీ, దానిలో నీరు అంతా ఇంకిపోవడంతో అసలు సంగతి బయటపడి మిగిలివున్న సిమెంట్‌ను పరీక్షించగా కల్తీ సిమెంట్ అని తేలిందనీ, అధికారులు మాత్రం పత్రికేయులకు చెప్పారు. తాము సిమెంట్ శాంపిల్‌లో సహకారి తనిఖీదారులకు ఫిర్యాదు చేసి నాలుగు రోజులు గడిచినా దాని విషయం పట్టించుకున్నవారు లేరనిఅయన వెల్లడించారు.

హిందూస్థాన్ సమాచార్ విలేకరి ఈ సమస్యపై ఆర్. డి. ఒ. శ్రీ క్షేమానందస్వామి తీసుకున్నారా, అతనికి అలాంటి ఫిర్యాదు ఏదీ అందలేదనీ, అయినా విషయాలకై ఆదేశాలు జారీచేశామని చెప్పారు. (హి. స.)

—:o:—

టికెట్టు లేని ప్రయాణికుల పట్టివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: టికెట్టు లేకుండా ప్రయాణంచేసే వారిని గురించి రైల్వేలు ప్రచారం చేస్తున్నాయి. జనవరి రెండవ పక్షంలో 4,656 ప్రత్యేక దాడుల ద్వారా టికెట్టు లేకుండా, సరియైన టికెట్టు లేకుండానో, ప్రయాణం చేసి 71,834 మందిని పట్టుకున్నారు. వారినుండి 13.21 లక్షల రూపాయలు వసూలు చేశారు. అటేకాక బుక్ చేయకుండా అక్రమంగా చేరవేసే సరుకులకు సంబంధించి 46,515 కేసుల ద్వారా 4.98 లక్షల రూపాయలు వసూలు చేశారు. 8,333 మందిపై విచారణ జరిపి 3,076 మందిని జైలుకు పంపారు.

ఈ వేసవికాలంలో ధరించడానికి
ఉత్తమమైన వాటిని ఎన్నుకొనండి!
ఫ్రాక్స్—బాబా సూట్స్—బుషర్ట్స్—జీన్స్
సరిక్రొత్త స్టాకులు లభించు చోటు:
ఆర్. జి. బుల్‌చంద్ & కం.
అబిడ్స్ (తిలక్ రోడ్), హైదరాబాద్-500001.
Phone: 223578

ఆకర్షణీయమైన డిజైన్లలో రంగులలో సరిక్రొత్త స్టాకులనుండి ఎన్నుకోండి. — న్యూటింగులు, పర్దింగులు, వీరలు, బెడ్‌షీట్లు, టవుళ్లు, బ్లౌజులు, జీన్ మెటీరియల్స్, టి—షర్టులు, జీన్స్ & బాలరదనులు - (టవుజర్లు, నర్సరీ కటాపీసులపై 10% డిస్కౌంటు.)
Chellarams
ABID ROAD, GUNFOUNDRY
HYDERABAD. PHONE: 221776

Come to vimal showroom for VIMAL
SUITINGS, SHIRTINGS, SAREES, DRESS MATERIALS.
BOMBAY SWADESHI STORES LTD.
Exclusive Vimal Show Room
M.G. Road, Secunderabad
Phone: 72664
ONLY AT MILL RECOMMENDED PRICES

కార్పొరేట్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO.
అమ్మకం మరియు కొనుగోలు
గుల్జార్ హౌస్, హైదరాబాద్. ఫోన్:42714
అబిడ్స్ GANESH & CO
అజంతా రోడ్, హైదరాబాద్.
ఫోన్:32861
గుల్జార్ హౌస్
ఫోన్:41587

ప్రతి బుధవారం వెలువడే
"హైదరాబాదు బజారు"లో
మీ ప్రకటనలు ఇవ్వండి.
రేటు తక్కువ - ఫలితం ఎక్కువ.

లాసా
స్పెషల్ టీ
లంసా
చాక్లెట్ టీ
ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి, మళ్ళీ వదలి పెట్టరు
నీలగిరి టీ
ఎంపోరియం
మోజాంజాహీ మార్కెట్, హైదరాబాదు.
LAMSA CHOCOLATE TEA
CHOCOLATE TASTE

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. మాఘ బహుళ నవమి

1982 వ సం. ఫిబ్రవరి 17 బుధవారం బహుళ నవమి సా. 5-44, పూర్వ (పూర్తి), వర్జ్యం వ. 11-22 ల 1-10 కు.

1982 వ సం. ఫిబ్రవరి 18 గురువారం బహుళ దశమి రా. 8-02, జ్యేష్ఠ వ. 8-08. గం ల సా. 5-07 ల 6-55 కు.

ఒకరోజుకి యెనరించిన నరవరి యుప్రియము అన మనంజనకుడిగు దా నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్. (మహాభారతము)

శ్రీ దుర్మతి నామ సం॥ మాఘ బహుళ నవమి బుధవారం

శాసనసభ వాయిదా

ఆంధ్రప్రదేశ్ శాసన సభ సమావేశం హఠాత్తుగా వాయిదా పడింది. వాయిదాకి కారణం ఏమిటో అధికారంలో ఉన్నవారు చెప్పుతలేదు. కాని, ఈ పరిణామానికి కాంగ్రెస్‌లోని కాంగ్రెసు (ఇందిర) పార్టీయొక్క నాయకత్వం సమన్వయక్ష్యం లోపించడమే ఉంది. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య తమ పార్టీ నాయకులపట్ల అసంతృప్తియైన విశ్వాసాన్ని ప్రకటిస్తూనే ఉన్నారు. అవకాశం కలిగినప్పుడెల్లా అయన శ్రీమతి గాంధీ పట్ల తమకి గల భక్తిని గురించి చెబుతూనే ఉన్నారు. అయినా అయన పదవి నిలకడగా లేదు. అసమర్థత, శ్రీమతి గాంధీకి అప్రతిష్ఠకలిగించారికి పదవులు ఇవ్వటం, మంత్రివర్గం నిర్మాణంలో పరిమితులని దాటుటం వగయిరాలు అయన పతనానికి కారణాలుగా చెప్పబడుతున్నాయి. శ్రీ అంజయ్య తమ పరిస్థితిని ఎమ్మాత్రం రహస్యం లేకుండా వివరిస్తున్నప్పటికీ శ్రీమతి గాంధీ ఏమీ మాటలాడటం లేదు. మాటలాడకుండా శ్రీ అంజయ్యని తీసివేసే ఏర్పాటులు చేయిస్తున్నారు. త్వరలో ఎన్నికలు వస్తాయన్న వదంతి ఒకటి బలంగా ఉంది. ఎన్నికలే కనుక జరిగితే శ్రీ అంజయ్య సమర్థవంతంగా ప్రచారం చేసి తమ పార్టీకి విజయాలు తెగి సంతగా తీసుకు రాలేరని శ్రీమతి గాంధీ భావిస్తూఉండవచ్చు. ఈ అనుమానం కొంత అశ్చర్యం కలిగించకమానదు. తక్కిన రాష్ట్రాలనుంగతి ఎలాగ ఉన్నప్పటికీ శ్రీమతి గాంధీకి ఆంధ్రప్రదేశ్‌లో బంచుమించు ఎదురు లేనట్లే. పోయిన ఎన్నికలలో ఆమె లోకసభకి రెండు స్థానాలనుంచి పోటీచేసి జాగ్రత్త పడ్డారు. ఇదే జాగ్రత్తని రాష్ట్రశాసన సభ ఎన్నికల విషయంలోనూ చూపిస్తున్నారని అనుకోవాలి. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కాంగ్రెసు (ఇందిర) పార్టీ వ్యవహారాలలో ఎంతో అసక్తి చూపించింది శ్రీ అంజయ్యకి కలిగిన పరాభవపట్ల తమ సానుభూతిని ప్రకటిస్తున్నారు. క్రియాత్మకత్వం అంటేనే విశ్వాసనీయతలవారు నియతుల ప్రవర్తనకి సంబంధించిన ఇటువంటి విషయాలలో కలిగి చుకోవటం మొదలవాలని అనుకోవాలి. కాంగ్రెసు (ఇందిర)కి ఆంధ్రప్రదేశ్‌లో కొత్తనాయకుడు వచ్చినా, ఎన్నికలు వచ్చేట్లు చూస్తాయ కాబట్టి, అనాయకుడు ఎంతో కాలం ఉండటానికి వీలులేదు.

కర్ణాటకలోకూడా సిమెంటు సమస్యలు

మహారాష్ట్రలో సిమెంటు సంబంధాలలో అక్రమాలు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ అంతూలే పతనానికి కారణం అయ్యాయి. శ్రీ అంతూలే సిమెంటుకోటాలని తమ ప్రయోజనాల కోసం బాగా వాడుకున్నారు. ఆయన ఈ అభిప్రాయంతో ఏకీభవించారు. తాము ఏమి చేసినా పేదవాడి కోసమేనని ఆయన వాదిస్తారు. కొన్ని ధర్మాధులని ఏర్పాటుచేసి వాటికి పెద్ద విగ్రహాలు ఇచ్చిన కంట్రాక్టరుల మొదలయినవారికి మంచి సిమెంటు కోటాలు జరిపారు. ఈ వ్యవహారాన్ని బాగా బయట పెట్టిన వాడు ఒక ప్రముఖ పత్రిక సంపాదకుడు. శ్రీ అంతూలే దేనిగ తప్పుఏమిటని కాంగ్రెసు (ఇందిర) పార్టీవారు అడిగారుకాని చివరికి ఒక న్యాయస్థానం తీర్పు ఆనాడాలం అయన తన పదవిని పదులకొనక తప్పలేదు. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ గుండూరావు మీద ఇప్పుడు సిమెంటుకి సంబంధించిన ఆరోపణలు వస్తున్నాయి. ఇవి ఎవరో చేసినవి కావు, కర్ణాటక శాసనసభకి చెందిన పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీవారు చేసినవే. ప్రభుత్వానికి కేటాయించిన 10000 టన్నుల సిమెంటు కోటాలో 4000 టన్నులని ఇళ్లు కట్టివ్వటానికి ఇప్పించలేదనడానికి ఎ. ఎ. క. వారు ముఖ్యమంత్రి శ్రీ గుండూరావుని, పౌరసరఫరాల శాఖమంత్రి శ్రీ మాణిక్ రావు పాటిలని విమర్శించారు. ఇది అధికార గుర్వీకరియోగమని, ఏదో ప్రయోజనం లేకపోతే వారు ఈ పనిచేసి ఉండరనీ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ వారు అన్నారు. ఈ వ్యవహారం అప్పుడే పత్రికలలో బహుళ ప్రచారం పొందుతోంది. "శ్రీ గుండూరావుకి పదుతం శ్రీ అంతూలేకి పట్టినగతి పడతుందా?" అని ఎందరో అడుగుతున్నారు. శ్రీమతి గాంధీ మానసిక స్థితిని తెలుసుకోగలిగినవారే ఇటువంటి ప్రశ్నకి ముందుగానే సమాధానం చెప్పగలరు. మిగిలినవారు శ్రీమతి గాంధీ ఏమి చెస్తుందో అని అనుకోతో ఎదురుచూడటం తప్ప వేరే ఏమీ చెయ్యలేరు. శ్రీ గుండూరావు కన్నా, శ్రీ అంతూలేకన్నా ఇంకా చాలా పెద్దవి ఎత్తున అధికార దుర్వినియోగాలు చేసినవారు కొందరు చాలా గొప్పవారుగా స్తుతింపబడుతున్నారు. కొందరికి జాతీయ అంతర్జాతీయ సమాచారంగా ప్రాతిక చిహ్నాలే పట్టించబడ్డాయి. కాని, స్వంతబలం ఏమీ లేకుండా ఇతరుల అనుగ్రహంమీద మాత్రమే ఆధారపడేవారికి అయోమయంగా తొచే పతనాలు తప్పవు.

పొగాకు రైతులు దోపిడీకి గురి అవుతున్నారా?

గుంటూరు కేంద్రంగా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కృష్ణా, ఏలూరు, కోదావరి, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో లక్షా నలభయ్ వేల హెక్టార్లలో పండే వర్జీనియా పొగాకు 56 దేశాలకు ఎగుమతి చేయబడడం ద్వారా— దాదాపు రు. 175 కోట్ల విదేశీమారక ద్రవ్యాన్ని రు. 700 కోట్ల ఎక్సైజు సుంకాన్ని రు. 8 కోట్ల ఎగుమతి సుంకాన్ని సంపాదించి పెడుతున్నది. కానీ ఇన్ని విధాలుగా జాతికి లాభాన్ని ఆర్జించి పెడుతున్న పొగాకు పండించే రైతుకు మాత్రం "పొగాకు"గా పరిణమించింది. శ్రేష్ఠమైన ఇక్కడివర్జీనియాపొగాకు లేకుండ ప్రపంచంలో ఏ ఉన్నతమయిన ప్రవహణాలు కలిగిన సిగరెట్టు కూడా తయారు కావడానికి ఆస్కారంలేదు. దేశీయంగా తయారైన "కింగ్స్" సిగరెట్ — పరుగునా పది సంవత్సరాలకు పైగా ప్రపంచమార్కెట్‌లో ఉత్తమోత్తమ మయినదిగా ఎంపిక చేయబడింది. అంతదాకా ఎందుకు? మన పార్లమెంట్ సిగరెట్టుకు మార్కెట్ లేని ప్రాంతం ప్రపంచంలో ఎక్కడయినా ఉన్నదా? అలాగే గత అరవయి సంవత్సరాలలో పొగాకు దిగుమతి చేసుకొనని దేశం ఒక్క భారత్ మినహాయించి, ప్రపంచంలో మరొకటి లేనేలేదు. పొగాకుకున్న ప్రాముఖ్యతను సరతరిలచుకునిగిరిగిరి ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందింది.

గత సంవత్సరం రైతాంగం నుండి పొగాకును సగటున కిలో 9 రూపాయల 14 పైసల చొప్పున మొత్తం 83 కోట్ల రూపాయలలోపు వెచ్చించి కొన్నారు. వ్యాపారస్తులు దానిని గ్రేడ్ చేసి, రీగ్రేడ్ చేసి, అందంగా ప్యాక్ చేసి కిలో 17 రూపాయల 76 పైసల చొప్పున విదేశాలకు ఎగుమతి చేశారు. సగటున యీ రకంగా పండే పొగాకు మీగుమతుల ద్వారా రు. 160 కోట్లు గాక. సిగరెట్ల ఎగుమతి ద్వారా మరో రు. 15 కోట్లు సంపాదించారు వ్యాపారస్థులు. ఇదంగాక— దేశీయంగా తయారు. చేసి, అమ్మిన సిగరెట్లుద్వారా పొగ్గు చేసుకున్నది వేరు పూహించుకోండి అందని పెద్ద మొత్తం. దీన్ని బట్టి పరకు స్పష్టంగా కనిపించేది 75 వేల మంది పొగాకు రైతులూ— అరుగాలం కష్టపడి వీరు దొరకక, బొగ్గు దొరకక అక్కడాది వ్యవసాయం కూలీల క్రమంతోటు చేసుకుని పొగాకు పండిస్తే వచ్చే మొత్తం కన్న కేవలం 147 మంది ఎగుమతిదారులు, 151 మంది పొగాకు డీలర్లు కేబుల్‌లో పేరుకుపోయే మొత్తం అత్యధికం.

కేవలం పొగాకు మండి వెయ్యి సిగరెట్లు తయారవుతాయి. తక్కువ గ్రేడ్ పొగాకు పొగాకు ధర రైతుకొచ్చేది 2 రూపాయలు కూడా ఉండదు. తక్కువ రకం సిగరెట్లు పాకెట్ వెయ్యి ఖరీదు 90 రూ॥ లు. అదే మామిడి శ్రేష్ఠమైన పొగాకు గరిష్ట ధర కిలో 12 రూపాయలు. ఉన్నతమైన ఇండియా కింగ్స్, వెయ్యి సిగరెట్ల ధర రు. 750. ఎంత వ్యత్యాసం? కొనుగోలుదారుడు భరించే రు. 750 లలో మూడి వరు కందించే రైతుకొచ్చేదెంత? 12 రూపాయలా? ఏమిటీ దోపిడీ? దినికంతంటా— అదుపూ లేదా?

ఉత్పత్తి వ్యయం ఎంతనికి రు. 3500. కాగలదని పొగాకు బోర్డు— అదేదో ప్రభుత్వ సంస్థలే అధికారికంగా పలుతున్నాయి. పగటు ఎకరా దిగుబడి 333 కిలోలు. కనుక సంవత్సరం వ్యవహారాయ ధరల సంధానాలు ప్రకటించిన పగటు ధర కిలోకిరు. 8—25 పైసలు చొప్పున రైతుకొచ్చేది కేవలం రు. 2747. వెరసి ఎకరానికి రు. 753 మిగ్గం. దీని ద్వారా వచ్చే విదేశీ మారకం రు. 5912. ఎగుమతి సుంకం కిలోకు ముప్పైపైసలా చొప్పున రూ. 249 ముప్పైపైసలా.

దేశీయంగా 45 వేల టన్నుల పొగాకు నుండి తయారయ్యే సిగరెట్లు ద్వారా దొరతనానికొచ్చే ఎక్సైజు సుంకం రు. 700 కోట్లు అంటే ఎకరాలలో పండే 333 కిలోలపైన వచ్చే ఎక్సైజు సుంకం రు. 51851. ఎంత దారుణం. రైతు కొచ్చేదేమో ఏలినవారి లెక్కల ప్రకారమే ఎకరానికి రు. 751 కన్నా? ఎద్దు దళారులకొచ్చేది రు. 5165. పైగా ఇంత పెద్ద మొత్తంలో దోపిడీ 52 వేల రూపాయల సుంకాన్ని సంపాదించిపెట్టే ఈ పంటపై ఏలినవారి కేవలం శ్రద్ధ ఏర్పడిందా అంటే అదీ పూజ్యం. రైతుల చెంత రాజుల కరకే అట్టుట్లుగా మనం పొగాకు పండించేది దొరతనంవారి బాగుకొరకే.

మనకొక పొగాకు బోర్డు ఉన్నది. కాని దానిలోమన్న 22 మంది సభ్యులలో నిజమయిన రైతు ప్రతినిధులు కేవలం ఒకే ఒక్కరు. గత రెండేండ్లుగా దానికి చైర్మన్ లేదు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుకుడా ఎక్స్‌టెన్షన్‌పై కాలం వెళ్లబుచ్చుతున్నాడు. ఉన్న సభ్యుల కాలపరిమితి పూర్తయిపోయింది. అయినా అదే కొనసాగుతున్నది. కొత్త సభ్యులనెంచి వారిని నిమిత్తం చెయ్యలేదు. ఏతావాతా పొగాకు బోర్డు మొత్తం నాథుడు లేని కొంపగా మిగిలిపోయింది. మనకొక భారత వాణిజ్యం సంస్థ ఉన్నది. దానికొక బ్రాంచి ఉన్నది. గుంటూరులో దాని నిర్వహణ కర్తం నేలకు అల లక్షల రూపాయల వ్యయం. ఏటా రు. 1600 కోట్ల ఎగుమతులను జేసే ఆ కేంద్ర ప్రభుత్వ సంస్థ రైతులనుండి పొగాకు కొనదు. రాజమండ్రి కేంద్రంగా మనకొక పొగాకు పరిశోధన కేంద్రం ఉన్నది. మద్రాసులో మనకొక పొగాకు అభివృద్ధి డైరెక్టరేటు ఉన్నది. ఇవి కాక మన రాష్ట్ర వ్యవసాయశాఖలో పొగాకుకు ప్రత్యేక విభాగం లేకపోలేదు. ఇంకా మన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాపట్ల వ్యవసాయ కళాశాల, అనపర్తి వద్ద రీసెర్చ్ లాంటి పరిశోధనలు భవిష్యత్ ఉండకూడా పొగాకు రైతులకు సాయంచేసిన పాపాన పోలేదు. ఈ సంవత్సరం పొగాకారు దొరక్క పోవటాలూ చేశారు. రైతులు ఎకరానికి రు. 700 నెష్టోయినవారే వచ్చింది. నారుకే వెయ్యి రూపాలయిన ఉదంతాలు కూడా లేక పోలేదు. నందికిరాల పొగ తోటకి ఎకరం నారవసరం. ఈ సంవత్సరం 140 వేల హెక్టార్లలో పెంచు చేశారు. వీ నాలుగు వేల ఎకరాల నారు పెంచితే లక్షన్నర హెక్టార్లకు సరిపోయేది. పై అవాంతరాలు ప్రభుత్వ సంస్థలు నాలుగు వేల ఎకరాల నారు పెంచి విక్రయించినదీ, శ్రేష్ఠమైనదని అడిగిన రైతులకల్లా సరసమైన ధర కందించారాదు? అదే మాదిరి ప్రభుత్వ ఆధీనంలో నున్న రింగ్‌రేటి గనులనుండి అవసరమైనంత బొగ్గును అక్కడలో అందించకూడదు. దేశంలోనుండి పొగాకు కాలున్నంతే మార్కెట్‌లో బొగ్గు కేటాయింపులిచ్చిన సింగరేణి కాలరీస్ వారివెనుకనాలి? పైగా పైన పేర్కొన్న వివిధ ప్రభుత్వ సంస్థల మధ్య అనుసంధానంలేదు. నీట నుంటికీ తోడు అగ్రమార్కు వరాకరు. పది రూపాయలిస్తే ఏ ముద్ర కావాలంటే ఆ ముద్ర ఒక కట్ట గుడు, ఎన్నైనా వేస్తారు. అంటుకే ఈ సంవత్సరం పొగాకు బేళ్లు పొంకాంగ్ వేళ్లకూడ వోడల మీద మళ్లీగుంటూరు తిరిగొచ్చాయి. ఎంత అవమానం? పొగాకు రైతుల పేరుమీద దుడ్డీ లో పెట్టుకొని పై సంస్థలవన్నింటినీ ఒకే గొడుగు క్రిందికి తేవటం అవసరం.

ప్రపంచంలో పొగాకు పండే 71 దేశాల్లో యకరా దిగుబడిలో మనది 60 వ స్థానం మన యకరా దిగుబడి 333 కిలోలయితే ప్రపంచంలో యకరా దిగుబడి 607 కిలోలు. అదేమాదిరి పొగాకు ధర గూడా మనరైతు కొచ్చేది అధమాధమం. పొగాకు పండించే 48 దేశాలలో కిలో పొగాకు సగటు ధర మనదేశంలోకన్నా అధికంగానున్నది. వీటిని గురించి పైన పేర్కొన్న ప్రభుత్వ సంస్థలు ఏమి చర్యలు తైకొంటున్నాయో పైవాడికే తెలవాలి. ఏడు బహుళజాతి వాణిజ్య సంస్థలు, పొగాకు రైతులను నిలువునా దోచుకొంటున్నాయని, 1978 లో ఐక్య రాజ్యసమితి తన నివేదికలో పేర్కొన్నది. దాన్ని గూర్చి కూడ ఏలినవారు పట్టించుకున్న పాపానపోలేదు. పొగాకు రైతులకు ప్రత్యేక అలకెట్లదానికి పున్నమనే చెప్పుకొని పై సంస్థలన్నీ ఎతకుకున్నట్లు? వాటి నిర్వాకం ఏమిటి?

ఈ సంవత్సరం వాతావరణ ప్రభావం పొగాకు దిగుబడి తగ్గింది. మొత్తం దిగుబడి 80 నుండి 90 వేల టన్నుల మధ్యనే ఉండగలదని అంచనా— అయితే వాస్తవం పెరిగింది. 1980 లో పైన పారు ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడం— మన పొగాకుకు అమ్మకానికి గిరాకీ వచ్చింది. దానితో మనుకటి సరుకంతా కాడ కూడ లేకుండ ఎగుమతి అయిపోయింది. అంతేగాక 1964 నుండి అంతకన్నా స్థానంలో ప్రపంచంలో పొగాకు నిల్వ లేవుగా లేవు. దానితో యిబ్బడి ముబ్బడిగా మన పొగాకు కొనుగుమతి అర్థరాత్రిలో పడుతున్నాయి. ఇప్పటికప్పుడే 35 వేల టన్నులు కొంటామని బి ఏయిట్ రష్యావారు ఒప్పందం చేశారు. ప్రోటో కార్‌పై, మరో 40 వేల టన్నులు చైనావారు— 18 వేలటన్నులు యు. కె. వారు, బల్గేరియా, కిర్గిస్థాన్, జర్మనీ, గిల్వంటి పెక్కు దేశాల వారు నాణ్యమైన మన వర్జీనియా పొగాకుపై ఎగబడుతున్నారు. ఏతావాతా లక్ష టన్నులకుపైగా విదేశీ ఆర్డర్లున్నాయి. దేశీయ అవసరాలకు మరో 45 వేల టన్నులకు సరం. మన సిగరెట్లకు విదేశాలలో గిరాకీ ఎక్కువగా ఉంది. నవభారత్ కంపెనీ వారు గత సంవత్సరం రూ. 12 కోట్ల సిగరెట్లు ఎగుమతి చేశారు. ఈ సంవత్సరం విల్స్ స్టేకింగ్ పైజ సిగరెట్లకి రష్యా ఆర్డరిచ్చింది. అంతేగాక కనీస ఎగుమతి ధరను 20 శాతం పెంచమని పొగాకు బోర్డు సిఫార్సు చేసింది. ఆ పెంచే ధర రైతు కందేట్టుగా మూడువలపని కనీస బాధ్యత బోర్డు తీసుకోవడం, అవసరం. కనుక ఏతావాతా చెప్పొచ్చేదేమంటే— మన పొగాకుకు గిరాకీ హెచ్చింది. తమ విదేశీ ఆర్డర్లకు— సిగరెట్ తయారీకి అవసరమైన పొగాకు దొరకదని వాణిజ్య వర్గాల వారంతా ఆందోళన చెందుతున్నారు. కొద్దివారాల క్రిందటవీరంతా క్వింటాలో రూ. 1650 చొప్పున కర్ణాటకలో పొగాకు కొన్నారు. ఆ ధర ఇక్కడ కూడ పలకక తప్పదు. ఆ ధర ఏర్పాటయిన కూలీలాంగి పొగాకు పండించిన పొగాకును అమ్మ జూపవద్దని ఆంధ్రప్రదేశ్ యువలోకదళి విజ్ఞప్తి చేస్తూన్నది. ఈ లోపు బోగ్గు కనీ మరొక అవసరానికనీ పైకానికి ఇబ్బందయితే— రెండు రెక్కలూ, నూరు చెక్కులో అమ్ముకొని అవసరం తీర్చుకోవాలేగాని దొంగతనం సరుకమ్ము జూపడం, అభిలషణీయంగాదు.

ఈ సందర్భంలో ఇంకొకమాట చెప్పాలి. సిగరెట్లు కువరకయ్యే వర్జీనియా పొగాకంతా ఇక్కడ పండుతున్నా సిగరెట్లు తయారీ పరిశ్రమ ఇక్కడ నెలకొల్పారు. వో దళారీ కాలం నవ భారత్ కంపెనీవారి ప్రాంతాన సిగరెట్ పరిశ్రమ నెలకొల్పడానికి అనుమతి కావాలంటే, హైదరాబాద్‌లో నయితేగాని అనుమతివ్వనన్నారు దొరతనం దానిలో అది కొట్టి భాగ్య పూరానికి దర్శి పోయింది. పొగాకు పండే ప్రాంతానికి దూరంగా ఇతరేతర ప్రదేశాల్లో సిగరెట్ల ఫ్యాక్టరీ లుండడంలో ప్రభుత్వ నిధి, పరిశ్రమికి చేత్తలదీ కొంత స్వార్థంకలిగివుంది. దీనిలో వచ్చేలాభం వివరాలు పొగాకు రైతుల కనవసరం గనుక ఉండాలని— ఇలా వర్గాలవారి దురాలోచన దూరాలోచనతో— పొగాకు రైతాంగం— పిప్పారగా ఈ పంట పండే గుంటూరు, ప్రకాశం జిల్లాలలో సిగరెట్ ఫ్యాక్టరీల స్థాపనపై పోరాడి, ఒకవేళ గుత్త పెట్టుబడిదారీ వర్గానికి ముందుకు రాకపోతే, ప్రభుత్వ రంగంలోనైనా స్థాపించాలి సిగరెట్ తయారు చేయడం, ప్రభుత్వానికి అలవి మాలిన పనికాదుగాక కాదు. మనవాళ్లు రాకెట్లుతయారుచేస్తున్నారు. సిగరెట్లు తయారీ కువరమైన సాంకేతిక పరిజ్ఞానం మన కపరంగానున్నది. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, ఈ లక్ష్య సాధనకై మనం కృషి చేయవలసిన అవసరం ఉన్నది.

చివరిగా మరోమాట కూడా చెప్పాలి. పొగాకు ద్వారా ఏటా ప్రభుత్వానికందే రూ. 700 కోట్లనుకలిపేదేమంటే— రూ. 70 కొట్లతో ఒక "పథకం" నిర్వహించేం. దానితో ఎన్. టి. పి. గాని లేక పొగాకు బోర్డుగాని లేక మార్కెట్ సెస్‌గాని ఏదో ఒక ప్రభుత్వ ఏజెన్సీ రంగంలో వుండి రైతుల నుండి నేరుగా పొగాకును పైపేటు వ్యాపారస్థులతో పోటీపడి కొనడంద్వారా దోపిడికి గురవుతున్న పొగాకు రైతులను ప్రభుత్వం కాపాడాలి. ఇదేపట్టించుకొనకుండా వారి మానాన వారిని వదిలేస్తే పొగాకును కూడా రైతులు పండించకుండా వదలివేసే ప్రమాదం వున్నది. అందువల్లనే 1975 లో 2 లక్షల 2 వేల హెక్టార్లలో పొగాకు పండించిన మన రైతులు సంవత్సరం కేవలం లక్ష నలభైవేల హెక్టార్లలో [అంటే మూడింట రెండొంతులు వేలలో] మాత్రమే పొగాకు నాటడం జరిగింది. ఏలినవారు పట్టించుకోకపోతే ఉపేక్ష వహిస్తే ఉపేంటంకా ఇంకా లగ్గిపోయి, దేశానికొచ్చే విలువైన సదేశీ మారక ద్రవ్యాన్ని, ప్రభుత్వ కొక్కపోనికి కోల్పోతుంది. కనుక నికరమైన ప్రభుత్వ ఆర్థిక వనరులను విలువైన విదేశీ మారకాన్ని సమకూర్చుకొంగా అందించే "బంగారు గుడ్డు బాతు" వంటి పొగాకుపంట పట్ల ఉదాసీనత వహించి నాశనం గావించడం కేవలం అధికారులోవున్న వారిలో లోపించిన విజ్ఞతకు సంకేతంగా యువ లోకదళి భావిస్తున్నది.

— డా. యలమంచిలి శివాజీ

రైతుల బాధ

అయ్యా, నాగార్జునసాగర్ కుడికాలువ రైతులు నీటి కొరతతో బాధపడుతున్నారు. పూర్వం తచ్చేనీరు ఇప్పుడు లేనటంలేదు.

కాలువపైని పి. డబ్ల్యు. డి. వి. శాఖల, వారు అజమాయిషీ చేస్తున్నారు. కాని రైతుల బాధతగ్గటం లేదు.

బొడ్డపాటి పేర్లేడ్, అగ్రికల్చరల్ కన్సల్టెంట్, రెంటచింతల.

రచనదారుల బాధలు

అయ్యా, వృత్తిపత్ర పించను పక్రమంగా అందటంలేదు. పించనుదారులు చాలా బాధలకి గురి అవుతున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

కనుమూరి సీనురత్నం, పేదలవుటపల్లి, గన్నవరం తాలూకా (కృష్ణా)

కరణం మునసబీలు

అయ్యా, గ్రామకరణం, మునసబులు తగిన వేతనాలు లేక బాధపడుతున్నారు.

జనంవారికి తగిన గౌరవంతో మాడటం లేదు.

ఈ ఉద్యోగాలని రద్దుచేసి ప్రతి గ్రామానికి గుమాస్తాలని నియమించకూడదా? అడిగేలేదు.

ఇంతకు తక్కువ జీతాలకు ఎవరు పనులు చేరి ఉంటారు!

రిటయిరయిన గ్రామోద్యోగులకి ప్రభుత్వంవారు నెలకి రు. 100 చొప్పున పెన్షనుకు చెయ్యాలి. ఉద్యోగి మరణం తరువాత ఆయన భార్యకి అదే పెన్షను చెయ్యాలి.

వీరులపాటి లక్ష్మీ నరసింహం, పోస్టు ఎర్రగుంట్ల దర్శి (ప్రకాశం)

సాంకేతిక పరీక్షలు

అయ్యా, సాంకేతిక పరీక్షలు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం డిసెంబరులో జరగాలి. కాని సక్రమంగా జరగక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

జరిగిన పరీక్షల ఫలితాలు కూడా ఆలస్యంగా వెలువడుతున్నాయి.

తీరా కృతార్థులయినవారు మార్కుల కోసం నలుగు కట్టి రాస్తే సమాధానాలు మరీ ఆలస్యంగా వస్తున్నాయి.

ప్రశ్నాపత్రాలు ఇంగ్లీషులోనే ఉండటం వలన కొందరు విద్యార్థులు కష్టపడుతున్నారు.

జి. బాబు, అర్జీస్టు, 21-140 యింబు వీధి, అనంతపురం.

హిందూపురంలో ....

అయ్యా, హిందూపురంలో బస్ ప్రయాణీకులు విశ్రాంతి తీసుకొనటానికి వసతి లేక బాధపడుతున్నారు. ఈ పూరిలో అడ్డ ఇళ్లు దొరకడం కూడ కష్టమే.

ఎస్. విజయ, శ్రీ వసవీ కుమార్ గారి సత్రంణి, కేర్ ఎస్. డి. ఓ. ఎస్. కాలేజి గ్రంథాలయం, హిందూపురం—515202

పెరిగిపోతున్న దారి దోపిడీలు

అయ్యా, కర్నూలు జిల్లా ఒంగలూరు తాలూకా పొట్టు ప్రక్కన ప్రాంతాలలో దారి దోపిడీలు విపరీతంగా జరుగుతున్నవి.

సహజంగా నిలుగోడు రోడ్డుపై అనేక దారి దోపిడీలు జరుగుతున్నాయి. హత్యలు కూడా ఆపి దొంగతనాలు చేస్తున్నారు. ప్రజలు వేరే పల్లెలకు పోవటానికి చాలా కష్టముగా ఉన్నది. ప్రజలు పొలాలకు వెళ్లటం కూడా భయంగా ఉంది. పట్టపగలు ఆత్మకూరులో అనేక దోపిడీలు చేస్తున్నారు.

బి. నిజాముద్దీన్, ఉస్మానియా కళాశాల, కర్నూలు —518 001.

"వైద్య విజ్ఞాన ప్రదర్శన"

అయ్యా, కర్నూలు వైద్య కళాశాల రజతోత్సవ సంవత్సరమునకు పురస్కరించుకుని యిటీవల కర్నూలు వైద్య కళాశాలలో యే ఆసుపత్రి బృందంచే "వైద్య విజ్ఞాన ప్రదర్శనము" నిర్వహింపచేయబడినది.

ఇది ఈ కళాశాల ఆవరణములో జరిగిన ఐదవ ప్రదర్శన. దీనిని గురించి గొప్పగా ప్రచారం చేశారు. కాని దీనిని చూచిన ప్రజలు చాలా నిరాశ చెందారు. ప్రదర్శనా సామగ్రులలో చాలాభాగం అంగ్లములో వ్రాయబడిన పటములే. వీటిని గురించి వైద్య విద్యార్థులు చక్కగా వివరించలేకపోయారు. సమాజంగా అది నిరుత్సాహకరమైన ప్రదర్శనగా నిరుత్సాహపరిచింది. ప్రదర్శనలోని 34 విభాగాలలో "వైద్య వ్యాయశాస్త్ర విభాగం" చాలా ఆసక్తికరంగా ఉంది. రోగి పరిచారక వారియు సామాజిక వైద్య విభాగంలో [దీని. పి. ఎం. డిపార్టుమెంట్] తక్కువ సమయానుకూలమైన విజ్ఞానదాయకంగా ఉండినది. "పార్శ్వకాలజీ" విభాగంలో అవుపధమూల కిన్ని అలంకరిచటకు ప్రదర్శనాశక్తనివ్వబడింది.

అంతేగాక ఎంతో శ్రమకోర్చి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసిన కర్నూలు వైద్యకళాశాల, ఆసుపత్రి బృందానికి సాధ్యమయ్యేలా ధన్యవాదాలు. పిల్లల్లన్న వైద్య విద్యార్థులకు వా ప్రత్యేక అభినందనలు.

కె. విజయలక్ష్మి, బి. యస్సీ., [ద్వితీయ] కె. ఎ. ఆర్. మహిళా కళాశాల, కర్నూలు.

"పేదల విజ్ఞాన ప్రదర్శన"

అయ్యా, కర్నూలు వైద్య కళాశాల రజతోత్సవ సంవత్సరమునకు పురస్కరించుకుని యిటీవల కర్నూలు వైద్య కళాశాలలో ఆసుపత్రి బృందంచే "వైద్య విజ్ఞాన ప్రదర్శనము" నిర్వహింపచేయబడినది.

ఇది ఈ కళాశాల ఆవరణములో జరిగిన ఐదవ ప్రదర్శన. దీనిని గురించి గొప్పగా ప్రచారం చేశారు. కాని దీనిని చూచిన ప్రజలు చాలా నిరాశ చెందారు. ప్రదర్శనా సామగ్రులలో చాలాభాగం ఆంగ్లములో వ్రాయబడిన పటములే. వీటిని గురించి వైద్య విద్యార్థులు చక్కగా వివరించలేకపోయారు. సమాజంగా అది నిరుత్సాహపరిచింది. ప్రదర్శనలోని 34 విభాగాలలో "వైద్య వ్యాయశాస్త్ర విభాగం" చాలా ఆసక్తికరంగా ఉంది. రోగి పరిచారక వారియు సామాజిక వైద్య విభాగంలో [దీని. పి. ఎం. డిపార్టుమెంట్] తక్కువ సమయానుకూలమైన విజ్ఞానదాయకంగా ఉండినది. "పార్శ్వకాలజీ" విభాగంలో అవుపధమూలకిన్ని అలంకరిచటకు ప్రదర్శనాశక్తనివ్వబడింది.

అంతేగాక ఎంతో శ్రమకోర్చి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసిన కర్నూలు వైద్యకళాశాల, ఆసుపత్రి బృందానికి సాధ్యమయ్యేలా ధన్యవాదాలు. పిల్లల్లన్న వైద్య విద్యార్థులకు వా ప్రత్యేక అభినందనలు.

కె. విజయలక్ష్మి, బి. యస్సీ., [ద్వితీయ] కె. ఎ. ఆర్. మహిళా కళాశాల, కర్నూలు.



ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధమే: కరుణాకరన్

కొచికోడ్, ఫిబ్రవరి 16: ఏ సమయంలో ఎన్నికలు వచ్చినాసరే ఎదుర్కొనడానికి కేరళ అధికార పక్షమైన యు.డి.ఎఫ్. సిద్ధంగానే ఉన్నదని రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ కరుణాకరన్ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

తన ప్రభుత్వానికి మెజారిటీ కలదని, తనకు మెజారిటీ లేదని రుజువు చేయడానికి ప్రతిపక్షానికి ఎంతో అవకాశం ఇస్తబడిందని ఆయన తెలిపారు.

స్పీకర్ కాస్టింగ్ వోటు చేయడం వింత కాదని, రాజ్యాంగ పరమైన బాధ్యతను ఆయన నిర్వర్తించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర మహాసభలో ముఖ్య మంత్రి పనగిస్తూ పై విధంగా చెప్పారు. ఈ పార్టీ యు.డి.ఎఫ్.లో భాగస్వామిగా ఉంది. ఈ పార్టీ కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని శ్రీ కర

[నిన్నటి సంచిక తరువాయి]

45

పార్వతి పుసిరికాయలు, కంచిలెమ్మటున్న దొండపీగలకు దొండపళ్ళు కోసుకు తింటూ, దూరంగావున్న పంట బోదెలో నీళ్ళు తాగి వస్తూ, ఆ పాడుపడిన బరగళాలో ఎవరికీ కనిపించక ఏనాటికైనా రంగడీ! కలుసుకోలేకపోతానా అన్న తీవ్ర ఆంతరాంతరాళంలో మినుకు మినుకుమంటే కొడిగట్టిన దీపం కొన వూపిరితో వెలిగినట్టు నెలరోజులు గడిపింది.

వూళ్లో తన సరగతి కాస్త మాటుమణిగిందనుకోగానే ఇంక అక్కడ నిలవ లేకపోయింది. ఆ రాత్రి మఠం దగ్గరకొచ్చి తనిష్టం వచ్చినట్టు మఠంచుట్టూ, అమ్మక్కుమ్మగారి దొడ్లోను తిరిగి పావిటోవున్న గొడ్ల దగ్గరకెళ్లి ఆప్యాయతతో వెన్నులు నిమిరింది. అవ్వీ పోగా మిగిలిన వక్కగానొక్క పడ్డదూడ పార్వతిని వాసనచూసి, గుర్తుపట్టి పడుకున్నదల్లా చటుక్కున లేచి నాలుకతో పార్వతి చేతుల్ని నాకుతూ దాని ఆప్యాయతను తెలుపుకుంది. పార్వతి తన చేత్తో గడ్డి తినిపించగా ఎంతో ఆత్రంతో తిన్నది. రంగడుండగా ఆ పడ్డదూడకు "అమ్మదో ముద్ద, నాన్నదో ముద్ద" అంటూ చెరో పట్టెడూ అందిస్తూ వకరి తరువాత వకరుగా దానికి తినిపించేవారు. అంతటి ఆప్యాయంగా చూసుకోబట్టే తల్లీ, తండ్రుల్ని పోగొట్టుకున్న బిడ్డల్లా వారిద్దరికోసం అలమటించి అలమటించి ప్రాణాలు వదిలాయి.

తెల్లవారుఝాము అయినందున ఎవరైనా లేస్తారేమోనని పార్వతి అరటి తోట్లోకెళ్లి దాక్కుంది. అది చూసిన పడ్డదూడ "అంబా" అని అరవటం మొదలు పెట్టింది.

వున్నట్లుండి తెల్లవారేసరికి పడ్డదూడలా అరవడం చూసేసరికి కృష్ణ మూర్తిగారికి, ఆయన భార్యకు కూడ ఏమీ అంతుపట్టలేదు.

ఉదయం ఎనిమిదయ్యేవరకూ ఆ పడ్డదూడ అలా అరుస్తూనేవుంది. దాని అరుపులు తోట్లోవున్న పార్వతికి వినపడుతూనే వున్నాయి. దాని ప్రతి అరుపూ పార్వతి గుండెలమీద సమ్మెటపోటులా తగులుతుంటే బిడ్డకోసం అలమటించే తల్లిలా ఇంకా అక్కడ నిలవలేకపోయింది. అందుకే ఆలోచించుకుని మాశిమ్మ గారు వక్కతే ఇంట్లోవున్న సమయంచూసి ఎవరూ చూడకుండా వరుగునవెళ్లి ఆమె పాదాలమీదవాలి ఏడుస్తూ "అమ్మా! ఎలాగైనా నన్ను మీరే కాపాడా"లని వేడుకుంది.

అప్పుడు పార్వతి ఆకారం ఎలా వుందంటే తలకు నూనెలేక రాగివర్ణం దాల్చిన చింపిరిజుట్టుతోను, లోతుకుపోయిన కళ్లతోను, పీక్కుపోయిన ముఖం తోను, ఒంట్లో శక్తన్నదిలేక, ఎముకల గూడులావున్న శరీరంతోను, స్నానం లేనందున మాసిన బట్టలతోను దిక్కూ, మొక్కూలేని ఓ బిచ్చగత్తెలావుంది.

అమాంతం అలా వచ్చి కాళ్లమీద పడిన మనిషిని చూసి మాశిమ్మగారు అమితమైన ఆశ్చర్యంలో మునిగితేలుతూ "ఏయ్! నీవరు నువు? లే లెగూ!" అని బలవంతంగా పైకిలేపింది. పార్వతి దీనమైన వదనంతో కళ్ళనిండుగా నీరు నిండగా "నేనమ్మా! మీ పార్వతిని. కసాయివాళ్ళ చేతిలో నుండి చావుతప్పించుకుని బయటపడి మిమ్మల్ని వెదుక్కుంటూ వచ్చానమ్మా!" అంది.

ఆ మాటవిన్న అవిడ కళ్లు పెద్దగాచేసి ఆ మనిషిని చూసింది. నిండు యివనంతో, అందంగా మిసమిసలాడుతూ తన చేతిక్రింద పెరిగిన పార్వతి వచ్చిపోయింది, ఇక లేదు. అని మనసుకు సమాధానం చెప్పుకుని మరిచిపోగలుగు తున్న సమయాన, ఇప్పుడే స్మశానంలో నుండి లేచివచ్చినట్టున్న ఆ అస్థిపంజరం లాంటి మనిషినిచూసి ఆకారం మారినా ముఖంలో పోలికలు స్పష్టంగా కనపడు తుంటే తనుకోని వింతను గాంచినట్టు "ఒసే పార్వతీ! నువ్వు! నువ్వు! నువ్వు చచ్చిపోలేదూ?" అన్న మాటలు అప్రయత్నంగా అవిడ నోటి నుండి వెలు వడ్డాయి.

పార్వతి అశుధారలు నపించే కళతో "లేదన్నట్టు" దీనంగా చూస్తుంటే ఆ దూపుకు నిలువునా కదిలిపోయిన మాశిమ్మగారు చప్పున పార్వతిని లేపి పొదివి పట్టుకుని ఒడిలోకి తీసుకుని "అమ్మా పార్వతి! నువ్వు బతికేవున్నానా? తల్లీ, తొగున్నావా? నువ్వు చచ్చిపోయావని చెప్పే ఎంతగా కుమిలిపోయానో ఏమని చెప్పనే తల్లీ? నువ్వు నా ఆయుషు కూడా పోసుకుని నిండా నూరేళ్ళు బతకవే తల్లీ! చల్లగా బతుకు" అని ఆప్యాయంగా వెన్ను నిమిరి "ఇన్నాళ్లు ఎక్క డున్నావు? ఎట్టా వున్నావు?" అని అడిగింది ముఖమంతా పార్వతి దొరికిందన్న సంతోషపు వెల్లివిరుస్తుండగా.

పార్వతి దుఃఖాన్ని దిగమింగుకుని మెల్లగా జరిగిన సంగతంతా వివరించి "అమ్మమ్మగారండీ! మీరు నాపిద దయతలచి ఆశ్రయంఇస్తే మీకు సేవచేసు కుంటూ ఈ మఠంకాడ పడివుంటాను. లేదరాలే అందరి దృష్టిలోనూ చచ్చిన దానికిందే లెక్క కనుక గండికోట్లో దూకి ప్రాణం విడుస్తానే" దీనాతిదీనంగా వేడుకుంది.

[ఇంకావుంది.]



★ వరకట్నం : ఆడపిల్లల జీవితాలతో చెలగాటం ఆడే రాక్షసి.

★ వర్ణాంతర వివాహాలు : కుల, మత, గొప్ప, పేదరికం జీవాలనులా పుట్టడానికి ఒకే ఒక్క సాధనం.

★ ప్రేమవివాహాలు: నిజమైన ప్రేమను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.

★ నేటి రాజకీయాలు : పెచ్చరిల్లిన దోపిడి వ్యవస్థకు తరిగిపోతున్న జీవన ప్రమాణాలు మచ్చుతునక.

★ నేటి చెలులు : సామాన్యుడితో చెలగాటం.

★ నేటి విద్య : కడుపునిండా తిండి పెట్టలేక పోతుంది.

★ వరకట్నం : సమాజాన్ని పట్టికొన్ని తరాలుగా పీడిస్తున్న అతిభయంకర వ్రణ అంటువ్యాధి.

• వర్ణాంతర వివాహాలు : కుల, మత భేదములు అనిపించేదానికిమాత్రమే వర్ణాంతర వివాహాలు.

★ ప్రేమవివాహాలు: వివాహమనుంటున్న తర్వాత కూడ ప్రేమ వుండే కలతలు లేకపోతే ప్రేమ వివాహాలే నయం.

★ నేటి సినిమాలు : యువస్త్రీపురుషులకు భిన్నంగా ఆశలు, కోర్కెలతో రగిలించి పోయేలా వున్నాయి.

★ నేటి నాయకులు : అకాశాన్ని అంటు కొని నీచ ప్రజలను చూచి పోజన చేయుచున్నవి.

★ నేటి విద్య : ఎంత చదువు చదివినా ఇంగ్లీషులో లెటరు వ్రాయటం రాని విద్య వ్యర్థం.

వై. రాజు, నిజామాబాద్.

మీ జాతకాలు

★ వరకట్నం : ఆడపిల్లల జీవితాలతో చెలగాటం ఆడే రాక్షసి.

★ వర్ణాంతర వివాహాలు : కుల, మత, గొప్ప, పేదరికం జీవాలనులా పుట్టడానికి ఒకే ఒక్క సాధనం.

★ ప్రేమవివాహాలు: నిజమైన ప్రేమను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.

★ నేటి రాజకీయాలు : పెచ్చరిల్లిన దోపిడి వ్యవస్థకు తరిగిపోతున్న జీవన ప్రమాణాలు మచ్చుతునక.

★ నేటి చెలులు : సామాన్యుడితో చెలగాటం.

★ నేటి విద్య : కడుపునిండా తిండి పెట్టలేక పోతుంది.

జి. వసంతరావు, హైదరాబాద్.

కిష్కింధకాండ

యామిజోల పద్మనాభస్వామి

60వ సర్గ

ఋషిస్తు దృష్ట్వా మాం ప్రీతః
ప్రవిష్టశ్చ శ్రమంపునః
ముహూర్తమా త్రాన్నిష్క్రమ్య
తతః కార్య మపృచ్ఛత 17

నన్నుచూసి సంతోషించి ఆశ్రమములోకి వెళ్ళి కొంతసేపటికి తిరిగివచ్చి ఏమి సమాచారం? అని అడిగాడు.

సామ్యవైక్యతాం దృష్ట్వా
రోమ్యాంతే నావగమ్యతే
అగ్నిదగ్ధా విమోపేతా
త్వత్కృతేన వ్రణితా తవ 18

ఏమోయీ! నీరెక్కలు కాలిపోయి శరీర మంతా పుండ్లై ఏమిటో వికలంగా కనిపిస్తున్నావు ఏమికారణం?

గృధ్రదోహ్యో దృష్టపూర్వోమే
మాతగశ్చ సమోజవే
గృధ్రాధారం చైవరాజానా
భ్రాతరౌ కామరూపిణౌ 19

నేను రెండు గ్రద్దలను అప్పుడప్పుడు ఇక్కడ చూస్తున్నాను. సామాన్యమైన గద్దలుకావవి. కామరూపాలు. గ్రద్దలకు రాజులు వేగానికి వాయువులు. అన్నా తమ్ముడున్న

జ్యేష్ఠోగృధ్రత్వంతు సంపాతే!
జటాయురనుజస్తవ
మానుషం రూపమాస్థాయ
గృహ్ణీతాం చరణౌమమ 20

నువ్వుపెద్ద. నీపేరు సంపాతి కదూ! నీతమ్ముడిపేరు జటాయువు. మానవ రూపాలుధరించి నా పాదాలకు మ్రొక్కి వెళ్ళుతూ ఉంటారు.

కిం తే వ్యాధి సముత్థానం
పక్షయోః పతనేకథం
దండోవాయం కృతః కేన
సర్వమాఖ్యాహి పృచ్ఛతః 21

నీకు ఏదేనా అబ్బుచేసిందా? నీరెక్కలెం దుకు ఇలాగు కాలి మొరికెల్లైపోయాయి. లేక ఎవడేనా ఇలాటిశిక్ష విధించాడా నీకు. ఏమిటో ఆ సమాచారం అంతాచెప్పు— అని అన్నాడు.

ఇది. 60 — సర్గ

(సశేషం)

చిత్ర సమీక్ష

ఏదిధర్మం? ఏదిన్యాయం?

పశ్చిమజర్మనీలో ఈ మధ్య కొందరు గృహిణులు వో కొత్తరకం ఉద్యమం ప్రారంభించారు. అదేమిటంటే తమకు లంచ్చం లేకుండ తమ భర్తలు తమను అనుభవిం చడానికి వీలులేదు. తమకు లంచ్చం లేకుండ ఆ పనిచేస్తే అది రేప్ క్రిందకు వస్తుంది అని. అలా చేసే భర్తలను శిక్షించడానికి చట్టం చేయాలని వారు వాదిస్తున్నారు. పెళ్ళయినవారి సంగతే ఇలా ఉంటే కావాలం ధులైన వనితల పైశాచిక కృత్యాలకు గురిఅయే పెళ్ళికాని పిల్లల పరిస్థితి ఏమిటి? నోటిదొంతుల్లో, పరువు ప్రతిష్టలకు ప్రాధాన్యం ఉన్న భారతదేశంలో ఇలాటి పరిణామాలు ఏమిటి? తమను మానభంగాలు చేసిన దుర్మార్గుడిని శిక్షించవలసిందిపోయి ఆడపిల్లయినా తెగ్గక్రిందే తేలు కొర్టుకు వచ్చి నిలబడాలా? చెడితే ఆ పిల్ల పేరు, ఆ పిల్ల కుటుంబం పేరుపరువుకేకదా? ఒకవేళ తెగ్గక్రిందే తేలు కొర్టుకు వెళ్లినా న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఏమిటి? సత్యభామ వంటి రంగనాయకమ్మ చిత్రం "ఏదిధర్మం? ఏదిన్యాయం?" కథ ఈ సమస్యలతోనే సాగుతుంది. మానభంగాల్లో కేసుల విషయంలో నమకూరిన పరిస్థితి గురించి ప్రేక్షకులను ఈ కథ ఆలోచింప చేస్తుంది. చిత్రంలో ఒక చోట ప్రాసిక్యూషన్ లాయర్ షావుకారుజానకి చేత ఒక మాట అనిపిస్తారు రేప్ కేసులో ఆడపిల్ల కోర్టుకు ఎక్కడమంటేమరోసారి కర్టులో ఆ పని జరిగినట్లేనని — ఇంక మాట కూడ అనిపిస్తారు. "ఎవరకు తాళి కట్టిన భర్త అయినాసరే ఆడదానికి ఇష్టం లేకుండా చేయి వేయడమైనా భయపడే టట్లు చేయాలి అని. అయితే ఇలాంటిది చట్టం వల్ల మాత్రమే సాధ్యం అవుతుందా సందేహం వస్తుంది. ఈ చిత్రంలోని కథానాయకి భారతిగా సంధ్య యువకు డైన రాజేష్ దాసవత్వానికి గురి అవుతుంది. కర్టుకు వెడుతుంది. కోర్టులో న్యాయం జరగదు మళ్లీ కొన్నిళ్లకు అదే చిన్నారి చెల్లెలు భరణిరాణికి కూడా అదే గతి పడుతుంది. ఇదివరలో చట్టానికి ప్రాధాన్యత యిచ్చిన భారతి ఈసారి తానెట్టాన్ని చేతిలోకి తీసికొంటుంది. కర్టుకులోంగి పోయి "బలి పశువులుగావారినతాలు ఈ సమాజంలో దోషులుగా బ్రతకలేము అని లోతిస్తుంది.

మనతోబాటు మన పరిసరాల్లో ఎన్నో జంతువులు, పురుగులు, కీటకాలు చరిస్తూ ఉంటాయి.

"ఘ్రా"

ఇది ఆహారం తినాలి. తన బరువుకు సమానమయిన బరువుగల ఆహారాన్ని తింటుంది. మూడు గంటల్లో తిన్న ఆహారమంతా పూర్తిగా జీర్ణమయి

పోతుంది. ఘ్రాకు ఆహారం దొరక్క పోతే ఇరవై గంటలు మాత్రం బతికి ఉంటుంది. తరువాత చచ్చిపోతుంది. ఘ్రా ఎంతో చురుకైనజంతువు దీనికి ముసలితనం కూడా అంతచురుగా వచ్చే ఉంటుంది. ప్రతి మూడు గంటలకు సుంది సంవత్సరం లేదా ఒకటిన్నర సంవత్సరంకన్నా ఎక్కువగా జీవించదు ఘ్రా.

ఘ్రాకు కళ్లు ఉన్నా కనబడవు. అయితే ఎక్కువతిండియావ గల ఇది తిండి సంపాదించుకునే విధానం చిత్రంగా ఉంటుంది. బొరియలోంచి వెలుపలకు వచ్చి ముట్టెనుపైకెత్తి నలువైపులా త్రిప్పుతుంది. వాసనను బట్టి ఏదిక్కులో ఆహారంఉందో గ్రహిస్తుంది. గురి పెట్టి తుపాకీ పేల్చినట్లుగా ఆహారం మీదకు అమాంతంగా దుముకుతుంది. సాధారణంగా సీతాకోక చిలుకలు, మిడతలు, జెర్రెలు మొదలైన వాటిని తింటుంది. తనపైజుకు రెట్టింపుపైజు ఉన్న జంతువులను కూడా ఇది తినేస్తుంది. దీనికి కమ్మగా వాసనవేసే దేన్నయినా తినేస్తుంది. ఇది ఆహారం ఎంతో స్వీడుగా తింటుంది.

ఒకసారి ఒక తమాషా జరిగింది. ఒక వ్యక్తి ఘ్రాను పట్టుకున్నాడు. కూడా బోనులో తెల్ల ఎలుక ఉంది. పట్టుకున్న ఘ్రాను తెల్ల ఎలుకతో బాటు బోనులో ఉంచాడు. బజారుకెళ్లి ఘ్రాను ఉంచేదుకు మరొకబోను తీసుకువచ్చాడు తీరా చూస్తే బోనులో ఎలుకలేదు. రక్తపు మరకలు, తెల్లని వెంట్రుకలు ఉన్నాయి. ఎలుకచర్మాన్ని, ఎముకల్ని, కండరాల్ని కూడా పూర్తిగా తినేసింది ఘ్రా.

మరోకవిశేషం జరిగింది ఇంకొక సందర్భంలో. ఒక బోనులో రెండు ఘ్రా పిల్లలను ఉంచాడు. తెల్లవారేసరికి ఒకటే ఘ్రా ఉంది. దీని ఆకలి బంధువుల నైనగదు.

ఘ్రా పిల్లల్ని కంటుంది. ఇవి తేనె టీగలపైజులో ఉంటాయి. కొంచెం పెరిగేవరకూ పాలిచ్చి పెంచుతుంది. తరువాత గెంటేస్తుంది. ఆకలి ఎక్కువైతే తినేస్తుంది, చుంచులకు ఆత్మరక్షణ వాటి దుర్వాసన. అదేవిధంగా ఘ్రాకు ఆత్మరక్షణ దానికిగల ఒక గ్రంధి. ఇందులో దుర్వాసన చాలా హెచ్చుగా ఉంటుంది. ఈ దుర్వాసన మూలంగా చాలా జంతువులు దీని జోలికిరావు. కాని గుడ్లగూబ, అడవిపిల్లులా మాత్రం ఘ్రా దొరికితే తినేస్తాయి.

ఘ్రాకు విషపుగంధి ఉంది. ఇది దేనినైనా కరిస్తే గ్రంధిలోని విషం దాని శరీరంలోకి ఎక్కుతుంది. ఈవిషం వల్ల మెదడు మొద్దుబారి ఊపిరిసలుపక ప్రాణాపాయం సంభవిస్తుంది.

—సి. వి. సర్వేశ్వరశర్మ.

వ్యవసాయ పరిశోధనాఫలితం రైతుకు చేరడం అవసరం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 16 : వ్యవసాయ దేశమైన భారతదేశంలో అనేకరంగాలలో పరిశోధనలు జరుపుతూ అభివృద్ధి చెందుతున్నప్పటికి వ్యవసాయ రంగములో సాధించిన పరిశోధనా ఫలితములు మారు మూల గ్రామాల రైతులకు చేరటం లేదని, ఆ కారణంగా రైతు సాధించవలసిన ఉత్పత్తిని సాధించలేకపోతున్నాడని, ఇక్కడకు సమీప గ్రామమైన వెంకట్రామన్నగూడెంలోని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము పుగాకుపరిశోధన పరియు విత్తనాభివృద్ధి క్షేత్రములో జరిగిన రైతు దినోత్సవ సభకు అధ్యక్షత వహించిన మార్టేరు వరి పరిశోధన క్షేత్రము శాస్త్రవేత్త శ్రీ జి. మధుసూదనరావు చెప్పారు.

ప్రతి సంవత్సరం రైతు దినోత్సవము జరిపి, పరిశోధనా ఫలితములను రైతు అనుభవములను జోడించి, పెరుగుతున్న జనాభా దృష్ట్యా అధికోత్పత్తిని సాధించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. ఎరువులు, పురుగుమందుల శాస్త్రీయ పద్ధతిలో వాడే విధానము రైతులు అవగాహన చేసుకోవాలని, శాస్త్రీయ పద్ధతులను అవలంబించి ఉండ్రాజవరం ప్రాంతంలో ఎకరాకు 8 క్వింటాల్స్ మినుములను పండించుతున్నారని శ్రీ మధుసూదనరావు తెలియజేశారు.

వ్యవసాయ క్షేత్రములు గ్రాన్ మిష్ట్ శ్రీ ఎం. జగేశ్వరరెడ్డి స్వాగతం చెబుతూ వివిధ పరిశోధన ఫలితములను ఉపయోగించి, దిగుబడితోపాటు నాణ్యమైన పుగాకును ఉత్పత్తి చేయవచ్చునని రాజశేఖరం అన్నారు. తక్కువ పెట్టుబడితో ఉత్పత్తి చేయవని చెప్పారు. తక్కువ పెట్టుబడితో ప్రణాళికద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చునని ఆయన అన్నారు. పెట్ట ప్రాంతాలయిన కొవ్వూరు, తాడేపల్లిగూడెం, చింతలపూడి, తాలూకాల్లో సెప్టెంబర్‌లో నాటు పుగాకు తోటలు నాటితేఅధిక దిగుబడితో నాణ్యమైన పుగాకును ఉత్పత్తి చేయవచ్చునని రాజశేఖరం అన్నారు.

చట్టంలో నిలవలను ప్రదర్శిస్తూ ఈ చిత్రంలో భారతిగా వహించిన, ఆమె చెల్లెలు భరణిగా దేవీ మనోహర్ నటించారు. రాజేష్‌గా భానుచందర్, భారతి ప్రియుడుగా రాజారాణించారు. ప్రొడక్షన్ లాయర్ గా షావుకారు జానకి డిఫెన్స్ లాయరుగా జగ్గయ్య వాదోపవాదాలు ప్రేక్షకులు చేత కరతాళధ్వనులు చేయిస్తారు. చివరి సీనులో భరణి వాంగ్మూలం కనులను చెమరింపజేస్తుంది. కృష్ణ సోదరుడు బాబు డైరెక్టు చేసిన ఈ చిత్రానికి సుమన్ పూడి వ్రాసిన మాటలు మంచి పాడిగా ఉన్నాయి. కె. వి. మహాదేవ్ సంగీతం, భాస్కరరావు ఫొటోగ్రఫీ సమకూర్చారు. సత్యనారాయణ, సూర్యనారాయణ నిర్మించిన ఈ చిత్రాన్ని లక్ష్మీపిక్చర్స్ వారు విడుదల చేశారు.

— వి. ఆర్.

'స్టెరిలైజ్డ్' విడుదల

విజయవాడ, ఫిబ్రవరి 16 : సెలెంట్ ఫార్మా ఎంటర్ ప్రయిజెస్ వారు గ్రూప్ రేడియేషన్ పద్ధతిన దేశంలో తొలిసారిగా ఉత్పత్తిసాధించిన "స్టెరిలైజ్డ్" సర్జికల్ డ్రెస్సింగ్సు గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి డి. వై. ఎస్. రాజశేఖరరెడ్డి సోమవారంనాడు విడుదల చేశారు. భారీ ఎత్తున ఉత్పత్తి చేసి ధరలు సరిగ్గా అందుబాటులో ఉండేట్లు చూడాలని మంత్రి హితవు చెప్పారు.

డ్రగ్స్ కంట్రోలు డైరెక్టరు శ్రీ పి. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

వైద్య ఆరోగ్య సర్వీసుల డైరెక్టరు డి. వి. ఆర్. రెడ్డి స్టెరిలైజ్డ్ వైద్యుల తరఫున ప్రముఖత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డి. కమలాదేవి వ్యాపారుల తరఫున శ్రీ జి. శ్రీనివాసరావులు తొలి ప్రతులను అందచేశారు.

శ్రీ ఎస్. కృష్ణమూర్తి స్వాగతోపన్యాసకులు. శ్రీ డి. శంకరరావు సభాధ్యక్షుడిని శ్రీ కె. వి. ఎల్. రావు ముఖ్య అతిథిని శ్రీ ఎం. వి. శివరావు, డా. రెడ్డిని పరిచయాలు చేశారు.

సంస్థ అధిపతి శ్రీ ఎస్. శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. (కం.)

మా ఊరినుండి

(ఈ క్రింది మా వూరి సమస్య పంపిన వారందరికీ ఒకనెల రోజుల పాటు 'ఆంధ్రపత్రిక' పంపుతాము. కాకర్యాన్నిబట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈసమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.)

ఇంగుర్తి

మాఊరిలో నల్లాలు ఉన్నాయి కానీనీరు రాదు. ఇక్కడ టెలిఫోన్ సదుపాయంలేదు

కె. మోహనరెడ్డి, కె. నారాయణ రెడ్డిగారి కుమారుడు, ఇంగుర్తి, వయా కీసముద్రం. మహబూబాబాదుతాలూకా (వరంగల్)

తమ్మరాజుపల్లి

మా ఊరికి కరెంటు లేదు.

బి. అయ్యపుశెట్టి, తమ్మరాజపల్లి, నంద్యాల తాలూకా (కర్నూలు)

రాజగోపాలపురం

ఇక్కడి పంచాయతీ రేడియో పని చెయ్యటం లేదు.

జి. ఎ. కె. ఘోష్, రాజగోపాలపురం, వయా వీరవల్లి, (కృష్ణా)



ఆధరైజ్‌డు స్టాకిస్టులు :

* మెస్సర్స్ వసంత్ ఫ్లాస్క్స్, 4—3—349, బ్యాంక్‌స్ట్రీట్, హైదరాబాద్— 500001 [అ.ప్ర.] ఫోన్ : ఆఫీసు 46220, రెసి 52720.
* మెస్సర్స్. గోదావరి అగ్రో కార్పొరేషన్, పెర్టిలైజర్ ప్యాక్టరీ ఎదుట, టంక్ రోడ్, కోవూరు, వ. గోదావరి జిల్లా.

సులభంగా లభించు చోట్లు

* మె. కపాసి మెషీన్ స్టోర్స్, ఎం.జి.రోడ్, అదిలాబాద్ ఆం.ప్ర. ఫోన్ ఆఫీసు:510
* మె. పీపుల్స్, ఇంజనీరింగ్‌వర్క్స్ బ్యాంక్ రోడ్, మెట్‌పల్లి [ఆం. ప్ర.], ఫోన్ ఆఫీసు రెసి— 181.
* మె. నాగ లింగమూర్తి, నెహ్రూగంజ్, కరీంనగర్, ఫోన్ ఆఫీసు 2375, రెసి: 2456.
* మె. పీర్లు ఎంటర్ ప్రైజెస్, నేదునూరి బిల్డింగ్స్, పోస్ట్ ఆఫీసు 674.
* జ్యోతి ఇండస్ట్రియల్ కార్పొరేషన్ సూర్యాపేయింగ్‌రోడ్, విజయవాడ—520002 ఫోన్ ఆఫీసు 62288, రెసి 76289.
* మె. లక్ష్మీ నరసింహాస్వామి ఇంజనీరింగ్ కంపెనీ, 1—6—160/10 హోల్డ్‌బస్‌స్టాండ్, తుపాబాబ్ నగర్— 509001, ఫోన్ ఆఫీసు 703, రెసి 794.

చలికాలంలో వెచ్చదనం అనుభవించండి

కేసరి జీవన్

సేవించండి

శుద్ధమైన కేసరి కల్గిన స్వాదిష్టమైన టానిక్
సంవత్సరం పొడుగునా ఆరోగ్యవంతంగా ఉంచుతుంది

* శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది.
* దగ్గు, జలుబును అరికట్టుతుంది
* శారీరక, మానసిక అలసట, అశాంతిని తొలగిస్తుంది.
* రోజంతా శక్తివంతంగా వుండటానికి తోడ్పడుతుంది.

ఝుండు
ఫామాసూటికల్స్ లిమిటెడ్ వర్క్స్ లి.

3 BROTHERS/ZKJ/12981 TEL

రాశిఫలం

17-2-1982 బుధవారం
తిథి నెం. 1903 మాసం 28

* మేషం : చాలకాలంగా రాక నిలచిన డబ్బు చేతికందుతుంది. రాజకీయంగా అనుకూలమైన దినం. చేయదగిన ప్రయత్నాలుంటే ముగించుకోటం మేలు. ఆరోగ్యం సమముండదు.
* వృషభం : సుఖసంతోషాలకు లోపం లేదు. ఆదాయలోపంలేదు. కళాసాహిత్య రంగాలలో మీకు అనుకూలతగలదు. మీకు అనుకూల పరిస్థితులుంటాయి, ధనరాబడిగలదు.
* మిథునం : నూతనవిషయ సేకరణకు, నూతనవస్తు సేకరణకు అనుకూల దినం. ముఖ్యరంగాలలో చెప్పదగిన ఆదాయం, అనుకూలతగల దినం.
* కర్కాటకం : మీ యింట జరుగవలసిన శుభకార్య విషయమై బంధువులతో వాద ప్రతివాదాలు జరుగగలవు అనవసరమైన ఖర్చులు తగిలేదినం.
* సింహం : గమనించండి, రాజకీయంగా, సభలలో మీకు గౌరవసంభవం. వ్యాపారంలో చెప్పదగిన మార్పులు సంభవించే దినం.
* కన్య : వ్యాపారంలో ఏదో ముఖ్యమైన మార్పు చేయగలుగుతారు. ఆదాయంలో వృద్ధి. ముఖ్యరంగాలకూలత, ముఖ్యులను కలిసికోవటం సంభవమే.
* తుల : మీతో సహకరించే వారుంటారు. మిత్రులసలోలను గమనించి మెలగాలి. మీ యింటికి నూతనవస్తువులు రాగలవు. ఆయివోజు అభివృద్ధి సందగలదు.
* వృశ్చికం : రాజకీయవాదులకు, బ్యాంకు ఉద్యోగులకు, కార్మికరంగానికు భయంగలవారికి. విరోధులు అభివృద్ధి కరమైనది చేకూరనున్నది.
* ధనుస్సు : గమనించండి, వ్యాపారంలో అభివృద్ధి, అనుకోకుండా మిత్రులు చేరటం, ఆ పయత్నంగా ఆదాయంలోవృద్ధి చెప్పదగినసమయం.
* మకరం : విశిష్టమైన వస్తు సేకరణకు, భూసంపాదనా మార్పానికి, ఉత్తరాలూ లాభ విషయ సేకరణకు అవకాశంగల దినం.
* కుంభం : మీరు కళాసాహిత్య రంగాలలో గావించే ప్రయత్నాలు సానుకూలం కాగలవు ధైర్యకార్యాలు కూలతకు, కొందరకు ప్రోదారంగింలో అవకాశాలు లభించుటకు మేలైనదినం.
* మీనం : అభివృద్ధికి పోగల మార్గాలు అన్వేషిస్తారు. అనుకోకుండా ధనాగమనానికి అవకాశమున్నది ధనలోపం లేదు. కవీసం రావగలినధనం అయినా చేతికి అందుతుంది.

విద్వాన్ కోటపత్యారంగయ్య శాస్త్రి

కొబ్బరి కాయల అమ్మకానికే కాని నీటి సరఫరా పథకానికి కాంట్రాక్ట్ అక్కరలేదట!

నల్లగొండ, ఫిబ్రవరి 16

నల్లగొండ తాలూకా చెర్వుగట్టు గ్రామ గుట్టపై నున్న శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి దేవాదాయశాఖ తమ ఆధీనంలోకి [illegible] 12 సం. లయింది. ప్రస్తుతం [illegible] 30 వేలపైగా ఆదాయం వస్తూ[illegible] యాత్రికుల సౌకర్యార్థం ధర్మకర్తల బోర్డు నిర్మాణంగా ఒక్క పత్రమును కూడా కట్టించలేదని గుట్ట ఎక్కటానికి మెట్లు లేని చోట మెట్లు కూడా నిర్మించలేదని చెర్వు గట్టు గ్రామ పంచాయతి సర్పంచు శ్రీ ఆర్. నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు.

గతసంవత్సరం శాసనసభ్యులు శ్రీ గుత్తా మోహన రెడ్డి గుట్టపైకి నీటి సరఫరాకై రు. 65 వేల ప్రభుత్వంచేపించారు చేయించారు. ఆ నీటిసరఫరా పథకానికి శంకుస్థాపన కూడా చేశారు. కాని ధర్మకర్తలు ఆవనిని కంట్రాక్టరుకు ఇవ్వకుండా తామె స్వయంగా సరియైన ప్లాన్ లేకుండా సెప్టిక్ సలహాలేకుండా నీటి పైపులు వేశారు. అట్టి పైపులనని చేయకపోతే వాటిని వారే వార్పించి, నేరే ఆర్. సి. సి. పైపులు వేశారు. 81 ఫిబ్రవరి 1వ తేదీకి నీరు గుట్టపైకి రావలసియుండగా ఇప్పటికి కూడా నీరు పైకి రావడంలేదు. ధర్మకర్తలబోర్డు సరియైన సాంకేతిక సలహాలేండక ఈ పథకాన్ని పాడుచేశారని గ్రామ సర్పంచు శ్రీ నర్సింహారెడ్డి విమర్శించారు. నీటి సరఫరాకై నాణ్యమైన పైపులనేవి ఉపయోగించలేదని పేర్కొన్నారు. ఈ నీటి పథకానికి రు. 65 వేల గాకదేవస్థానం నిధులలో కొంతభాగం ఖర్చుచేసి, చందాలు కూడా వసూలు చేసారనిఆయన ఆరోపించారు. దేవాదాయశాఖ నల్లగొండ వారు కూడా ధర్మకర్తల పనులనుఅడ్డే పించడం లేదని ఆయన పేర్కొన్నారు. దేవాదాయశాఖ నామ మాత్రంగా ఉన్నట్లు సర్పంచు విమర్శించారు.

ప్రస్తుత ధర్మకర్తల బోర్డుపై ప్రజలు ఫిర్యాదులు చేశారనీ, వాటిపై విచారణ చేసినారు. ఎంక్వయిరీలో ప్రజలు కొన్ని ఫిర్యాదులను సరూపించారు. కాని ప్రభుత్వం ఆధర్మకర్తలనే తిరిగి నియమించడం విచారకరం అన్నారు. గ్రామ ప్రజలలో సంబంధాలు లేకుండా, ఎండోమెంట్‌వారు ధర్మకర్తలు పూడీలు మస్తుగా జర్నతోందని పేర్కొన్నారు.

ఈ సంవత్సరం స్వామివారి జాతరలో కొబ్బరికాయల కంట్రాక్టు మాత్రము ఒక్కరికే ఇచ్చారు. వారు కాయ రు. 2 అమ్ముతున్నారు. ఇది తెలియక చిన్నవ్యాపారస్తులు కొబ్బరికాయలు తెచ్చి అమ్మలేక నానా అవస్థ పడుతున్నారు. కొబ్బరి కాయ రు. 1—75 పై దొరుకుతుండగా కంట్రాక్టర్ రు. 2 కు అమ్మడంన్యాయమా అని ప్రశ్నించారు. నీటి సరఫరాకు కంట్రాక్టు ఇవ్వకోడు కాని కొబ్బరి కాయలకు కంట్రాక్టర్ అవసరమా అని నిలదీశారు. ఈవిషయాన్ని అసిస్టెంటు కమిషనర్ దేవాదాయశాఖ దృష్టికి తెచ్చినా ప్రయోజనం లేక పోయిందని సర్పంచ్ తెలిపారు.

ఈ ధర్మకర్తల నిర్వహణలోని అవకతవకలపై విచారణ కమిటిని ఉన్నత స్థాయిలో వెయ్యాలని గ్రామ అభివృద్ధి కమిటి విచారణ కమిటికి సహకరించగలదని ఆయన తెల్పారు. లేనిచో దేవాదాయ పవిత్రత ప్రజలలో సన్నగిల్లుతుందన్నారు. ధర్మకర్తల నియామకం నామినేటెడ్ పద్ధతిలో గాక ఎలక్షన్ పద్ధతులలో వుండాలని శ్రీ నర్సింహారెడ్డి సూచించారు. (కం)

ముంచుకొస్తోంది ముప్పు: ప్రధాన మంత్రి హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 16:

దేశభద్రతకు-పొరుగు దేశాలలో ఆయుధాల సేకరణవల్ల, అగ్రరాజ్యాల వైరుధ్యం వల్ల రెండు దిక్కుల నుండి ప్రమాదం వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరించారు.

ఇక్కడ నేటి మధ్యాహ్నం ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ పొరుగు రాజ్యం ఆయుధ సేకరణ మనకు అంతగా ఆందళన కలిగించనప్పటికీ అగ్రరాజ్యాల వైరుధ్యంవల్ల జాతీయభద్రతకే భంగం కలుగవచ్చునని ఇది పెద్ద ముప్పు, అని ప్రధాని అన్నారు.

ఆయుధాలపెంపువల్ల దేశ రక్షణను పటిష్టం చేయవలసివచ్చిందని చెప్పుతూ ప్రయత్నంలో ప్రజలు సమష్టిగా బాధ్యత వహించగలరనే నమ్మకం వున్నదని ప్రధాని అన్నారు.

యుద్ధ వాతావరణం వల్లనే [illegible] పెద్ద ప్రమాదం ఎదురవుతోందని అయితే పొరుగు దేశాలలో నివసిస్తున్న ప్రజానీకం ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పి ఆకాంక్షించడం హర్షించదగ్గ విషయమని ప్రధాని అన్నారు. భారతదేశం ఎప్పుడూ శాంతి సామరస్యాలనే కోరుతోందని ఆమె చెప్పారు.

ప్రధాని ఇక్కడికి మంగళవారం ఉదయం వచ్చినప్పుడు బ్రహ్మాండమైన స్వాగతం అభించింది. ఎగరలో ఆమె 7 గంటలు ఎగాత్రం వున్నారు. ఈ ఏడు గంటల్లో ఆమె బహిరంగసభలోనూ, మేధావుల సభలోనూ, పత్రికా గోష్ఠిలోనూ ప్రసంగించారు. నెహ్రూ గోల్డ్‌కప్ పుట్‌బాల్ పోటీని ప్రారంభించారు.

[illegible] ప్రమాదం వున్నప్పటికీ [illegible] ఎక్కడ [illegible] అందో చెప్పడం [illegible] ఆమె అన్నారు. స్వేచ్ఛలను [illegible] రక్షించడానికి, దేశాన్ని పటిష్టం [illegible] నికి వీలుగా భారత్ స్వతంత్ర [illegible] విధానాన్ని అనుసరిస్తున్నదని ప్రధాని [illegible]. తమ మొదట ప్రధాని అయి[illegible] కొందరి సలహా విని కొన్ని తప్పులు [illegible], అయితే ఆ తప్పులన్నీ దిద్దుకుని దేశానికి స్వతంత్రమైన జాతీయ విధానాన్ని రూపొందించడం జరిగిందని ఆమె చెప్పారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి రుణం గురించి ప్రస్తావిస్తూ, ఈ రుణం కోసం దేశ ఆర్థిక విధానాన్ని బలిచేయలేదని ఆమె అన్నారు.

మార్క్సిస్టులను నిశితంగా విమర్శిస్తూ మార్క్సిస్టుల, పెట్టుబడిదారులలో కలిసి భారత ప్రభుత్వ స్వతంత్ర విధానాన్ని విమర్శించడం విచిత్రమైన విషయమని ఆమె అన్నారు. గాంధిగాని, జవహర్‌లాల్ నెహ్రూ గాని, తమగాని జాతీయ విధానం నుండి పక్కకు తొలగలేదని స్పష్టం చేశారు.

మా ప్రభుత్వం సామ్యవాదానికి కట్టుబడి వుంది. మార్క్సిస్టులకు సోషలిజం కావాలంటే వారు ఎవర్ని విమర్శించే పెట్టుబడిదారులను విమర్శించాలి అని ఆమె హర్షధ్వానాల మధ్య అన్నారు. శ్రీమతి [illegible] 4 నిముషాలు మేపు మాత్రమే మాట్లాడారు.

ఆగామాహికి ఉద్వాసన

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 16 :

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ [illegible] రిటైరైన జనరల్ సహిబ్ జాదాయాకూబ్ ఆలీఖాన్‌ను అధ్యక్షుడు జనరల్ జియావుల్‌హక్ నియమించారు.

శ్రీ యాకూబ్ ఆలీఖాన్ ప్రస్తుతం పారిస్‌లో పాకిస్తాయబ రిగా పనిచేస్తున్నారు. ఈ మార్పును జియా కార్యాలయం ప్రకటించింది.

సోమాలియా మాజీ ప్రధానికి క్షమాభిక్ష

మొగదిషు, ఫిబ్రవరి 16 .

మాజీ సోమాలియా ప్రధానమంత్రి మహమ్మద్ హాజి ఇబ్రహిం ఇగాకు క్షమాభిక్ష ప్రసాదించినట్లు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. నిర్బంధంనుంచి విడుదల చేశామన్నారు.

టీవీలో ఈరోజు

సాయంత్రం 7 గంటలకి: సాంప్రదాయ సంగీతం. దేవతి రత్నస్వామి బృందం. చెల్లని సంసారం, పాలు—చేలు, ప్రొఫెసర్ పరబ్రహ్మం—నాటిక రచయిత రావి కొండలరావు. హిందీ కార్యక్రమం.

పదవి విప్పలేని మంత్రి

మద్రాసు, ఫిబ్రవరి 16

ఈ కొత్త ఉద్యోగంలో నేను పెదవి విప్పడానికి వీల్లేదు అని రక్షణ మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ తన కొత్త పదవి గురించి వ్యాఖ్యానిస్తూ అన్నారు.

బి. ఎస్. ఎస్. అడయార్‌నకు చూసి వచ్చాక ఆయన విలేఖర్లతో ఇష్టాగోష్ఠి గా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యానం చేశారు.

మీరు ఇదివరకు ఆర్థిక శాఖను నిర్వహించినప్పుడు కూడా ఇలాగే అనే వారు అని ఒక విలేకరి ఎత్తిపొడవగా అప్పుడు నేను బడ్జెట్ గురించి ఏమీ చెప్పలేక పోయినవాడని. ఇప్పుడు ఏదీ ఏమీ చెప్పలేను అని మంత్రి జవాబిచ్చారు

ఎం. ఎల్. ఏ. ల వ్యాఖ్య

[illegible] ఏ పీ. తిరువాయి, [illegible] కులను కలిసిన వారిలో మంత్రులు శ్రీయుతులు భాట్టం శ్రీరామమూర్తి, కె. రోశయ్య పలువురు శాసనసభ్యులు ఉన్నారు.

కొత్త నాయకుని గూర్చి తమతమ అభిప్రాయాలను శాసన సభ్యులు చెబుతున్నప్పటికీ కొందరు మాత్రం శ్రీమతి గాంధి ఎవరిని ఎంపికచేస్తే వారిని తాము బలపరుస్తామని చెప్పడం జరుగుతున్నట్లు తెలుస్తోంది.

రే.ప్యాకు సంగళవారం ఉదయం [illegible] మంత్రులలో శ్రీయుతులు చెన్నారెడ్డి, పీ. వాసన్ మోహన్, ఎస్. జనార్దన్ రెడ్డి, ఎన్. అనంతనాథ్ రెడ్డి గోగినేని నాగేశ్వరరావు, సి. దాస్, ఇ. అయ్యపు రెడ్డి, ఎంజీ. తులసీదాస్ కోనేరు రంగారావు, కె. సత్యనారాయణ రాజు, పీ. వీరప్ప, జి. ఎస్. రాజశేఖర రెడ్డి, మాజీ మంత్రులు శ్రీయుతులు వాడిల్ల భాస్కరరావు, ఎడ్లపాటి వెంకటరావు, నిజామాబాద్, జి. వేదాంతరావు, జి. శ్రీరాములు నాయుడు, మార్గిరాజు ప్రభృతులు ఉన్నారు.

—:o:—

సభలు-సమావేశాలు

లోటరీ క్లబ్ ఆధ్వర్యాన రిట్జ్‌హోటల్‌లో సాయంత్రం 6.15 నిం. లకు శ్రీ నవర సింహారెడ్డి ఫిలిం పరిశ్రమాభివృద్ధి గురించి ప్రసంగిస్తారు.

సెక్స్ దౌర్జన్యాలకు గురయిన మహిళలతో ఖైదీల భేటీ

లండన్, ఫిబ్రవరి 16:

మానభంగానికి గురయిన వనితలు తమను మానభంగం చేసిన వారిని మెయిడ్‌స్టన్ జైలులో కలుసుకోబోతున్నారు. వారు చేసిన నేరం ఎలాంటి తీవ్ర పరిణామాలకు కారణమవుతున్నదో స్వయంగా వారు తెలుసుకునేటట్లు చేయాలని ఈ మానవతల లక్ష్యం.

జైళ్ల ప్రధానతనికి అధికారి ఈ జైలు గురించిన వివరికలో ఈ పద్ధతిని ప్రశంసించారు. వారంలో ఒకసారి ఇలా సమావేశాలు జరుగుతాయి. ఆ సమయంలో అక్కడ వుండే మహిళా న్యాయవాదులు స్వచ్ఛందంగానే పాల్గొంటారు. ఆరుగురు ఖైదీల జట్టులో సెక్స్ అత్యాచారాలు గురించిన మనో భావనలు పరస్పరం తెలుపుకుంటారు. ఒక ప్రొబేషన్ అధికారి యూనిఫారం ధరించిన ఇద్దరు జైలు అధికారులు వారి వెంట వుంటారు. ఒక ఖైదీ ఆ జట్టులో చేరడానికి ముందు ఆమెను తనకు జరిగినదంతా తెలుపుకున్నాడనే నమ్మకం అధికారులకు కలగాలి.

ఇంతకూ ఈ చర్చలలో పాల్గొనే వారు సెక్స్ వ్యవహారాలు బాగా అర్థం చేసుకోనివారేనని హోంశాఖ కార్యాలయం సూచిస్తున్నది. ఈ పథకం ఎంతో మెరుగయిన పథకాలలో ఒకటని, జైళ్ళలో ఖైదీలను చూసే పద్ధతి మరింత నిర్దిష్ట ఫలితాలనిచ్చేదిగా వుంటుందని భావించబడుతున్నది.

బాధితులతో ఖైదీలు మాట్లాడడానికి అనుమతించడం అంటే మహిళలు కేవలం సెక్స్‌బొమ్మలనే భావాన్ని వారి నుంచి తొలగించే ప్రయత్నమైనదని చెప్పబడుతున్నది. ప్రొబేషన్ సర్వీసువారు ఒక అల్కహాలిక్ అనామక్ గ్రూప్‌నకూడా ఏర్పాటు శారు.

సెక్స్ నేరాలు చేసేవారు ఒక ప్రత్యేక విభాగానికి చెందినవారు. వారంతా 100 మంది కలసి తమను విడిగా వుంచాలని కోరారు. ఎందుకంటే తాము చేసిన నేరాలు అధికారంగామారి కైదీలు తమపై దుర్భర్నం చేస్తారేమోనని వారిభయం!

లేక్ వ్యూలో హడావుడి

(1వ పేజీ తరువాయి)

వారు అన్నారు. పార్లమెంటు సభ్యులు, పార్టీలోని అన్ని వర్గాల వారి అభిప్రాయాలను కూడా తెలుసుకోగలమని వారు చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంనుండి కొత్త ముఖ్యమంత్రిని ఎంపికచేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటారా అని అడుగగా, శ్రీ తివారి సమాధానమిస్తూ, వివాదాలు సృష్టించడానికి తాము ఇక్కడకు రాలేదని అన్నారు.

అభిప్రాయ సేకరణకే తాము ఇక్కడకు వచ్చామని, ఆంధ్ర ప్రజలంటే తమకు అపారమైన గౌరవమని శ్రీ తివారి పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని, లెజిస్లేటర్ల ఉద్దేశాలను విశ్వాసపాత్రంగా ప్రధానికి తెలుపుతామని ఆయన వివరించారు. అవసరమైతే తమ పర్యటనను మరో రోజు పెంచుకుంటామని ఆయన తెల్పారు.

లెజిస్లేటర్లనుండి నాయకుల ఎన్నికలపై కూడా అభిప్రాయం తీసుకుంటారా అని ప్రశ్నించగా, అది అసంగతం అవుతుందని, వాటి గురించి అభిప్రాయాలు అడగమని వారు చెప్పారు.

అభిప్రాయసేకరణకు అభ్యర్థుల జాబితా ఏమైనా మీదట్టం వుందా అని అడుగగా, అటువంటి పేర్ల జాబితా (పేనల్) ఏమీ లేదని వారు జవాబిచ్చారు.

లెజిస్లేచర్ పార్టీ నూతన నాయకుని ఎన్నుకోవలసి వున్నందున, పేనల్ అవసరం లేదని వారు అన్నారు. ఏకాభిప్రాయ సేకరణ లేదా ఏకగ్రీవంగా నాయకుని ఎన్నుకోవచ్చని వారు తెల్పారు.

అభిప్రాయ సేకరణలో లెజిస్లేచర్ల పేర్లే అడుగుతారా లేక పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యుల పేర్లు కూడా అడుగుతారా అని ప్రశ్నించగా, పార్టీకి ఏది క్రియాశీలకమో లెజిస్లేటర్లకు తెల్పుతామని వారు సమాధానమిచ్చారు.

మీరు తీసుకుని అభిప్రాయాల్లో శ్రీ అంజయ్య కొనసాగాలనే వాదానికి మద్దతు వస్తే మీ వైఖరి ఏమిటని అడిగినప్పుడు దూతలను ప్రశ్నించిగా, ఆయన పదవినుండి వైదొలగడానికి నిర్ణయించిన పిదపే అభిప్రాయసేకరణ ప్రారంభమవుతున్నదని, కొలది రోజులుగా పత్రికల్లో వస్తున్న వార్తల ప్రకారం ఆయన పేరు తిరిగి వచ్చే ప్రసక్తి వుందని వారు వివరించారు.

మంగళవారం ఉదయంనుండి లేక్‌వ్యూ అతిథి గృహం శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులతోను కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలతోను కిటకిటలాడి పోతున్నది. నూతన నాయకుడు ఎవరవుతారా అనే ఆసక్తి అందరిలోనూ ఎక్కువ అయింది. వల్లపురం జిల్లా [illegible] అధ్యక్షులు తుడా రాజధానికి [illegible] కొందరు బృందాలుగా ఏర్పడి శ్రీ తివారిని, శ్రీ ఎం.వి.నాథన్‌ను కల్పుకుంటున్నారు. కొందరు విడిగా వెళ్లి తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు.

మధ్యాహ్నం అయ్యేసరికి ఎక్కువ మంది లెజిస్లేటర్లు, ప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] అధ్యక్షుడు శ్రీ కోన ప్రభాకరరావు ప్రస్తుత మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి పేర్లు కొత్త నాయకత్వానికి ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లాకు చెందిన శాసన సభ్యుడు శ్రీ కె. వెంకట్రామయ్య, డాక్టర్ చెన్నారెడ్డి పేరు సూచించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత సహకార శాఖమంత్రి శ్రీ ఎన్. అమరనాథ్‌రెడ్డి తమ గురువు [శ్రీ పీ.వి. నరసింహారావు] గారి బలాన్ని నిరూపిస్తామని అన్నారు. మెదక్ జిల్లాకు చెందిన కొందరు సభ్యులు శ్రీ ఎన్. జనార్దనరెడ్డికి మద్దతు ప్రకటించారని అంటున్నారు.

వెనుకబడిన తరగతులకు చెందిన, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎ. వీరప్ప, తమ పేరు కూడా నాయకుని ఎంపికలో వుందని అన్నారు.

సి.పి.ఐ. మహాసభలు ప్రారంభం

ఖమ్మం, ఫిబ్రవరి 16

సి. పి. ఐ. 15వ రాష్ట్ర మహాసభలు నిన్న సాయంత్రం ప్రారంభమయ్యాయి.

సి. పి. ఐ. కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీతమ్మారెడ్డి సత్య నారాయణ పార్టీ పతాకమును ఎగుర వేశారు.

సభ స్థలికి బద్దం ఎల్లారెడ్డినగర్ అని పేరు పెట్టారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జాటి ఆర్. నిరీక్షణ [illegible] చారు.

, దేశంలోని జటిలమైన పరిస్థితిని గురించి, మరియాదా తీర్మానాలను ఈ మహా సభలో చర్చిస్తారు.

మార్చి 22న వారణాశిలో ప్రారంభమయ్యే అ. భా. సీ. పీ. ఐ. మహాసభలు మూడురుకువచ్చే ముప్పాయాదా తీర్మానాలే ఇవి.

ఈనెల 19న మహాసభల ఆఖరి రోజున బహిరంగమైన ర్యాలీ జరుపనున్నారు.

రైలు ప్రయాణికుల దోపిడి

భాండ్వా, ఫిబ్రవరి 16 :

భాగల్పూర్ వెళ్లే జనతా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులను కత్తి చూపి ముగ్గురు దొంగలు దోచుకున్నారు. వాళ్ళు బర్నస్ పూరువద్ద ఆ రైలులో ఎక్కారు. జాగ్ మార్—ఖండ్వా అప్టరల్ స్టేషన్ మధ్య ఈ దోపిడి జరిగింది. ఆ పిడుగు వాళ్ళు దూకి పారిపోయారు.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యాన 10వ తేదీ రాత్రి గుంటూరులోని గాంధి పార్కులో జరిగిన బహిరంగసభలో పూజ్యశ్రీ శ్రీ శృంగేరి పీఠాధిపతులు శ్రీమజ్జగద్గురు విద్యాతీర్థ మహాస్వామివారు ప్రసంగించినప్పటి చిత్రం. వారి వెనుక వున్నవారు చిన్నస్వామి శ్రీ భారతీ తీర్థ మహాస్వామివారు.

గడువు తీరేవరకూ ప. బెంగాల్‌లో ఫ్రంట్ ప్రభుత్వం: పదాని వెల్లడి

కలకత్తా, ఫిబ్రవరి 16:

వచ్చిన బెంగాల్‌లోపాలనపక్ష సంకీర్ణ ప్రభుత్వం దాని పదవీ కాలం [illegible] వరకూ అధికారంలో [illegible] ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి [illegible] అని [illegible] అన్నారు.

ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చినవెంటనే మీడియా శ్రేణులను కలిసిన విలేఖరుల ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు.

వామపక్ష ప్రభుత్వం పదవీ కాలంపూర్తి అయ్యేవరకూ అధికారంలో వుంటుందాలని ఒక విలేఖరి ప్రశ్నించగ్గా వారు వుంటున్నారు. అని ప్రధాని జవాబిచ్చారు.

పశ్చిమ బెంగాల్ ఒకర్ జాబితా మీకు సంతృప్తి కలిగించిందా అని ప్రశ్నించగా ఆమెయం రాష్ట్ర ప్రజలను అడగండి. దానిలో సంబంధం వున్నది వారికే అని ప్రధాని జవాబు చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ప్రత్యేక విమానంలో నేరాల ఉదయం వచ్చారు. విమానాశ్రయం వద్ద గవర్నరు శ్రీ పిండే, ఆరోగ్యశాఖమంత్రి శ్రీ సుధీర్ కుమార్, పి.సి.సి. (ఇం.) అధ్యక్షులు శ్రీ ఆనందగోపాల్ ముఖర్జీ ప్రభృతులు స్వాగతమిచ్చారు.

ఆపిదట హౌరికాజ్ రులో నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి బయలుదేరి వెళ్లారు.

అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ, అ. భ. కాం. సంఘం (ఇం) కార్యదర్శి శ్రీమతి రాజేంద్రకుమారి బాజపాయ్ వున్నారు.

సరిహద్దులో పాక్ సేనల సమీకరణ

మద్రాసు, ఫిబ్రవరి 16:

పాకిస్తాన్ ఒకప్రక్క విద్యుద్ధ సంధిని సల్లిస్తూనే మరో ప్రక్క భారతసరిహద్దులలోనైన్యాన్ని కేంద్రీకరిస్తున్నదని రక్షణ మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ చెప్పారు. అదేశం రు. 3200 కోట్లు విలువగల అధునాతన ఆయుధాలను సేకరించిందనీ, అదేశ సరిహద్దుల నిడివితో పోలిస్తే చాలా హెచ్చుమొత్తమనీ ఆయనఅన్నారు.

తమవి ఆయుధాల సరఫరాదారు ప్రాంతాలపై దాడి చేయవనీ, తమవి ఎల్లాంటి బెదిరింపులకు లొంగబోవనీ జవాబులు పోయి ఇచ్చారనీ, ఆయన అన్నారు. మంత్రి కరిపై యుద్ధం చేయడం మన విధానం కాదనీ, కానిసున్నాయుద్ధాన్ని బలవంతంగా రుద్దితే తిరిగి సమాధానం చెప్పుతామనీ అన్నారు.

సాయుధ దళాల ఉద్యోగ విరమణవయః పరిమితిని సడలించే అవకాశం లేదని రక్షణ మంత్రి శ్రీ వెంకటరామన్ స్పష్టం చేశారు.

సైన్యంలోని వారు యుద్ధం చేయటానికి కావలసిన శక్తి, పుష్టి కలిగివుండాలని, సివిల్ ఉద్యోగులలో అవసరించే నిబంధనలను వారికి వర్తింప చేయటానికి వీలుపడదనీ ఆయన అన్నారు. సివిల్ ఉద్యోగులకోర్కెలను సైన్యంలోకి దిగుమతి చేయటం కూడ వీలుపడదన్నారు. ఉద్యోగ విరమణ చేసిన సైనికులకు పౌర జీవితంలో తగు విధమైన హోదాతో పునరావాసం గ్యారంటీగా కలిగించబడుతుందన్నారు.

కొస్తా వెంట గస్తీ విధులు నిర్వహించే కోస్ట్ గార్డులకు అధునాతన పరికరాలు సరఫరా చెయబడగలవని శ్రీ వెంకటరామన్ వెల్లడించారు.

రక్షణ సిబ్బంది తన సమస్యలను అధికారులకు లెకుండా తమకు తెలియ చేయాలనీ అలా చేస్తే వాటిని వెంటనేపరిష్కరించగలమనీ రక్షణ మంత్రి హామీయిచ్చారు. "దేశరక్షణపట్టిదలను రక్షించటం మనందరి ధ్యేయం" అని ఆయన అన్నారు.



'బెంగాల్‌కు వోటర్ల దిగుమతి'

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, ఫిబ్రవరి 16:

వచ్చిన బెంగాల్ శాసనసభ ఎన్నికలకు పోలీసులను, ఉద్యోగులనే కాకుండా, వోటర్లను కూడా ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకోవాలని కాంగ్రెస్ [ఐ] తాలా కోరిక.

మార్క్సిస్టుల ప్రభావంలోని రాష్ట్ర పోలీసులు, ఉద్యోగుల నిర్వహణలో ఎన్నికలు న్యాయంగా జరగవని, ఇతర రాష్ట్రాలనుంచి ఎన్నికల ఆందర్భంగా పోలీసుల ఉద్యోగులను రప్పించాలని ఇంతకాలం పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ [ఐ] కోరింది. వోటర్లను కూడా మార్క్సిస్టులచేత ప్రభావితులైనందున ఏకంగా వోటర్లనే దిగుమతి చేసుకోవాలని ఇం. కాం. నాయకులు కొత్తగా కోరుతున్నారని ప. బెంగాల్ ఆర్థిక మంత్రి డాక్టర్ అశోక్ మిత్రా చెప్పారు.

పశ్చిమ బెంగాల్ శాసన సభ ఎన్నికలలో వామపక్షాలు 60 శాతం వోట్లను, 90 శాతం సీట్లను కైవసం చేసుకోవాలని ఇం. కాం. సు చిత్రంగా వేడిస్తాయని మంగళవారం విలేఖరుల గోష్ఠిలో డా. మిత్రా చెప్పారు.

ప్రజల తీర్పు వినడానికి శ్రీమతి ఇందిరా గాంధి పారి జంకుతున్నారని, అందుకే ఎన్నికలను వాయిదా వేస్తున్నారని అన్నారు. ఉద్యోగులు, అధికారులు, ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని, ఎన్నికలు లేకపోతే పరిపాలన కుంటుపడుతుందని ఆయన చెప్పారు.

వోటర్ల జాబితాలో అవకతవకలనే ఆరోపణ ఎన్నికలను వాయిదా వేయడానికి ఎత్తుగడ అని ఆయన అన్నారు. జాబితాలో నాలుగు లక్షల పేర్లు లభ్యమవుతున్నాయని ఇం. కాం. ఆరోపించగా మూడు కోట్ల వోటర్లలో కేవలం 20 వేల తప్పులే వున్నాయని పరిశీలనలో తేలిందని, ఈ మాత్రం పొరపాట్లు సహజమని, బదిలీల మయాలంగా అన్ని రాష్ట్రాలలోనూ జరుగుతాయని చెప్పారు. ఈ జాబితా మేం తయారు చేయలేదు. ఎన్నికల కమిషనర్, అతని సిబ్బంది చేసిందే" అని అన్నారు.

ప్రజా ప్రాతినిధ్యం చట్టం అంతా లవు సవాల్ చేస్తూ, ఇం. కాం. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, ఎన్నికలను నిలిపి వేసింది. తాము కూడా ప్రజల వోటు హక్కు కాపాడడానికి ప్రతి చర్య తీసుకుంటామని డాక్టర్ మిత్రా తెలిపారు.

ఐ. ఎం. ఎఫ్. రుణం షరతులను ప్రస్తావిస్తూ, ఈ షరతుల మేరకు కేంద్రం బడ్జెట్‌ను ఐ. ఎం. ఎఫ్. బృందం ముందు తనిఖీ చేస్తుందని, దీనివల్ల బడ్జెట్ రహస్యం అనేది వుండదనిఆయన ఆందోళన ప్రకటించారు. ఈ షరతుల మేరకు ప్రజాహిత కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై కేటాయింపులు తగ్గుతాయని, పొగ్గు, విద్యుచ్ఛక్తి, రైల్వే చార్జీలు పెరుగుతాయని, దీన్ని తమ ప్రభుత్వం ప్రతిఘటిస్తుందని ఆయన చెప్పారు.

కౌన్సిల్‌లో ఛలోక్తులు

హైదరాబాదు, ఫిబ్రవరి 16 :

శాసనమండలిలో ఛలోక్తులు:—మంత్రి లందరినీ గవర్నరే నియమిస్తారు—అంజయ్య

వాస్తవానికి అమ్మ నియమిస్తుంది కాని చట్టప్రకారం గవర్నర్ నియమిస్తారని అంటారుకదా? మహేంద్ర.

మాదగ్గర అమ్మ ఉంది. మీదగ్గర అన్నీ బోమ్మలేకదా? —అంజయ్య.

మీరు పూరోగేది అమ్మ బోమ్మ తోనే కదా — జూపూడి.

* * *

పోస్టల్‌లాన్‌లో ఘర్షణలు జరుగుతుంటే అక్కడ ఉన్న పోలీసు అధికారులు ఎవరో కల్పించుకోలేదు, పోలీసు పోలీసు అని అరిచి పిలుస్తుంటే ఉన్న పోలీసు అధికారులందరూ సైకిళ్ల మోటార్లపై ఎక్కి తుర్రు మని పారిపోయారు— బనవ పున్నయ్య | ఇండి |.

అక్కడ సినిమా షూటింగ్ జరుగుతోందేమో —అంజయ్య.

ఇదే ఈ సంవత్సరపు జోక్'—మాణిక్యరావు [ఉపాధ్యాయ ప్రతినిధి.]

卐 卐 卐

శ్రీ రాజీవ్ గాంధి వచ్చినపుడుఆయనతో విమానంలో ముఖ్యమంత్రి ఎక్కనపుడు మంత్రులెందుకు ఎక్కి ఎగిరిపోయారు? ముఖ్యమంత్రి కూడా విమానం ఎక్కనట్టుకుని ఎగిరితే బాగుండేది. —బనవ పున్నయ్య | ఇండి |.

卐 卐 卐

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కాదు — యూజలెస్ డిస్టర్బింగ్ అథారిటీ—జూపూడి.

卐 卐 卐

చుట్టూ చేరి నీవే చంద్రుడివి, నీవే ఇంద్రుడివి, నీవు మాట్లాడితే తెలుగు అంటూ భజన చేసే వందిమాగధబృందమే ఎవరికైనా ప్రజ్ఞము విలోధులు—జూపూడి. [హి. స.]

ఇంటర్ పెండ్లటివేడు పరీక్షలకు ప్రయివేటు విద్యార్థుల ఫీజులు

హైదరాబాదు, ఫిబ్రవరి 16

కళాశాలల్లో చదవని ప్రయివేటు విద్యార్థులకు ఈ సంవత్సరం సెప్టెంబరులో జరిగే మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు అటెండెన్సు మినహాయించి కూర్చోడానికి కట్టవలసిన ఫీజులు, తేదీలు ఇలా ఉంది విధంగా ఉన్నాయి. అటెండెన్సు మినహాయింపు రుసుం రూ. 100 మార్చిలోగా కట్టాలి. దీనిపై ఏ విధమైన అపరాధ సుంకం లేదు. రూ. 5 లో ఏప్రిల్ 15 వరకు, రూ. 10 లో ఏప్రిల్ 30 వరకు, రూ. 35 లో [illegible] 30 వరకు కట్టవచ్చు. ఎస్. ఎస్. ఎల్ సీ. గాని దానిలో సమానమైన పరీక్ష పాసయిన తరవాత ఒక సంవత్సరం గాప్ ఉంటే చాలు. రెండో సంవత్సరం పరీక్షకు వెళ్లే విద్యార్థులకు అప్పటికి ఎస్. ఎస్. ఎల్. సీ. సానయి 2 ఏళ్లయితే చాలు. ఇంటర్ తరగతులు నడపబడే డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఈనెల 20 వ తేదీ నుండి దరఖాస్తుల ఫారాలు అమ్ముతారు, ఒక్కొక్క ఫారం వెల రూ

అండర్ వేర్‌లో మత్తు పదార్థం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 :

ఢిల్లీ పోలీసులు జాన్ లండోని డేవిస్ అనేపేర గల వ్యక్తిని అరెస్టు చేసినట్లని వడ్డనుండి 37 గ్రాముల హిరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని అంతర్జాతీయ విలువ 4 లక్షల రూపాయలు.

అందోని ఈనెల 14వ తేదీన జపాన్ ఏయిర్ లైన్స్ విమానంలో లండన్ వెళుతుండగా కస్టమ్స్ అధికారుల దర్యాప్తులో ఇతనినుండి హిరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతను దీనిని అండర్ వేర్ లోపల దాచి పెట్టాడు. (హి. స.)

వేలము నోటీసు

శ్రీ పూకొరాజరావులాల్ జైన్, పాన్ బ్రోకర్, పి.బి.ఎస్. నెం.88/సి.టి.ఆర్./78 నెం. 4/66, పి.ఒ. వీధి, రేణిగుంట వారివద్ద కుదవయుంచి వాయిదా పోయిన వగలు ఇతరములు సదరు అడ్రసులో తేది 20.2.82 శనివారము వేలు 10గంటలకు.

శ్రీ ఎం. సాగరమల్లు, పాన్ బ్రోకరు, నెం. 8/18/9, బజారు వీధి, తిరుపతి వారి వద్ద కుదవయుంచి వాయిదాపోయిన వగలు ఇతరములు సదరు అడ్రసులో 8.3.82తేది సోమవారము వేలు 10 గం.లకు.

శ్రీ ఎ.ఎస్.నాథస్వామి మొదలియార్, పాన్ బ్రోకర్, పి.బి.ఎస్. నెం.4/65ఎస్.వి.గుడి వీధి, పి కాంబరకొప్పం, వారివద్ద కుదవయుంచి వాయిదాపోయిన వగలు ఇతరం సదరు అడ్రసులో 10.3.82బుధవారము వేలు 10గంటలకు.

శ్రీ జి.నాగేంద్ర పాన్ బ్రోకర్సు, పి.బి.ఎస్. 20/3కె.హెచ్.టి.నెం.3/379బజారు వీధి, శ్రీకాళహస్తి వారివద్ద కుదవయుంచి వాయిదా పోయిన వగలు ఇతరములు సదరు అడ్రసులో 12.3.82శుక్రవారమాలు 10గంటలకు. ప్రభుత్వమువేలమునకు పొందినవా చేపినీరంగ మునకు వేలంచేయబడునని తెలియవర్చుడమైనది.

గమనిక—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆక్టు రూల్సు నెమ్ములు ప్రకారం కైనమార్గించిన చదల తగు నిబంధనములతో వేలంతేదీ లోగా పేరాకు తెలియవర్చబడును.

కె.ఎం. రామచంద్రయ్య శెట్టి, ప్రభుత్వము అమోదం పొందిన వేలందారు, నెం. 17, బజారు వీధి, తిరుపతి.

సాంఘిక సంక్షేమశాఖ

స్వల్పకాలిక టెండరు నోటీసు

నెం 2/47/82 తేది 13-2-82

"కాలరు మాడల్ ఫుట్ అపరేటెడ్" కంట్రోలు వాల్వ్ నమ్మకానికి విక్షేపపరములలో తీసుకోబడిన టెండర్లు కూరుపై ప్రాపై 4-2-1982తేది సాయంత్రం 5 గంటల వరకు కోరబడుచున్నవి. టెండర్లు తేది 25-2-1982వతేదీనాం 11.30 కు కాకినాడ కాయలటు కలెక్టరువారి టెండర్బాక్సులో తెరువబడును.

టెండరు పారములు 23-2-82 సాయంత్రం గం 5 లోపుగా జిల్లా సాంఘిక సంక్షేమాధికారి (సాధారణ) కాకినాడ వారి కార్యాలయములో జారీ చేయబడును.

అవసరమగు టెండరుదారులు రూ 2 లు (నాలుగు రూపాయిలు) చలాన ద్వారా "088 సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ 15 స్పెషల్ అప్ సోషల్ వెల్ఫేర్ ఆఫ్ ఎస్.సి., ఎస్.టి.స్ అండ్ ఒ.బి.సి— ఎన్.హెచ్. (0) రిసర్చ్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు "మరియు 2 పైసలు "040 సెల్సు టేక్స్ ఎసిజియస్‌టి ఆక్టు" పద్దులనువెల్లించి తీసుకొనవలయును టెండరు పారములు జారీ చెయ్యడానికి జిల్లా సాంఘిక సంక్షేమాధికారి (సాధారణ) కాకినాడకు దరఖాస్తు పాటు పంపవలెను.

ప్రతి టెండరు దారుడు ఇ.ఎం.డి.మొత్తము ఖరీదులో 2½% జిల్లా సాంఘికసంక్షేమాధికారి (సాధారణ) కాకినాడవారి పేర డిమాండు డ్రాఫ్టురూపంలో కాకినాడలో సొమ్ముచెల్లించవలసి వెడ్యూల్డు బ్యాంకు నుండైనా తీసుకొని టెండరు పారముతో పాటే కవరులో పంపవలెను.

(సం.) పి. వెంకటేశ్వరరావు,
జాయింటు కలెక్టరు & ఛైర్మను తిరుపున పర్యేజికనిటీఅప్‌సోటల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్
తే. 3-2-82 కాకినాడ.

ఇటీవల జరిగిన అనంతపురి "విద్యుద్భక్తి సర్కిల్ డే" ఉత్సవాల నాటక పోటీలలో ద్వితీయ బహుమతి ప్రదర్శనగా ఎన్నికయైన అపరపన్ డిజన్‌వారి "నాస్కా | పులి" నాటికలోని ఒక దృశ్యం. ఐదుగురు (క్రూరుడైన వారు) కొంరపాడు హుస్సేనిపీరా సి గఫూర్, (నిల్చున్నవారు ఎన్ రామ వేంద్రరావు, జి సి నాగయ్యను చూడవచ్చు.

20 సూతాల వారోత్సవాలు

అనంతపురం, ఫిబ్రవరి 16 :

ప్రధాని 20 అంశాల పథకం వారోత్సవాలు పట్టణంలో వైభవంగా జరిగాయి.

మొదటి రోజున అనంతపురం జిల్లా పరిషత్ ఆవరణలో రూ. 70వేల వ్యయంతో నిర్మించబడిన ఇంజనీరు బ్రాంచిలో పని చేసున్న ఆరుగురు సెక్షన్ ఆఫీసర్లకు సరిపోయే భవన సముదాయానికి కలెక్టరు పి. రమాకాంతరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ డి. రెడ్డప్పరెడ్డి, జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ బి. రామారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ శ్రీరామమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వన మహోత్సవం

పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. బయ్యారెడ్డి అనంతపురం సమీపంలోని కేంద్ర నర్సరీకి శంకుస్థాపన చేయగా, అటవీ శాఖ సంరక్షకుడు శ్రీ బి. భూమిరాజం విత్తన మొక్కల విత్తనం, మరియు నర్సరీ పెడ్‌కుశంకుస్థాపన చేశారు. అటవీ శాఖవారు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నర్సరీ మొక్కలను పెంచేందుకు ప్రభుత్వము భూములకన్నా, ప్రభుత్వ భూములలో ఏర్పాటు చేయుట మంచిదని శ్రీ బయ్యారెడ్డి అన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ యస్. రామకృష్ణరావు మాట్లాడుతూ 14 లక్షల రూపాయల విలువచేసే మొక్కలు నాటేందుకు మంజూరు అయినదన్నారు. ఇందులో రు. 6 లక్షలు కేంద్ర నర్సరీకి ఖర్చు చేస్తున్నారన్నారు. జిల్లాలో 36 నర్సరీల అభివృద్ధికోసం ప్రస్తుతం 18 నర్సరీలు ఏర్పాటు చేయబడినాయి. మూర్చిలోగా మిగతా 18 కూడా ఏర్పాటు చేయబడుతాయి. వీటిలో 102 లక్షల మొక్కలను నాటగలమన్నారు.

270 మంది రైతులకు యూకలిప్టస్ చెట్లను 2000 హెక్టార్లలో నాటేందుకు ఇచ్చామన్నారు. ఈ చెట్లు పెరుగుతే ఈ జిల్లాలో స్వతంత్రంగా ఒక పేపరు మిల్లును ఏర్పాటు చేయవచ్చు నన్నారు.

శ్రీ జి. అనంతరెడ్డి [ఎం. ఎల్. ఎ.] తోటల పెంపక కార్యక్రమాన్ని మరాలు గ్రామంలోని చాపట్ల చెరువువద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా 17,500 బాబుల్ విత్తనాలను 21 హెక్టార్ల విస్తీర్ణంలో ఎస్. ఆర్. ఇ. పి. కార్యక్రమం క్రింద నాటించారు. మా నల్లపల్లి గ్రామంలో సెంట్రల్ హార్టికల్చరిస్టు నర్సరీని కూడ ప్రారంభించారు. ఇందులో 4 లక్షలు చెట్లే కొత్తపల్లి, ధర్మవరం తాలూకాలలో పంపిణీ చేయగలమని తెలిపారు. తరువాత శ్రీ బయ్యపరెడ్డి, శ్రీ బి. భూమిరాజం, అటవీ శాఖాధికారి శ్రీ యస్. రామకృష్ణరావు ఎండ్ల మొక్కలనాటాలు శ్రీ నాయుడు ఈ పథకమును వివరించుటకు 2 లక్షల ఖర్చుతో 2000 మంది నాయకులను, 400 సమావేశాలను ఏర్పాటు చేసామన్నారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ కళాశాల ప్రొఫెసరు శ్రీ సీతారామస్వామి ముఖ్య అతిథిగా వచ్చారు. అనంతపురం కుష్ఠురోగుల నివారణ సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ పి.ఎల్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ సిస్టర్ థెరిసా స్థాపించబడుచున్న కుష్ఠురోగులకేంద్రం, గుంతకల్లులో 10 ఎకరముల స్థలములో అనంతపురం సమీపాన బ్రహ్మణపల్లి దగ్గర 64 ఎకరములలో ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఈ సంస్థ కార్యవర్గ సభ్యుడు శ్రీ యస్. రామరావు ప్రసంగించి దాదాపు 1200 రు. ల ఖరీదుగల క్రేడిట్సు టువాళ్లు ప్రజలవద్ద వసూలు చేసి కుష్ఠు రోగులకు ఉచితముగా అప్పిస్తారని చెప్పారు. కార్యదర్శి షఫియుల్లా పాల్గొన్నారు. శ్రీ నాయుడు వందన సమర్పణ చేశారు.

కుటుంబ సంక్షేమ దినోత్సవం

నూజివీడు రోజున కుటుంబ సంక్షేమ దినోత్సవం జిల్లా ఆరోగ్య అధికారి డా. శ్రీ లక్ష్మీ నరసారెడ్డి అధ్యక్షతన పాతపురం వెడికల్ ఆఫీసు భవనంలో జరిగింది. ఈ ఉత్సవం సందర్భంగా గుంతకల్లు వెళ్లి మరలేంచిన జిల్లా డిప్యూటి మెడికల్ ఆఫీసరు [ధరర్మవరం], శ్రీ బి. పి. సలకంటా రెడ్డికి స్వల్పలోర్ధంగా నభికులు 2 నిముషములు నివాళి పాటించారు.

ప్రజలు కుటుంబ సంక్షేమ పథకానికి ఎక్కువ సహకరించి, జనాభా పెరగకుండా ఉండడానికి తోడ్పడాలని డా. లక్ష్మీ నరసారెడ్డి కోరారు.

సంక్షేమ హాస్టల్

4 వ రోజున అనంతపురం సమీపాన గల గాండ్లపర్తి గ్రామంలో 100మంది విద్యార్థులకు సరిపోయే సాంఘిక సంక్షేమ హాస్టలును ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీ బి. వి. యల్. యస్. చౌదరి ప్రారంభించారు. ప్రభుత్వము హరిజన, గిరిజన, వెనకబడి వారికి చేయు సహాయములను పొందుటకు జాబితాలతో సమాంగా బ్రతకాలని కోరారు. పుట్టకముందు జ్వలన్నింగ రిజర్వాయరు 5 సం.రములలో పూర్తి అయ్యేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ రిజర్వాయరు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతమంతా నస్య సాయం కాగలదన్నారు. స్వరాజ్య వెనుచ్చి 34 సంవత్సరాలైనా ఈ గ్రామంలోని 40 హరిజన కుటుంబాల వారికి ప్రభుత్వ స్థలము 9 ఎకరము లంకిస్తుటకే జిల్లా అధికార్లు అలసత్వంవలన ఇచ్చ పోలుసంటులకు వివరాలు వ్యక్తంచేశారు. విద్యార్థులకు గుడ్డలు, ట్రంకుపెట్టెలు, పత్రాల వగైరాలు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ సభ్యుడు శ్రీ ఎస్. గోపినాథ్ సభకు అధ్యక్షత వహించారు. తరువాత జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ వి.ఆర్. ఆదినారాయణ స్వాగతం చెపుతూ ప్రస్తుతం జిల్లాలో 75 హాస్టళ్లున్నాయని, 10 వేల మంది షెడ్యూలు, వెనుకబడినవారు ఇందులో సౌకర్యము చాలటంలేన్నా దన్నారు. వార్డన్ శ్రీ శ్రీనివాసరెడ్డి వందన సమర్పణ చేశారు.

జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్యాలయంలో డి. పి. ఆర్. వో. శ్రీ పి. ఎస్. యస్. మూర్తి స్కాలర్‌షిప్‌లను అర్హులైన విద్యార్థులకు, షెడ్యూల్ కులాల వారికి పంపిణీ చేశారు. పి. ఆర్. సూపరింటెండెంట్ పాల్గొన్నారు. శ్రీ రామాదగిరి రావు కూడా పాల్గొన్నారు.

కదిరి మున్సిపల్ టీచర్ల సంఘం

అనంతపురంజిల్లా కదిరిలోని మున్సిపల్ టీచర్ల యూనియన్‌కు ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరు వచ్చేటింద్ల పాటు పదవిలో కొనసాగుతారు.

అధ్యక్షుడు— శ్రీ బి. పుష్కర్‌సింగ్, ఉపాధ్యక్షుడు— శ్రీ కె. బయ్యదు మాదేవ్, కార్యదర్శి— శ్రీ కె. గౌస్ పీరా, సహాయ కార్యదర్శి— శ్రీ కె. రామిరెడ్డి, కోశాధికారి— శ్రీ కె. గఫూర్ సాహెబ్.

కౌన్సిలర్‌కు సన్మానం

బుక్కరాయ సముద్రం గ్రామంలో శ్రీ రాఘవేంద్ర సైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారు ప్రిస్టేజి నాటకం ప్రదర్శించారు. ఇందులోని పాత్రధారులు సర్వశ్రీ ప్రసాద్. పి. విశ్వనాథరావు, టి.లదినారాయణ, ఎ. టి. వెంకటాచలపతి, పి.లక్కులప్ప, టి.సి.కొండారెడ్డి చక్కగా నటించారు. శ్రీ అవిరాడ్డప్ప నుబ్బిసెట్టి, శ్రీ నారాయణస్వామి ఘరాటీ ఏకపాత్రాభినయం ప్రదర్శించారు.

ఈ సందర్భమున శ్రీ పి. యల్. జయప్రసాద్, అనంతపురం వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షులు, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ యస్. రామారావుకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. శ్రీ అవిరాడ్డప్ప, శ్రీ ఎ. గోపినాథ్, శ్రీ రామారావు సేవలను కనియాడారు, తనకు జరిగిన సన్మానానికి శ్రీ రామారావు ఉచిత రీతిన సమాధాన మిచ్చారు. శ్రీ విశ్వనాథరావు వందన సమర్పణ చేశారు

విద్యా విధానంపై చర్చా వేదిక

అనంతపురం, ఫిబ్రవరి 16:

లలిత కళా పరిషత్తులో ప్రజాతంత్ర విద్యార్థి సంఘ [డి.ఎస్ వో] ఆధ్వర్యంలో నేటి దేశ పరిస్థితి— విద్యావిధానం' అనే అంశంపై చర్చావేదిక నిర్వహించబడింది, దాదాపు 100 మందికిపైగా విద్యార్థిని, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు ఇందులో పాల్గొన్నారు. డి. ఎ. వో. కార్యదర్శి శ్రీ టి. నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు. ఈ చర్చావేదికలో జనసాహితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవిందరాజులు, జానపదకళా కళాశాల విద్యార్థి శ్రీ కె. గంగిరెడ్డి, లెక్చరర్ దొరియంటల్ కళాశాల విద్యార్థి శ్రీ పి. ఎల్. నంద తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముందు అనంతపురం జనసాహితివారు జనం పాటలు పాడారు.

చర్చా వేదికకు హాజరయిన వారిలో కందరూ చర్చలో పాల్గొన్నారు. అనంతరం వారడిగిన ప్రశ్నలకు శ్రీ టి. నరసింహారావు సమాధానాలు ఇచ్చారు.

జానపద కళా రూపాలపై చర్చ

అనంతపురం, ఫిబ్రవరి 16 :

అనంతపురం యంగ్ రైటర్స్ వర్క్‌షాప్ సెంట్రల్ లైబ్రరీ ఆవరణలో నిర్వహించిన గోష్ఠిలో "శ్రీశుభలుత్రామాలా, కాలత్తేయశర్మ, పమిడిఘంటం ప్రసాదు ప్రేమ్‌చంద్రు, నిర్మల, కె. బి. కైలాస్ ముగ్గురు రచయితలు జానపద కళా రూపాలు" పేర్చుకోటంలో తమ ఉత్సాహాన్ని కనబరచారు. గద్దర్ యువ రచయితలు తమ రాయలసీమ ప్రాంతాలకంలోని ప్రజల జీవనం, సమస్యలు, సంఘర్షణ ప్రతిబింబించే రచనలు చేయాలని ప్రత్యేకంగా కోరారు.

శ్రీ నేవాడ రఘురాం స్వాగతం పలికారు. శ్రీ పాంచిరెడ్డి శివరాం అధ్యక్షత వహించారు.

నాటసారా కేసులో ఇద్దరికి జైలుశిక్ష

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 16:

నాటుసారాకేసులో ఔనుగ్రుకు చెందిన బోరు తోకహనుమంతు, గోళ్ళ గ్రామానికి చెందిన బోదు గండిపిల్లప్పకు కళ్యాణదుర్గం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటు శ్రీ ఎం.వెంకటేశ్వర్లు కఠిన కారాగారశిక్ష, రు.250 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

ఎక్సైజు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి నంజుండప్ప, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె.నజీర్. అహమ్మద్, వారి సిబ్బంది ఈ కేసునమోదు చేశారు.

కదిరి మునిసిపల్ టీచర్ల ధర్నా

కదిరి, ఫిబ్రవరి 16 :

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమైక్య సూచన మేరకు కదిరి మునిసిపాలిటీ టీచర్ల సంఘాలు 5వ తేదీన ధర్నా జరిపారు.

ఉపాధ్యాయులు సంఘ అధ్యక్షులు శ్రీ బి. పుష్కరోత్ సింగ్, కె. హమ్మద్‌బిల్లాఖాన్ సెక్రటరీలు శ్రీ కె. గవుస్‌పీర్, జి. వెంకటేశం, శ్రీ బి. శ్రీరాములు నాయకత్వాన కదిరి మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ పి. వి. రసూల్, కమిషనర్ శ్రీ కె. బాలన్న గార్లకు 7నం.,12 నం. సర్కులు ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడ్ ప్రమోషన్, 50 శాతం పించను అమలు జరపాలని మెమోరాండం సమర్పించారు. అధ్యక్షులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయు గలమని హామీ ఇచ్చారు.

వివాహములు

ప్రభుత్వ ప్రధాన సచేతక్ శ్రీ బి. వి. యల్. యస్. చౌదరి మేనల్లుడు శ్రీ వైకుంఠం వెంకట సుబ్బయ్య ప్రధాన పుత్రుడు చి. ఉదయచంద్ర చౌదరికి, అడిషనల్ తాలూకా సింగవరం కొత్తపల్లి వాస్తవ్యులు శ్రీ కూచి అది నారాయణ ప్రధాన పుత్రిక చి. కు. సౌ. ఇందిరాదేవికి అనంతపురంలో ఈనెల 10న వివాహం జరిగింది. అనేకమంది పుర ప్రముఖులు, బంధువులు, అధికారులు, అధికారులతో వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీ. శి. జి. మహబూబ్ సాహెబు తృతీయ పుత్రుడు జి. ఖుర్షీద్ సాహెబు [మునిసిపల్ కౌన్సిలరు] కు, అనంతపురం వాస్తవ్యులు శ్రీ సర్దార్ సాహెబు చతుర్థ పుత్రికకు ఈనెల 10న వివాహం జరిగింది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, బంధువులు ఈ వివాహానికి విచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

శింగవరం వాస్తవ్యులు శ్రీ వెంకటేశ్వర్లు లక్ష్మీనారాయణ శ్రేష్ఠి ద్వితీయ కుమారుడు చి. పిల్లసారధికి గుంతకల్లు వాస్తవ్యులు శ్రీ మేదాబు నెల్లయ్య శ్రేష్ఠి ద్వితీయ కుమార్తె చి. ల. సౌ. శివకుమారికి గుంతకల్లులో ఈ నెల 10న వివాహం జరిగింది. అనేకమంది బంధువులు, మిత్రులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

డబ్బు చేసుకొనుటకు చక్కటి అవకాశము

ఎప్పటి వలనే బైకాన్ పానులపై అన్ పీజను తగ్గించి ధరలకు ఫిబ్రవరి ఆఖరు వెల. మీ బైకాన్ పాను రూ. 20/- తక్కువ. ఈ సదవకాశమును ఉపయోగించు కొనండి. బడ్జెట్‌కూడా త్వరలో వస్తుంది. డైరక్టు—ఇన్ డైరక్టు టాక్సుల వలన ధరలు పెరుగుటకు పూర్తి అవకాశముంది. మీ అభిమాన మైన బైకాన్ పాను ఇప్పుడు వెంటనే దొరుకును.

కాబట్టి ఈ కాలమును వృధా చేయవద్దు. మీ బైకాన్ పాను కాని రూ. 20/- అందచేయండి

తంతి తపాలాశాఖ టెండరు నోటీసు

విజయవాడ వద్ద పోస్టాఫీసుబిల్డింగ్ (మొదటి అంతస్తులో భాగం) పైన విస్తరించి నిర్మించుటకు ఖాళీగ ఉపయోగిస్తున్న పునః టెండర్ల నుండి పిలవబడిన టెండర్లు సి.అండ్.టి. సివిల్ విభాగము, పి.పి.డబ్ల్యు.డి. పి. డబ్ల్యు. డి. ఎం. ఇ. ఎస్. మరియు రైల్వేశాఖకు చెందిన అర్హత గల కంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.అండ్.టి. సివిల్ డివిజను, వెంకటేశ్వరపురం, విజయవాడ-520010 వారిచే కోరబడుచున్నది.

గుర్తింపబడిన కంట్రాక్టర్లు అవసరమైన స్పెసిఫికేషను తాలాకు రుసుములను రుసుములు పోగా ఆదాయపు పన్ను వెళ్లించిన రసీదును, అనుభవం ఉన్నట్లయితే సంబంధించిన ఇన్‌వార్డు ఇండెక్స్ నుండి సర్టిఫికెట్‌ను దాఖలు చేసుకున్న ఎడల టెండర్లు జారీ చేయబడును.

అంచనా విలువ : రు. 1,73,533, ధరావతు డిపాజిటు రు. 4,338, టెండరు డాక్యుమెంటు వెలరు 31-20 పైసలు, టెండరులు జారీ చేయుటకు ఆఖరుతేది 24-2-1982 సా. 3-00గంటలు, టెండర్లను 25-2-1982 తేదీన 3 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా. 3-30గంటలకు తెరవబడును. పని పూర్తి చేయవలసిన కాలపరిమితి 10(పదిమాసములు) మాత్రమే.

ఉండి గ్రామ పంచాయితి టెండరు నోటీసు

ఉండి గ్రామ పంచాయితీకి కావలసిన ఈ దిగువ సామగ్రికి 20-2-1982 సం.రం తేదీ మధ్యాహ్నం 3-00గంటల వరకు సీల్డుటెండర్లు ఈ దిగువ సంతకముచేసినవారిచేగాని వారిచే నియమించబడినవారిచే గాని తీసుకొనబడి అదేరోజున అప్పటికి హాజరైన టెండరుదారుల యెదుట మధ్యాహ్నం 3-30గంటలకు బహిరంగపరచబడును. ప్రతి టెండరుదారు ముందుగా సదరు సామగ్రికెమరుగా తెలిసిన టెండరు ధరావతు ఈ ఆఫీసునందు చెల్లించి సదరు రసీదులో కలిపి టెండరు సీలుకవరునందుదాఖలు చేయవలెను. మిగిలిన వివరములు కావలసినవారు ఈ ఆఫీసు పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

క్ర.నెం.	సామగ్రి వివరము	టెండరు ధరావతు
1.	తెల్ల కాగితములు, పేనిపోల్డింగ్ పేపరు వగైరా స్టేషనరీ సామగ్రి.	రు. 100
2.	ఆర్.సి.సి. పైపుల 1'—0డయామీటరు 2మీటర్లు బారు కలిగిన తూరలు, కాలర్లు సహా.	రు. 100
3.	ఉండి గ్రామపంచాయితీ ఇన్‌పెక్టరు మరియు మానిటర్ల పేర్లందికి దుస్తులు వస్త్రములుచేయుట.	రు. 20
4.	ఉండి గ్రామపంచాయితి ఇనువపెట్టె, ఇనువ బీరువాలు రిపేరు చేసి తగు కలర్సు వేసి ఎప్పగించుట.	రు. 25
5.	ఇనువ పోల్డింగ్ కుర్చీలు యీ గ్రామపంచాయితి ఆఫీసుకు చేర వప్పగించుట. (కంపెనీ వగైరా వివరములు తెలుపవలెను)	రు 100
5.	ఉండి గ్రామపంచాయితి కర్ర బీరువాలు, పేకాబల్లలు వగైరా బాగుచేసి, వార్నిషు వేయుట, మూటింగు, టేబిల్సు, రాకెలు వగైరా ఆఫీసు వ్యవహార నిమిత్తములోనికి అనువుగా పైజాలు చేసి వార్నిషువేట, మొదలైనవి.	రు. 50

బి. సత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గ్రామపంచాయితి, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా

ELGI ఏర్ కంప్రెసర్లు

శ్రేష్టత ముద్రతో వెలువడుచున్నవి



అంతర్జాతీయ అంగీకారం పొందగల శ్రేష్టతా ప్రమాణములను స్థిరపర్చుటకై భారత ప్రభుత్వము ఇండియన్ స్టాండర్డ్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పినది. అందుచేత, ఇండియాలో మొదటిసారిగా తయారుచేయబడిన కంప్రెసర్లు—ఎల్జీఏర్ కంప్రెసర్లు—ఐ ఎస్ ఐ ముద్ర—శ్రేష్టత ప్రకటించు ముద్రను పొందడం గొప్పగా హర్షింపదగిన విషయం.

ELGI
ఎల్జీ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్
ఇండియా హౌస్
తిరువ్వి రోడ్
కోయంబత్తూరు-641 018.

SAA/ELGI/564/TEL

బ్రాంచీలు :- ★ 7-2-400/401- మిషన్ స్కూలు రోడ్, అశోక్‌నగర్, సికింద్రాబాదు-500 003. ఫోన్ నెం. 74050. గ్రామ్సు: FLGI
★ 22, కెన్సింగ్‌టన్ రోడ్, బెంగుళూరు-560 008. ఫోన్: 576638. గ్రామ్సు: HYDRAULICS

చర్మ వ్యాధులు

(చక్కెర వ్యాధులు, ఆస్మానిపుణులు)

దురద, రంగు, నల్లమచ్చలు, తెల్లమచ్చలు, తెల్లపొడలు, (బొల్లి), చేవలపొట్టుమాదిరిగారావటం, తిమిరి, మేహము, మూత్రములో చక్కెర, రక్తములో చక్కెర, అతిమూత్రం, బలహీనత, ఆస్మా, దగ్గు, రొమ్ము, పిల్లికూతలు, మా వద్ద వైద్యములో పూర్తిగా నయమవుతుంది.

మా ప్రధాన వైద్యులు

డా॥ ఆర్. వి. రాజన్ ఆర్.ఎం.పి.(ఇండి) గారిని

ఈ క్రింది కేంద్రములో, వెంటనే సంప్రదించి, వారి సలహాతో మీరోగాన్ని నయము చేసుకోడానికి ఈ వేళనే మీరు ప్రయత్నం చేయవలెను. సంప్రదించే ఫీజు 5 రు.లు.

సంప్రదించే వేళలు: ఉ. 9 నుండి 12, & సా. 2 నుండి 4 వరకు.

ప్రతినెల 18, 19	హైదరాబాద్	తాజమహల్ హోటల్. అబిడ్స్ రోడ్.
20	విశాఖపట్నం	హోటల్ పూటీ. డాబా గార్డెన్స్
21	రాజమండ్రి	శాంతినివాస్ హోటల్. మెయిన్ రోడ్.
22	తాడేపల్లిగూడెం	శాంతి నివాస్ లాడ్జి, రైల్వే స్టేషన్ ఎదుట.
23	విజయవాడ	మాడరన్ కేఫ్. సామరంగమ్ చౌక్.
24	గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నెల్లూరు	శ్రీ కోమల లాడ్జి, జె. జి. వీధి.
26	తిరుపతి	హోటల్ భిమాస్(అనెక్సి), రైల్వేస్టేషన్ దగ్గర.

KARTHIKEYA VAIDYASALAI
PALANI—624 601. Tamilnadu.

ఆగ్నేయాసియా పరిస్థితికి సమగ్ర రాజకీయ పరిష్కారం

బాంగ్‌కాక్, ఫిబ్రవరి 16 :

ఆగ్నేయాసియాలో పరిస్థితికి సమగ్రమైన రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలని, ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు నడలన్న భారత్ పిలుపును థాయ్‌లాండ్, వియత్నాం బలపరచాయి.

కంపూచియా సమస్యపై రెండు దేశాల మధ్య అభిప్రాయభేదాలు వున్నాయి.

విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వీత్నాం సందర్శనానంతరం బాంకాక్‌కు వచ్చారు. కంపూచియా సమస్యతో సహా ఈ ప్రాంతంలో నెలకొన్న చిక్కు పరిస్థితిని గురించి థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి ఏర్‌విన్ మార్టిన్‌తో సిద్ధి సవిట్‌సిలాలో చర్చించారు.

కంపూచియా సమస్య వీత్నాం, థాయ్‌లాండ్ మధ్య ఘర్షణకు దారి తీసింది.

కంపూచియా సమస్యపై వీత్నాం నాండి ఆశీస్ జేశాలకు ఏకైనాసంజేశం తెచ్చారా అని అడుగగా శ్రీ పి. వి. నరసింహారావు సమాధానమిస్తూ ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను పుష్టించిన సమస్యల పరిష్కరించడంలో భారత్ సహాయం పడుతుందని పోసీ ఇచ్చారు. అయితే భారత్ ఈ విషయంలో తాను పలానా పాత్రను నిరహిస్తానని చెప్పకోడన్నారు.

పరిస్థితిని అవగాహన చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నానని, వీత్నాంకు థాయ్‌లాండ్‌కు, భారత్ మిత్ర దేశాలని అయిన వివేకరులకు సమాధానంగా చెప్పారు.

ఆగ్నేయాసియాలో శాంతి సుస్థిరతలను దెబ్బ తీస్తున్న సమస్యలకు చర్చల ద్వారా రాజకీయ పరిష్కారం కనుగొనాలని, ఒక సమిష్టి ప్రకటనలో భారత్ వీత్నాం కోరాయి.

థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రితో చర్చల అనంతరం, ప్రపంచ సమస్యలకు సమగ్రమైన శాంతియుత పరిష్కారాలు కనుగొన్నామన్నదే భారత్‌థాయ్‌లాండ్ అభిప్రాయమని శ్రీరావుచెప్పారు. థాయ్‌లాండ్ అభిప్రాయాలను అవగాహన చేసుకున్నామన్నారు. ఉద్రిక్తతలను ఎడలించ జేయడంలో నిర్మాణాత్మకమైన పాత్రనైనా భారత్ జరపగలుగుతుందన్నారు. ఆసిస్ దేశాలు కోరుతున్న శాంతి నందరం ప్రతి పాదనకు బదులుగా వారి ప్రమేయం లేకుండా ఆసియాండలన్ని స్వేచ్ఛా మండలంగా వుంచడానికి భారత్ పూర్తి పాల్గొనగలదని శ్రీ రావు అన్నారు.

థాయ్‌లాండ్‌తో సన్నిహిత సహకారం కావాలన్న భారత్ వాంచను శ్రీరావు వెల్లడించారు. సన్నిహిత సంబంధాలు కావాలన్న మాకోర్కెలను సాధించేందుకు శాంతి సుస్థిరతలు విలసిల్లే ప్రపంచం అవసరం. ప్రపంచ సమస్యలకు సమగ్రమైన, శాంతియుతమైన రాజకీయ పరిష్కారాలు అవసరం అని శ్రీ రావు అన్నారు.

—— : o : ——

విజయవాడ రోటరీ క్లబ్ నిర్వహించిన నేత్ర చికిత్సా శిబిరంలో ఈ ప్రాంతంలో మొదటిసారిగా నల్లగుడ్డు మార్పిడి శస్త్ర చికిత్స చేసిన డా॥ వి. కె. రాజుకు సర్ కలెక్టర్ శ్రీ ఐ. వై. రామకృష్ణ మెమెంటో బహుకరించారు. కన్వీనర్ డా॥ జె. శంకర్. శిబిరం అధ్యక్షుడు శ్రీ జి. కె. ఆర్. విటలరావు, డా॥ కె. సత్యనారాయణలను కూడా చిత్రంలో చూడవచ్చు.

ఏప్రిల్‌లో ఢిల్లీలో కిసాన్ మజ్దూర్ కాంగ్రెసు మహాసభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : కొత్తగా ఏర్పడ్డ ఇందిరాకాంగ్రెసు అనుకూల భారతీయ కిసాన్ మజ్దూర్ కాంగ్రెసు జాతీయ సమ్మేళనం ఏప్రిల్‌లో ఢిల్లీలో జరుగుతుంది.

ఈ సంస్థ రైతులను ఇందిరా కాంగ్రెసుకు అనుకూలంగా మలుస్తుందని, రైతు సమస్యలకై కృషి చేస్తుందని సంస్థ అధ్యక్షుడు డా. బి. సుబ్బారావు నిన్న విలేకర్లతో అన్నారు.

వ్యవసాయోత్పత్తులపై గిట్టుబాటు ధరలకు దాదాపు వ్యవసాయదారుల సమస్యల పరిష్కారాలకు ఈ సంస్థ ఆందోళన చేస్తుందని, యువ రైతులు వ్యవసాయాధారిత పరిశ్రమలను స్థాపించేందుకు ప్రోత్సహిస్తుందని- ఎంచుతి యోగ్యమైన భూముల తరుగుదల పద్ధతులను వేర్పులుందని, గ్రామ స్థాయిలో వ్యవసాయోత్పత్తుల సహకార సంఘాలు క్రయ విక్రయాలకు నెలకొల్పుతుందని! దళారీతనం నిమిత్తం లేకుండా రైతులకు సేద్యసామగ్రిని అందజేస్తుందని అయన వివరించారు.

వ్యవసాయోత్పత్తులలో కొత్తరకం పప్పుకాలు చేపట్టిన ఉత్తమ యువ రైతులకు తమ సంస్థ రంగ అవార్డు ఇస్తుందనికూడా ఆయన తెప్పారు.

ఈ నెల 3వ తేదీన కిసాన్ మజ్దూర్ కాంగ్రెసుకు శ్రీ రంగా గుంటూరులో ప్రారంభోత్సవం చేశారని, శ్రీ రాజీవ్‌గాంధీ ప్రధాన అతిథిగా హాజరయి సంస్థ లక్ష్యాలను ప్రకటించారని డా. సుబ్బారావు తెప్పారు.

సంస్థ ముగ్గురు ఉపాధ్యక్షులలో ఒకరుగా ఉత్తరప్రదేశ్ అటవీశాఖ మంత్రి శ్రీ సురేంద్రసింగ్ ఉంటారు. శ్రీ కె. చిన్నప్పరెడ్డి, పరిశీలకులు ప్రధాన కార్యదర్శులుగా నియమించబడ్డారు. మార్చి నెలలో ఆంధ్ర, సమితులు ఏర్పాటవుతాయని కూడా ఆయన తెప్పారు.

సంతోషంగా సాగిపోయే జీవితాల్లోకి ఆరని చిచ్చు ఎలా ప్రవేశిస్తుందో - చూడండి!

సర్వజనరంజకమైన

ఏది ధర్మం ఏది న్యాయం?

అభినయించినవారు: భమిడిపాటి రాధాకృష్ణ, సత్యనారాయణ, మూర్తి, నారాయణ, ఉదయకుమార్, పద్మనాభం, పద్మప్రియ, సుమలత, జయప్రద, రాధిక, రోజారమణి, మాస్టర్ రాజు, బేబీ రాధిక, బేబీ సుధ, బేబీ రాణి

రచన: పి. సత్యనారాయణ మూర్తి

దర్శకత్వం: పి. పుల్లయ్య

సంగీతం: టి. చలపతిరావు

నిర్మాత: పి. సత్యనారాయణ

లక్ష్మీ ఫిల్మ్స్

మద్రాసు మార్కెట్

వేరుసెనగనూనె ధరతగ్గుదల

మద్రాసు, ఫిబ్రవరి 16 : వేరుసెనగ కోతలు ఈ నెల మధ్యనాలు వచ్చే వుండుగా అంచనాలున్నాయి. అలంపాడి, పుత్తూరు, తిరుకోయిలూర్ శేంద్రాలకు మదురై, మదురై సరుకు రాజడం ఆరంభ మయింది. ఈనెల్లారుకు సరుకు తొలికిత్తా వివిధ మార్కెట్లకు సరఫరా అవుతుంది.

రాసున్న 15 రోజుల్లో కొత్త పంట రానున్న దృష్ట్యా నిల్వదారులు తమ నిల్వలను అమ్మివేసుకోవాలని అభిప్రాయపడ్డం దువల వేరుసెనగనూనె ధర ఈవారంలో క్వింటాలుకు రు. 60లు పడిపోయింది. గడువారం తంలో రు 1320లు ధర ఉండగా ఈ శుక్రవారం అది రు. 1260 అయింది.

ఇక ఎస్టుతం చేల మీద ఉన్న వేరుసెనగ పంట లోగాలు తెగుళ్లు లేకుండా చక్కగా ఉంది. అయితే దిగుబడి ఎలావుండేది అప్పుడే చెప్పడానికి వీలులేదు. పంట ఎదిగే సమయంలో వీటికినూటికి విద్యుత్తు సరఫరా నిర్విఘ్నంగా లేకపోవడం వల్ల భూమి లోపల వచ్చే అవకాశం మాత్రంలేదు.

మార్కెట్లకు రోజువారీ వేరుసెనగ రాకడ 35,40 టన్నులుంటోంది. ఈవారం పక్కాధరలు 80 కే.జీల బస్తా రు. 460లు నుండి రు. 450/455 లకు తగ్గాయి.

వేరుసెనగ నూనె సోమవారం ఉదయం క్వింటాలు రు. 1300లు పలికింది. అదే రోజు అంతర్వారు రు. 1280లకు తగ్గింది. 228 క్వింటాలుల అమ్మకంజరిగింది. ఎక్కువగా రీఫైనరీ సంస్థలవారు కొన్నారు.

మంగళవారం సాయంత్రం రు.1280లు ధరవీద స్థానిక రీఫైనరీవారు 85 క్వింటాలుల కొన్నారు. బుధవారం వ్యాపారం మందగించింది. రు. 1270కు అమ్మజూపినా ఎక్కువ కొనుగోళ్లు జరగలేదు. గురువారం రు. 1270ధరవద్ద 57 క్వింటాలుల అమ్మకం జరిగిన తర్వాత వ్యాపారం మరింత మందగించింది. రు. 1260లు ధర మీద కొంటామని కొనుగోలుదారులు అన్నారు. శనివారం మధ్యాహ్నం ధర రు. 1260లు.

అనుమతి ధర క్వింటాలుకు రు. 5లు పెరిగి రు. 830లు అయింది. (సమ్మతిదనం)

నువ్వులనూనె ధర క్వింటాలుకు రు. 10లు తగ్గింది. కొబ్బరి నూనె 16.5 కే.జీల డబ్బా ధర రు. 3లు తగ్గి రు. 250లు అయింది. (డబ్బా, సమ్మతి సహా).

మార్కెట్ ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 16 : గత వారం మార్కెట్ధరలు క్రింది విధంగా ఉన్నాయి:

నియ్యం మొదటి రకం : నెల్లూరు:

75 కే.జీ. (సాతని) రూ.	260—280
కొత్తది	200—210
ఇయ కుంటాల్ రూ.	245—250
పొన్ని పొడవి రు.	300
పొన్ని (75కే.జీ) కొత్తది రూ.	250
ఆంధ్ర ముసారి పాతది 100కే.జీ రూ.	320—350
కొత్తది రూ.	230—300
విల్లం	3.20—4.00

ఇప్పుడు నియ్యం

ఆంధ్ర 100 కే.జీ. రూ.	250—255
మసూరి రు.	280
పొన్ని (75కే.జీ) కొత్తది రు.	240
విల్లర్ కే.జీ. రూ.	2.60—3.50

ముతక ధాన్యాలు :

సజ్జ క్వింటాలు రూ.	127—130
జొన్న క్వింటాలు రూ.	164
రాగి క్వింటాలు రూ.	164
శనగలు 100కే.జీ రూ.	355—365
శనగపప్పు 100కే.జీ రూ.	375—382
విల్లరధర కిలో రూ.	4.20
ఆవాలు క్వింటాలు రూ.	380
కందులు క్వింటాలు రూ.	370—380
కందిపప్పు క్వింటాలు రూ.	455—570
విల్లర ధర కిలో రూ.	5.40—6.00
మినుములు క్వింటాలు రూ.	280—300
మినపపప్పు 90 కే.జీ. రు.	345—390
విల్లరధర కిలో రూ.	4.20—4.30
పెసలు క్వింటాలు రూ.	350—360
పెసరపప్పు 90కే.జీ. రు.	385—415
విల్లరధర కిలో రూ.	5.00
మిరప రాంపాడ్ క్వింటాలు :	
కొత్తది రూ.	1400—1500
నాగపూర్ కొత్తది రూ.	1000—1020
గుంటూరు కొత్తది	850—900
విల్లరధర కే.జీ. రూ.	15.00—20.00
ధనియాలు గుంటూరు కొత్తది క్వింటాలు	రు. 500—550
ఉంతకల్లు	రూ. 450—475
విల్లరధర కిలో	రూ. 8.50
పిల్లిపెసర కొత్తది క్వింటాలు [పెద్ద]	రు. 600—650
విత్తన	రు. 400
విల్లరధర కిలో	రు. 5.00—6.00
చింతపండు క్వింటాలు.	
1981 [ప్రత్యేక శిష్టం] రకం	850—870
1వ రకం	రూ. 820—830
2వ రకం	రూ. 800—810
నాటు రకం	650—670
1982	రూ. 1100—1200
1వ రకం	900—950
రెండవ రకం	800—850
విల్లరధర కే.జీ.	రూ. 8.50—11.00
దిల్లి లక్షిం కొత్తది సైజు కే.జీ.	రూ. 225—230
మొదటి రకం	రూ. 210 215
రెండవరకం	రూ. 190 200
విల్లర ధర కే.జీ.	రూ. 3.00 3.50
గోదావరిరంగు పంచదార:	
మొదటిరకం క్వింటాలు	రు. 225—230
రెండవరకం	రూ 210 220
క్రింకుడు గాయలు పాతది	రు 490—500
కొత్తది	రు. 530 540
విల్లర ధర	రూ. 5.50—5.80
వనపు	
చేలం క్వింటాలు	రూ. 475
ఈరోల్	రూ. 380
విల్లరధర కే.జీ.	రూ. 6.50

రాచూరు విద్యుదీకరణకు పెర్నాండెజ్ ప్రారంభోత్సవం

రేపల్లె, ఫిబ్రవరి 16 : రేపల్లె నాలుగు మైళ్లదూరాన రాచూరు గ్రామ విద్యుద్దీకరణ మినకు లోకోజల్ బాయికుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రారంభోత్సవం చేశారు

శ్రీ సిద్ధార్థ మార్కండేయరావు రాచూరు జమీందార్ తమ తాతగారు మాణిక్యారావు వెంకట రాయుడు, శ్రీరావు తమ గ్రామనిర్వ దీకరణము జరుగినదెనని, దానిని సుప్రసిద్ధ వాయుకులచే ప్రారంభోత్సవం కావించ వలెనని కోరెడి వారని, అందుకు వీలుగ నేడు విద్యుత్ప్రారంభం జరుగుట తమకానంది దాయకమని గ్రామస్థులని తెలిపారు.

సభకు కూచిన పూడి శాసన సభ్యులు శ్రీ ఈ పూలాసుబ్బారావుఅధ్యక్షతవహించారు శ్రీ అశోక గజపతిరాజు ఎం ఎల్ ఎ సభకు వచ్చారు. శ్రీదేవ్లా రాజబాబయ్య స్వాగతం జమీందారులకు, జోహారులర్పించారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో రాచూరు గ్రామ విద్యుద్దీకరణమందుకు కూడ భాగముగా నిర్మాణంచుకొని విద్యుద్దీకరణము స్కీముకు దోహదమొనరించాలని పిలిపించారు. జార్జి ఫెర్నాండెజ్ అంగ్ల ప్రసంగమునకు రేపల్లె సమితి అధ్యక్షుడు శ్రీ పండే పిచ్చయ్య అనువదించారు.

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మా గ్లాడుతూ, విద్యుద్దీకరణ ప్రారంభోత్సవమునకుతనను ఆహ్వానించినందుకు గ్రామస్థులకు, గ్రామ వాసులకు ధన్యవాదములు తెలిపారు. ఈ గ్రామ విద్యుత్ అవాంతరములు లేకుండా నిరంతరం సరఫరాతో వెలుగివ్వవలెనని ఆశిస్తున్నా నన్నారు. వీధిదీపములకు పరిమితమైన విద్యుత్ గ్రామీణులకు వ్యవసాయమునకు తోడ్పడి గ్రామీణుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నారు.

గ్రామీణ వృత్తులకు ప్రతిగా యాంత్రీకరణ మొనరించి ప్రభుత్వం కోట్లకొలది నిరుద్యోగులు తయారు చేస్తోందని ఆయన విమర్శించారు అధికార వికేంద్రీకరణమును రించి ఎవులికి హక్కులు తెచ్చి గ్రామీణాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ హక్కులను రాజకీయ చైతన్యముతోపాటించుకొనవలెనని కోరారు.

రేపల్లెకు జార్జి ఫెర్నాండెజ్ రాక

పార్లమెంటు సభ్యుడు శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ శ్రీ అశోక్ గజపతిరాజు ఎం. ఎల్. ఎ తో కలసి రేపల్లె అర్బన్ బ్యాంకు హాలులో లోక్ దళ్ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. సభకు శ్రీ ఈ పూరు సుబ్బారావు (ఎం.ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు. పార్టీ అభివృద్ధి పరచుటలో భాగముగా సమాన అలకదనా సరళిగల కాంగ్రెస్ (ఎస్) జనతా పార్టీలతో దక్షపార్టీగా రూపొందుటకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య విధానములో ప్రజల మాటకు మన్నన ఉండవలెనన్నారు.

శ్రీ ఇ. అమ్మిరెడ్డి సందర్భ సమర్థన చేశారు. రేపల్లె బార్ అసోసియేషన్‌లో కూడా ప్రసంగించారు. (కం.)

జగిత్యాల బస్సు స్టాండులో మంచినీటి ఎద్దడి

జగిత్యాల, ఫిబ్రవరి 16:

కరీంనగర్ జిల్లా జగిత్యాల పట్టణానికి లక్షి దగ్గరగా గోదావరి పారుతున్నా ఇక్కడి కొత్త బస్టాండులో దిగే ప్రయాణికులు గుక్కెడు మంచినీటికి కటకటలాడుతున్నారు. కొత్త బస్టాండ్ ప్రక్కనే పట్టణానికి నీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకు ఉన్నప్పటికీ ఇక్కడికి వచ్చే ప్రయాణికులకు త్రాగేందుకు మంచినీరు లభించటం లేదు.

జగిత్యాలలో ఒక కొత్త బస్సుస్టాండు మరో పాత బస్టాండు అంటూ రెండు ఉన్నాయి. పట్టణ ప్రయాణికులకు ఇక్కడ ఏపోర్టులేవు జిల్లా పెద్దపల్లి పరుపురుంగం. దాదాపు 60 వేలమంది, పరిసర గ్రామాలు, రేంజ్. తాలూకాలకు, నిజామాబాదు, అదిలాబాదు. కరీంనగర్ వంటి ప్రధాన కేంద్రాలకు కూడలి జగిత్యాల. ప్రతిరోజు వేలాది ప్రయాణికులు ఈ రెండు బస్ స్టాండ్లకు వచ్చి పోతుంటారు.

కొత్త బస్టాండ్‌లో మూత్రశాలలున్నా వాటి నిర్వహణ శోచనీయ ప్రయాణికులు నీటిని ఉపయోగించేందుకు సహకరించరు. ఎవరన్నా ధైర్యంచేసి లోపలికెళితే కళ్లు బొక్కబోయినట్లుకుపోతాయి. ఏ బస్సు ఎప్పుడు వస్తుందో తెలిపే బోర్డులు రెండు బస్టాండ్‌లో కూడా లేవు. కొత్త బస్సుస్టాండులో ఈ వివరాలు తెలిపేందుకు కంట్రోలరు గది ఉన్నప్పటికీ కంట్రోలర్ మాత్రం ఎప్పుడూ కనిపించడని అనేకమంది ప్రయాణికులు ఆరోపించారు. పేరుకు కొత్త బస్సు స్టాండు అయినప్పటికీ లోడ్జు మాత్రం అంతా గుట్కాకుప్ప. ప్రయాణికులు తిని పడవేసిన అరటి ఎండ్లకై పండులు ప్రయాణికులతోపాటు స్వేచ్ఛా విహారం చేస్తాయి. బస్సుస్టాండులో గల రెండు పంకాలు పనిచేయడం మానేసి చాలా రోజులయ్యాయి.

పుర పాలక సంఘం నిర్వహ్యమైనదేనా? ఉన్న పాత బస్సుస్టాండును రోతబస్టాండ్ అంటారు. గత మూడు సంవత్సరాలుగా ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్సులరాదడం మానేశారు. ప్రస్తుతం ప్రైవేట్‌బస్సులకు, ఆర్. టి. సి. ఆర్డినరీ బసులకు మాత్రమే ఇది పరిమిత మయ్యింది.

జగిత్యాలకు ఎక్స్‌ప్రెస్ బస్సులలో వచ్చేవారు చిన్న, చిన్న గ్రామాలకు వెళ్లాలంటే కొత్త బస్సుస్టాండులో దిగి పాత బస్సుస్టాండుకు వచ్చేంటకు ఒక కిలోమీటరు దూరం నడవి రావాలి. అటు తరువాత బస్సుల కొరకు ఎదురు చూడాలి. పిల్లలత, పడుచులత కొత్త బస్సుస్టాండులో దిగిన ప్రయాణికులకు ఇక్కడి పరిస్థితులు తెలియక అనేక ఇబ్బందులకు గురి అవుతారు. అలాగే అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హి. స.]

వీర్యాలగూడలో హిందూ సమ్మేళనం

నల్గొండ, ఫిబ్రవరి 16:

నల్లగొండ జిల్లా వీర్యాలగుడలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నల్గొండజిల్లా హిందూ సమ్మేళనం ఈ నెల 19న జరుగుతుందని నల్లగొండజిల్లా ఆర్. ఎస్. ఎస్. ప్రధాన కార్యదర్శి డా. రంగాచార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సమ్మేళనంలో అఖిల భారత రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ రాజేంద్రసింహా ముఖ్యులతిథిగా పాల్గొంటారని, ఈ సందర్భంగా ఆ రోజు సాయంత్రం 3.30 గంటలకు వీర్యాలగూడలోని జూనియర్ కళాశాల నుండి యస్. యస్. కెపాల్ క్యాంప్ పాటశాల వెల్దాం వరకు పూర్ణ గీపు జరుగుతుందని సాయంత్రం 4.30 గంటలకు పాటశాల ఆవరణలో బహిరంగ సభ జరుగుతుందని ఆయన చెప్పారు.

సుమారు 30 వేల మంది ఈహిందూ సమ్మేళనంలో పాల్గొంటారని, దీనికై ఒక లక్షోన్న సమితి ఏర్పాటయిందని, ఈ అధ్యక్షులుగా వీర్యాలగూడకు చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీ పాల్లపురాజు, ఉపాధ్యక్షులుగా నిడమనూరు సర్పంచ్ శ్రీ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వీర్యాలగూడ గ్రామ పంచాయతి సర్పంచ్ శ్రీ గుంటూరు అనంతరాములు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. పి. స.]

వారంరోజులుగా విద్యార్థి ఆమరణ నిరాహార దీక్ష

(ఆంధ్రపత్రిక విలేఖరి)

వీలూరు, ఫిబ్రవరి 16 స్థానిక వేలూరు ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో చదివిన శ్రీ సుబ్బరాయశర్మ అను విద్యార్థి గత వారం రోజులుగా ఇక్కడ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం సమీపంలో ఆమరణ నిరాహార దీక్ష జరుపుతున్నారు.

ఈ సంస్థలో శిక్షణపొందిన 23 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ బకేసారి ఉత్తీర్ణులు కాలేదని, తిక్కవ మార్కులతో ఉత్తీర్ణులైనవారవు కారణంగా ప్రభుత్వం వారి సిరీర్లలకు హాజరుకాకుండా నిర్బంధించింది అంటున్నారు. తాము దీర్ఘ ఎరికెడలకు హాజరు కావాలని కోరుతూ శ్రీ సుబ్బరాయశర్మ ఈ నిరాహార దీక్షను ప్రారంభించారు.

ఈ విద్యార్థుల సమస్య 16వ తేదీలోగా పరిష్కరించకపోతే, ఎత్యక్షదర్శకు పూనుకోకలస్తుందని ఏలూరులోని వివిధ విద్యార్థి సంఘాలవారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పిలిగ్రాములు పంపారు.

ఈ విద్యార్థులను కూడా పరీక్షలకు అనుమతించేందుకు కృషి జరుపుతున్నట్లు ఉపాధ్యాయ శిక్షణా సంస్థ ప్రతినిధి శ్రీ గోడే జాన్ డేవిడ్ తెలిపారు.

జిల్లా విద్యాశాఖాధికారికూడా ఈ విద్యార్థుల సమస్య గురించి ఉన్నతాధికారులకు తెలుపడం జరిగింది, అయితే ఇంతవరకు ఈ సమస్య పరిష్కారం కాకపోవడం విద్యార్థి లోకంలో ఆందోళన కలిగిస్తుంది.

తిరుపతిలో కొత్త పోస్టాఫీస్ భవన ప్రారంభోత్సవం

తిరుపతి, ఫిబ్రవరి 16 :

తిరుపతిలో కొత్తగా రూ.17.5 లక్షల ఖర్చుతో నిర్మించిన పోస్టాఫీస్ భవనానికి కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ పి. ఎం. స్టీఫెన్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ చేరంలోని 5 లక్షల గ్రామాలలో అర్హత 75 వేల గ్రామాలలో పోస్టాఫీసులు ఉన్నాయని, మిగతా గ్రామాలకుకూడ లేఖలు సమీప విస్తరిస్తామని అయన అన్నారు. సభకు శ్రీ పి. సెంచయ్య (ఎం. పి.) అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో శ్రీ స్టీఫెన్‌కు స్వాగతం చెబుతూ ఆంధ్రప్రదేశ్‌లో లేఖల ఉద్యోగులకు 6వ ప్రణాళిక కాలంలో 935 క్వార్టర్లు నిర్మించారని పోస్టల్ మాస్టర్ జనరల్ శ్రీ పి. ఎస్. పాల్ అన్నారు. ప్రస్తుతం 400 క్వార్టర్లు మాత్రమే ఉన్నాయి.

తిరుపతిలో పనిచేసే లేఖల ఉద్యోగులకు అద్దెపు లంచాన్ని మంజూరు చేయమని శ్రీ స్టీఫెన్‌కు టి. టి. డి. కార్య నిర్వహణాధికారి శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర సర్కిల్ సెలిక్యూనికేషన్ జనరల్ మేనేజరు శ్రీ టి. పాల్. పాల్గొని కూడా సభలో పాల్గొన్నారు.

కాలేజి లెక్చరర్‌పై విద్యార్థుల దాడి

నల్గొండ, ఫిబ్రవరి 16 :

నల్గొండ జానకమ్మ కళాశాలో పని చేస్తున్న ఇంగ్లీషు లెక్చరర్‌పై విద్యార్థులు దాడి చేసి తీవ్రంగా గాయపరచి పట్టణ పోలీసుస్టేషన్‌కు పంపినట్లు ఆల్ రెడ్డిరాష్ట్ర సంఘం పోలీసు అధికారులను, ప్రిన్సిపాలును కోరింది. విద్యార్థుల తరగతులను నస్పెండు చేశారు. ఉద్రిక్త పరిస్థితి నెలకొంటోంది.

బండిపోటు రాంసింగ్ వధ

ఖైపూరి, ఫిబ్రవరి 16 :

బండిపోటు రాంసింగ్ టాస్కర్‌ను కరోలి వద్ద గల కర్మిపురా అడవుల్లో కాల్చి చంపేశారు. పోలీసులతో పాటు గ్రామస్థులు ఇతని మధ్య పోరాటం సాగించారు. ఇరువైపులా పోరాటం సాగించారు. ఇరువైపులా పోరాటం జరిగింది. పోరాటంలో పోలీసులు ఇద్దరు మరణించారు. పోలీసులు పోరాడారు.

రాంసింగ్ పోరాటం చేసిన 8 మందిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఆయుధాలు, పండుగుండు, స్వాధీన పరచుకున్నారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ కల్చరల్ అసోసియేషన్ ప్రదర్శించిన జానపద నృత్యంలోని ఒక దృశ్యం. [illegible] ఆనందరావు, యాదగిరి, సత్యనారాయణ, పద్మ, బాబీ, అను చిత్రంలో ఉన్నారు.

ఉదయం ఆటతోనే... రేపే విడుదల! ఈ దిగువ కేంద్రాలలో

విజయవాడ	....	కళ్యాణ చక్రవర్తి
విజయవాడ	....	అలంకార్ (ఎ.సి.) (మ 11 గం. ల ఆటలు)
గుంటూరు	....	శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం	....	ప్రభాత్ టాకీస్
విశాఖపట్నం	....	శ్రీ సూర్య మహాల్ [ఉదయం ఆటలు]
రాజమండ్రి	....	శ్రీ లక్ష్మి టాకీస్
కాకినాడ	....	విజయ టాకీస్
నెల్లూరు	....	రాధా థియేటర్
ఏలూరు	....	శ్రీ రమా మహాల్
ఒంగోలు	....	సురేష్ మహాల్
హైదరాబాద్	....	సంధ్య 35 ఎం. ఎం. (ఎ.సి.)
సికింద్రాబాద్	....	నటరాజ్ [ఉదయం ఆటలు]
అమీర్‌పేట	....	కిమ్ మహాల్
వరంగల్	....	దుర్గాకళామందిరం

పెన్నెళ్ల నరసింహరాజు

రూబీ మూవీస్

మరో మంచుపులి

కథ దర్శకత్వం: పెన్నెళ్ల సత్యనారాయణ

ఈరోజు రాత్రి గం. 9-45 నిలకు రూబీ మూవీస్ "మరో మంచుపులి" వర్ణచిత్రంపై దర్శకుడు పెన్నెళ్ల సత్యనారాయణ వ్యాఖ్యానంతో విజయవాడ, హైదరాబాద్ వివిధభారతి కేంద్రములపై ప్రత్యేక నీరాజనం కార్యక్రమం వినండి.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.